FOR ADS......
ఆకాంక్ష
CONTACT : 8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

## విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్, సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121

ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :174 | ఎడిటర్ : పెనగొండ సతీష్ | పేజిలు : 08, | వెల. 5రూ/ | శుక్రవారం- 13 - ఫిబ్రవరి - 2026

## అడవుల్లోని గిరిజన గ్రామాలకు 'సంజీవని' డ్రోన్లు.. ఏపీలో సరికొత్త వైద్య సేవలు!



సరైన రవాణా సదుపాయం లేని గ్రామాలకు ప్రాణదాతలుగా డ్రోన్లు

20 నిమిషాల్లోపే అత్యవసర మందుల సరఫరా

రెడ్ వింగ్ సంస్థతో కలిసి ఏపీ ప్రభుత్వం సరికొత్త సేవలు

అమరావతి : గిరిజన ప్రాంతాల్లోని పేదలకు ఆధునిక వైద్య సేవలను చేరువ చేసే దిశగా సరికొత్త సాంకేతిక విప్లవానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 'సంజీవని' మెడికల్ డ్రోన్ల పైలట్ ప్రాజెక్టును అల్లూరి సీతారామరాజు జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు. వాగులు, వంకలు, కొండలు, కోనలు దాటుకుని ఆసుపత్రులకు వెళ్లే గిరిజన గ్రామాల ప్రజలకు ఇప్పుడు ఈ డ్రోన్లు ప్రాణదాతలుగా మారాయి. అల్లూరి జిల్లాలోని 2,191 గిరిజన గ్రామాలకు సరైన రవాణా సదుపాయాలు లేకపోవడంతో... అత్యవసర పరిస్థితుల్లో రోగులను, గర్భిణులను డోలీల ద్వారా కిలోమీటర్ల దూరం మోసుకెళ్లడం జరుగుతోంది. మిగతా..2లో

## మాదాపూర్‌లోని ఖానామెట్‌లో హైడ్రా కూల్చివేతలు..



రోడ్డు నెంబర్ 55లోని దుకాణాలను కూల్చివేసిన హైడ్రా అధికారులు

నిర్మాణాలు కూల్చివేస్తుండగా అడ్డుకున్న స్థానికులు

ముందస్తు సమాచారం లేకుండా కూల్చివేతలు చేపట్టారని ఆందోళన

హైదరాబాద్: హైదరాబాద్‌లోని మాదాపూర్ ఖానామెట్‌లో ఉద్రిక్తత నెలకొంది. సర్వే నెంబర్ 55లో రోడ్డుపై ఉన్న దుకాణాలను హైడ్రా అధికారులు కూల్చివేశారు. ఇక్కడి అర్ధనారీశ్వర ఆలయం సమీపంలోని నిర్మాణాలను కూల్చివేస్తుండగా ఆలయ కమిటీ సభ్యులు, పుజారులు, స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్తత ఏర్పడింది. ఈ నిర్మాణాలపై స్టేటస్ కో ఉందని అయినప్పటికీ హైడ్రా అధికారులు కూల్చివేశారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యంగా కూల్చివేతలు చేపట్టారని ఆందోళనకు దిగారు. మిగతా..2లో

## బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయి



- తెలంగాణ వచ్చినా ఉద్యమకారుల కుటుంబాలకు అన్యాయం జరిగిందన్న కవిత
- బడ్జెట్ లో ఎన్నికల హామీలను నెరవేర్చాలని డిమాండ్
- త్వరలోనే కొత్త రాజకీయా పార్టీ పెడతామని వెల్లడి

హౌదరాబాద్: కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ఉద్యమం సాగినప్పుడు ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని భావించామని... కానీ రాష్ట్రం వచ్చాక తీరని అన్యాయం జరిగిందని కేసీఆర్ కుమార్తె,

## తెలంగాణ పంచాయతీలకు శుభవార్త...

# కేంద్రం నుంచి రూ.387 కోట్లు విడుదల

- వారం క్రితం తొలి విడతలో రూ.259.63 కోట్లు విడుదల
- రెండు విడతల్లో కలిపి రూ.646.46 కోట్ల నిధులు విడుదల
- పెండింగ్‌లో ఉన్న మరో రూ.2,400 కోట్ల నిధులు



హైదరాబాద్: తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం రూ.387 కోట్ల నిధులు విడుదల చేసింది. వారం రోజుల క్రితం తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదల చేసింది. తాజాగా మరోసారి విడుదల చేయడంతో రెండు విడతల్లో కలిపి రూ.646.46 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినట్టయింది. ఈ నిధులతో, గ్రామపంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న పనులకు, మౌలిక సదుపాయాల కల్పనకు ఊతం లభించనుంది. కేంద్రం నుంచి గ్రామ పంచాయతీలకు మరో రూ.2,400 కోట్ల నిధులు రావాల్సి ఉంది. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడకుండా ఉండటానికి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుంచి విడతలుగా నిధులు వస్తున్నాయి.

## ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీబిజీ..
## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ

- ★ వివిధ విమానాశ్రయాల అభివృద్ధి పనులకు సంబంధించి చర్చ
- ★ మామునూరు విమానాశ్రయానికి భూసేకరణ ప్రక్రియ పూర్తయినట్లు వెల్లడి
- ★ రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసిన ముఖ్యమంత్రి



హైదరాబాద్ : దేశ రాజధాని ఢిల్లీలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడుపుతున్నారు. ఈరోజు ఆయన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల అభివద్ధి పనులకు సంబంధించిన అంశాలపై చర్చించారు. వరంగల్‌లోని మామునూరు విమానాశ్రయానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తయిందని, ఈ క్రమంలో తదుపరి పనులు చేపట్టాలని కేంద్రమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. కొత్తగూడెం విమానాశ్రయానికి సంబంధించి పాల్వంచలో స్థలం గుర్తించామని తెలిపారు. మిగతా..2లో

## 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు రక్షణ శాఖ పచ్చజెండా



2

- కొత్తగా 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు పచ్చజెండా ఊపిన రక్షణ శాఖ
- కాంబాట్ క్షిపణుల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్

ఢిల్లీ : త్రివిధ దళాల సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే దిశగా రక్షణ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. 3.60 లక్షల కోట్ల రూపాయల విలువైన ఆయుధాల కొనుగోలుకు

## ఇది మత స్వేచ్ఛపై దాడి'
## వందేమాతరం తప్పనిసరిపై జమియత్

ఆర్టికల్ 25తో పాటు అనేక సుప్రీంకోర్టు తీర్పులను ఉల్లంఘించడమేనని చెప్పిన జమియత్ ఉలామా-ఇ-హింద్



2 లో

ఢిల్లీ: అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం వందేమాతరం పాడడాన్ని తప్పనిసరి చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయంపై ప్రముఖ ముస్లిం సంస్థ జమియత్ ఉలామా-ఇ-హింద్ మండిపడింది. వందేమాతరం గేయంలోని ఆరు చరణాలను ముందుగా పాడాలని చెప్పడాన్ని కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం ఏకపక్షమని అభివర్ణించింది. ఇది రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్ఛపై దాడి అని జమియత్ అధ్యక్షుడు మౌలానా అర్షద్ మదానీ ఎక్స్ వేదికగా ఆరోపించారు. ముస్లింలు ఎవరూ వందేమాతరం పాడకుండా నిరోధించరని, అయితే పాటలోని కొన్ని చరణాలు మాత్రం మాతృభూమిని దేవతగా చిత్రీకరించే నమ్మకాలపై ఆధారపడి ఉన్నాయని తెలిపారు. ఇది ఏకధర్మ మతాల ప్రాథమిక విశ్వాసానికి విరుద్ధంగా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇది ఆర్టికల్ 25తో పాటు అనేక సుప్రీం కోర్టు తీర్పులను ఉల్లంఘించడమేనని చెప్పారు. "కేంద్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలలు, కళాశాలలు, కార్యక్రమాల్లో వందేమాతరం అన్ని చరణాలను పాడాలని తప్పనిసరి చేయాలనేది ఏకపక్ష, బలవంతపు నిర్ణయం. ఇది భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన మత స్వేచ్ఛపై స్పష్టమైన దాడి. ముఖ్యంగా మైనారిటీల రాజ్యాంగ హక్కులను తగ్గించడానికి ఒక క్రమబద్ధమైన ప్రయత్నం. ఒక ముస్లిం ఒక అల్లాను మాత్రమే ఆరాధిస్తాడు కాబట్టి, ఈ పాటను పాడమని అతనిని బలవంతం చేయడం

# 114 రఫేల్ యుద్ధ విమానాలు,

- ❖ ఫ్రాన్స్ నుంచి 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన కీలకమైన డిఫెన్స్ డీల్‌కు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.
- ❖ రూ.3.25 లక్షల కోట్ల విలువైన డీల్ ఇది.

## 6 పీ8ఐ విమానాలకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్



న్యూఢిల్లీ: ఫ్రాన్స్ నుంచి 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు సంబంధించిన కీలకమైన డిఫెన్స్ డీల్‌కు కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రూ.3.25 లక్షల కోట్ల విలువైన డీల్ ఇది. ఈ డీల్‌కు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని డిఫెన్స్ కౌన్సిల్ ఆమోదం తెలిపినట్టు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. భారత నావికా దళం కోసం 6 పీ8ఐ విమానాలను కొనుగోలు చేసే డీల్‌ను కూడా ఆమోదించినట్టు తెలిపాయి. రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు డీల్‌తో భారత వాయుసేన పోరాట సామర్థ్యం మరింత పెరుగుతుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు మిగతా..2లో

# గెలిచే రేసుగుర్రాలను కాపాడేందుకు

# బీఆర్ఎస్ వ్యూహం...

మేయర్ పీఠమే లక్ష్యంగా పావులు కదుపుతున్న గులాబీ పార్టీ...

మాజీ ఎమ్మెల్యే చందర్ ఆధ్వర్యంలో క్యాంపుకు తరలివెల్లిన గులాబీ పార్టీ శ్రేణులు...

రామగుండంపై చక్రం తిప్పేందుకు కోరుకంటి చందర్ వ్యూహాత్మక రాజకీయం...





గోదావరిఖని//ఫిబ్రవరి12(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయాలు రోజురోజుకు హీటెక్కుతున్నాయి. తెల్లవారితే మున్సిపల్ ఎన్నికల ఫలితాలు అనగా ప్రధాన పార్టీల మధ్య వ్యూహాత్మక కసరత్తులు ఊపందుకున్నాయి. ముఖ్యంగా మేయర్ పీఠాన్ని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీ ముందస్తు ప్రణాళికతో రంగంలోకి దిగినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఎన్నికల ఫలితాలు వెలువడకముందే గెలిచే అవకాశమున్న తమ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థులను ఒకేచోట సమీకరించి క్యాంపుకు తరలించినట్లు సమాచారం. "గెలిచే రేసుగుర్రాలను కాపాడాలి" అన్న వ్యూహంతో పార్టీ పెద్దలు ఈ చర్యలకు శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. ఫలితాల అనంతరం ఎలాంటి రాజకీయ మార్పులు చోటుచేసుకున్నా తమ బలం తగ్గకుండా చూసుకోవడమే ప్రధాన ఉద్దేశమని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.రామగుండం రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్న నేపథ్యంలో ప్రతి ఓటు, ప్రతి సీటు కీలకంగా మారింది. కార్పొరేషన్‌లో స్పష్టమైన మెజారిటీ సాధించాలంటే స్వతంత్ర అభ్యర్థుల మద్దతు కీలకమని అంచనా. ఈ నేపథ్యంలో కొంతమంది ఇండిపెండెంట్ అభ్యర్థులతో బీఆర్ఎస్ నేతలు సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, పరస్పర సహకారం వంటి అంశాలపై చర్చలు సాగుతున్నాయని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.అధికార పార్టీకి చెక్ పెట్టే దిశగా పావులు కదుపుతున్న బీఆర్ఎస్ పార్టీ, మేయర్ పీఠాన్ని ఏ మాత్రం వదులుకోబోమనే ధీమాతో ముందుకెళ్తోంది. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈసారి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. గెలుపు ఖాయం అనుకున్న వార్డుల్లోనూ ఎలాంటి అంతర్గత అసంతృప్తి తలెత్తకుండా మిగతా..2లో

## మండలిలో మాటల యుద్ధం.. బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!

- ఏపీ శాసనమండలిలో సంక్షేమ పథకాలపై తీవ్ర వాగ్వాదం
- ప్రభుత్వ వాదనలు అబద్ధమని, నిరూపిస్తే క్షమాపణ చెబుతానని బొత్స సవాల్
- బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నామని, ఏ శిక్షకైనా సిద్ధమని మంత్రి పార్థసారథి ప్రతిసవాల్
- అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలపై ఇరుపక్షాల మధ్య మాటల యుద్ధం
- పింఛన్ల తొలగింపు ఆరోపణలపై వివరణ ఇచ్చిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్



అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు గురువారం అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదాలతో దద్దరిల్లాయి. సంక్షేమ పథకాల అమలుపై వైసీపీ, టీడీపీ నేతల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. ముఖ్యంగా వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లతో సభా వాతావరణం వేడెక్కింది. గవర్నర్ ప్రసంగంలో పేర్కొన్న 'అన్నదాత సుఖీభవ' పథకం కింద రూ.20,000 ఇచ్చినట్లు చెప్పడం పూర్తిగా అవాస్తవమని బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ప్రభుత్వం చెప్పింది నిజమని నిరూపిస్తే తాను బహిరంగంగా క్షమాపణ చెప్పడానికి సిద్ధమని సవాల్ విసిరారు. ఇదే క్రమంలో 'వసతి దీవెన' నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని, మిగతా..2లో

## మొదటి పేజీ తరువాయి

### గెలిచే రేసుగుర్రాలను కాపాడేందుకు బీఆర్ఎస్ వ్యూహం...

పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసినట్లు సమాచారం.ఇక గెలిచే అవకాశమున్న అభ్యర్థుల్లో అయోమయం నెలకొన్నట్లు తెలుస్తోంది. ఫలితాల తరువాత రాజకీయ సమీకరణాలు ఎలా మారతాయో అన్న ఆందోళన కొందరిలో కనిపిస్తోంది. పార్టీలు చేపడుతున్న వ్యూహాత్మక చర్యలు వారిలో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా స్వతంత్ర అభ్యర్థుల వైఖరి తేలాల్సి ఉండటంతో ఉత్కంఠ మరింత పెరిగింది.ఫలితాలకు ఒక్కరోజు ముందు బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన ముందస్తు ప్రణాళిక రామగుండం రాజకీయాల్లో కీలక మలుపు తిప్పే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. పార్టీ బలం సమీకరించుకోవడం, ప్రత్యర్థుల వ్యూహాలకు చెక్ పెట్టడం, అవసరమైతే మైత్రి రాజకీయాలకు సిద్ధపడటం వంటి అంశాలు ఆ ప్రణాళికలో భాగంగా ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు అధికార పార్టీ కూడా తమ గెలుపు అవకాశాలపై నమ్మకంగా ఉందని చెబుతోంది. అయితే గెలిచే అభ్యర్థులను కాపాడుకోవడంలో బీఆర్ఎస్ చూపుతున్న చురుకుదనం రాజకీయ చర్చలకు దారితీసింది. కార్పొరేషన్‌లో ఎవరు మెజారిటీ సాధిస్తారు? మేయర్ పీఠం ఎవరికి దక్కుతుంది? అన్న ప్రశ్నలకు సమాధానం రేపటి ఫలితాలతో తేలనుంది.ఇప్పటికే రామగుండం రాజకీయ వాతావరణం ఉత్కంఠ భరితంగా మారింది. పార్టీ కార్యాలయాల్లో వ్యూహరచనలు, నేతల మధ్య రహస్య సమావేశాలు, అభ్యర్థుల మధ్య చర్చలు కొనసాగుతున్నాయి. ప్రజలు మాత్రం అభివృద్ధి పరిపాలన అందించే నాయకత్వం రావాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.మొత్తానికి, పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్ పీఠం కోసం జరుగుతున్న రాజకీయ పావుల కదలికలు చివరి నిమిషానికి చేరుకున్నాయి. గెలిచే రేసుగుర్రాలను కాపాడేందుకు బీఆర్ఎస్ చేపట్టిన క్యాంప్ రాజకీయాలు ఎలాంటి ఫలితాన్నిస్తాయో వేచి చూడాల్సిందే. రేపటి ఫలితాలు రామగుండం రాజకీయ దిశను నిర్ణయించనున్నాయి.

### మండలిలో మాటల యుద్ధం.. బొత్స, మంత్రి పార్థసారథి మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు!

ప్రైవేటు ఆసుపత్రులు 'ఆరోగ్యశ్రీ'ని నిరాకరిస్తున్నాయని, 'తల్లికి వందనం' సక్రమంగా అందడం లేదని విమర్శించారు. "మేం సభను తప్పుదోవ పట్టించడం లేదు. అధికార పక్షం మా ఆరోపణలు తప్పని రుజువు చేస్తే, మా మాటలు వెనక్కి తీసుకుని సారీ చెబుతాం" అని బొత్స స్పష్టం చేశారు. అలాగే గత 19 నెలల్లో 60 ఏళ్లు నిండిన వారికి ఎన్ని కొత్త పింఛన్లు ఇచ్చారని, తాము పెట్టిన అర్హత నిబంధనలను ఏమైనా మార్చారా అని ప్రభుత్వాన్ని నిలదీశారు. బొత్స ఆరోపణలకు మంత్రి కొలుసు పార్థసారథి అంతే దీటుగా స్పందించారు. బొత్స సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. 'తల్లికి వందనం' నిధులు నియోజకవర్గాలు, జిల్లాల వారీగా పంపిణీ చేసినట్లు పత్రాలతో సహా నిరూపిస్తామని, ఒకవేళ రుజువు చేయలేకపోతే ఏ శిక్షకైనా సిద్ధమని ప్రతిసవాల్ విసిరారు. 'అన్నదాత సుఖీభవ' కింద 48 లక్షల మందికి లబ్ధి చేకూరితే, "ఒక్కరికీ పడలేదు" అనడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. "నేను ఛాలెంజ్ చేస్తున్నా. రండి చెక్ చేద్దాం" అంటూ బొత్సను చర్చకు ఆహ్వానించారు. ఈ చర్చలో పింఛన్ల అంశంపై మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జోక్యం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 20 నెలల్లో ఒక్క పింఛనూ తొలగించలేదని స్పష్టం చేశారు. 4.7 లక్షల మరణాల కారణంగా 2.7 లక్షల పింఛన్లు ఆగిపోయాయని, ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 63.2 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని వివరణ ఇచ్చారు. మొత్తం మీద, సంక్షేమ పథకాల అమలు విషయంలో ఇరుపక్షాల ఆరోపణలు, ప్రత్యారోపణలతో మండలిలో రాజకీయ వేడి కొనసాగుతోంది.

### మండలిని శాసించాలని బొత్స ప్రయత్నించడం హాస్యాస్పదం

గత ఐదేళ్ల పాలనలో ఒక్క కంపెనీని కూడా తీసుకురాలేకపోయిన వైసీపీ నేతలు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకొస్తుంటే బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. పరిశ్రమలకు భూములే ఇవ్వకపోతే కంపెనీలు ఎలా వస్తాయని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ గణాంకాలతో సహా సమాధానం ఇస్తుంటే, వినే ఓపిక లేక వైసీపీ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. మన దేశానికి వస్తున్న ప్రతి వంద రూపాయల పెట్టుబడిలో 26 రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, ఇదే తమ కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అచ్చెన్నాయుడు తెలిపారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్ర యువతకు ఉద్యోగాలు రావాలన్నా పరిశ్రమల స్థాపన అత్యవసరమని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే, భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన వైసీపీ నేతలను హెచ్చరించారు.

### 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు రక్షణ శాఖ పచ్చజెండా

కేంద్రం పచ్చజెండా ఊపింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో సమావేశమైన డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సంబంధిత ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. డీఏసీ ఆమోదించిన ప్రతిపాదనల్లో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. వీటిలో చాలా విమానాలను 'మేక్ ఇన్ ఇండియా' కింద భారత్‌లోనే తయారు చేయనున్నారు. అదే విధంగా, సుదూర లక్ష్యాలను కచ్చితత్వంతో ఛేదించే 'కాంబ్యాట్ క్షిపణుల' కొనుగోలుకు అనుమతి లభించింది. నిఘా, టెలికమ్యూనికేషన్, రిమోట్ సెన్సింగ్ అవసరాల కోసం ఉపయోగించే ఎయిర్‌షిప్ ఆధారిత హై ఆల్టిట్యూడ్ సూడో శాటిలైట్లకు డీఏసీ ఆమోదం తెలిపింది. యాంటీ ట్యాంక్ మైన్స్, పీ–8ఐ విమానాలు, మెరైన్ గ్యాస్ టర్బైన్ జనరేటర్లు వంటి కీలక యుద్ధ పరికరాల కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. 'ఆత్మనిర్భర్ భారత్'కు ఇది మరింత ఊతమిస్తుందని రక్షణశాఖ తెలిపింది.

### 114 రఫేల్ యుద్ధ విమానాలు, 6 పీ8ఐ విమానాలకు కేంద్రం గ్రీన్‌సిగ్నల్

ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఈనెల ద్వితీయార్థంలో భారత్ పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగానే డిఫెన్స్ డీల్‌పై సంతకాలు జరిగే అవకాశాలున్నాయి. డీల్ ప్రకారం 18 రఫేల్ జట్లను 'ఫ్లై–అవే కండిషన్'లో నేరుగా తీసుకువస్తారు. తక్కిన 96 విమానాలు ఇండియాలో అసెంబుల్ చేస్తారు. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా స్థానికంగా తయారీ, అసెంబెల్ కోసం రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్, భారత్‌లోని ప్రైవేటు రంగ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకుంటారు. భారత వాయుసేన వద్ద ప్రస్తుతం 36 రఫేల్ యుద్ధవిమానాలు ఉన్నాయి.

### ఢిల్లీలో రేవంత్ రెడ్డి బిజీబిజీ.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో భేటీ

ఓఎల్ఎస్ సర్వే, ఫీజబిలిటీ స్టడీ నిర్వహించాలని కోరారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి సంబంధించి, అదనంగా 249.82 ఎకరాలు కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కూడా కలిశారు. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన రైల్వే ప్రాజెక్టులపై ఆయనతో చర్చించారు. ముఖ్యమంత్రి నిన్న రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తదితరులతో భేటీ అయ్యారు.

### అడవుల్లోని గిరిజన గ్రామాలకు 'సంజీవని' డ్రోన్లు.. ఏపీలో సరికొత్త వైద్య సేవలు!

ఈ ప్రయాణంలో జరిగే ఆలస్యం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండటం కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరుకు చెందిన రెడ్ వింగ్ సంస్థతో కలిసి డ్రోన్ల సేవలను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఆసుపత్రులకు వెళ్లడానికి గంటల సమయం పట్టే ప్రాంతాలకు కేవలం 15 నుంచి 20 నిమిషాల్లోనే అత్యవసర మందులను డ్రోన్లు అందజేస్తాయి. ఇవి సాధారణ డ్రోన్ల మాదిరి కాకుండా... శాటిలైట్ ట్రాకింగ్ తో ఆటోమేటెడ్ సాఫ్ట్ వేర్ తో పనిచేస్తాయి. 5 కేజీల బరువున్న మెడిసిన్స్, వ్యాక్సిన్స్, బ్లడ్ ప్యాకెట్స్, పాము కాటు మందులను చేరవేయడమే కాకుండా, అక్కడి రోగుల రక్త నమూనాలను పరీక్షల కోసం తిరిగి ఆసుపత్రికి తీసుకొస్తాయి. దీనివల్ల సకాలంలో వైద్యులు చికిత్స అందించడం సాధ్యమవుతుంది. పాడేరు డిగ్రీ కాలేజీని ప్రధాన హబ్ గా చేసుకుని ఈ డ్రోన్ ఆపరేషన్లను నిర్వహిస్తున్నారు.

### మాదాపూర్‌లోని ఖానామెట్‌లో హైడ్రా కూల్చివేతలు..

తమకు న్యాయం చేయాలని బాధితులు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాగా, అనుమతులు లేకుండా భవనాలు, షెడ్డు నిర్మించారని ఆరోపిస్తూ హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ప్రభుత్వ భూమిలో రోడ్డు పక్కన అనధికారికంగా దుకాణాలు ఏర్పాటు చేశారని, అవి అక్రమ నిర్మాణాలని హైడ్రా అధికారులు చెబుతున్నారు.

### ఐపీఎల్ బెట్టింగ్ వివాదం: రూ.10 లక్షలు చెల్లించాలని ధోనీకి మద్రాస్ హైకోర్టు ఆదేశాలు!

ఢిల్లీ : టీమ్ ఇండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీకి మద్రాస్ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తన పరువుకు భంగం కలిగించారంటూ రిటైర్డ్ ఐపీఎస్ అధికారి సంపత్ కుమార్‌పై ధోనీ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువు నష్టం దావా కేసులో న్యాయస్థానం తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. ఈ కేసు విచారణలో భాగంగా, సాక్ష్యాలకు సంబంధించిన

## ఇది మత స్వేచ్ఛపై దాడి'- వందేమాతరం తప్పనిసరిపై జమియత్

మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, సుప్రీంకోర్టు అనేక తీర్పుల స్పష్టమైన ఉల్లంఘనే."

మౌలానా అర్షద్ మదానీ, జమియత్ అధ్యక్షుడు

వందేమాతరం గీతాన్ని తప్పనిసరి చేయడం, పౌరులపై రుద్దడానికి ప్రయత్నించడం దేశభక్తి వ్యక్తీకరణ కాదన్నారు మౌలానా అర్షద్ మదానీ. ఇది ఎన్నికల రాజకీయాలను, మతపరమైన ఎజెండాగా కనిపిస్తుందని చెప్పారు ముఖ్యంగా ప్రాథమిక సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేసిన ఉద్దేశపూర్వక ప్రయత్నమని అన్నారు. వందేమాతరం తప్పనిసరి చేయడం రాజ్యాంగం, మత స్వేచ్ఛ, ప్రజాస్వామ్య సూత్రాలపై స్పష్టమైన దాడి అని ఆయన పేర్కొన్నారు. "ఒకరికి దేశం పట్ల ఉన్న ప్రేమకు నిజమైన కొలత నినాదాల్లో కాదు, వారి వ్యక్తిత్వం, త్యాగాల్లో ఉంటుంది. దేశం కోసం ముస్లింలు, జమియత్ ఉలామా–ఇ–హింద్ చేసిన త్యాగాలను చారిత్రాత్మక పోరాటంలో చూడవచ్చు. ఇటువంటి నిర్ణయాలు దేశ శాంతి, ఐక్యత, ప్రజాస్వామ్య విలువలను బలహీనపరుస్తాయి. ముఖ్యంగా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తాయి." అని మదానీ అన్నారు.

#### వందేమాతరంపై కేంద్ర మార్గదర్శకాలు

అంతకుముందు బంకించంద్ర ఛటోపాధ్యాయ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం'లో మొత్తం ఆరు చరణాలను ఇకపై అధికారిక కార్యక్రమాల్లో పాడాలని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశించింది. జాతీయ గేయం వందేమాతరం, జాతీయ గీతం జనగణమన రెండింటినీ కలిపి పాడాల్సి వచ్చినప్పుడు మొదట వందేమాతరాన్నే ఆలపించాలని స్పష్టం చేసింది. జాతీయ గేయం పాడటానికి సంబంధించి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తొలిసారిగా కొన్ని నిబంధనలను రూపొందించి జనవరి 28న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రపతి రాక, త్రివర్ణ పతాకం ఆవిష్కరణ, గవర్నర్ల ప్రసంగాలు వంటి అధికారిక కార్యక్రమాల్లో 3 నిమిషాల 10 సెకన్ల నిడివి గల వందేమాతరంలోని ఆరు చరణాలను పాడాలని ఆదేశించింది. జాతీయ గేయం పాడుతున్నప్పుడు సభలో ఉన్నవారంతా లేచి నిలబడాలని స్పష్టం చేసింది. జాతీయ గేయం అధికారిక చరణాలు పాడినా లేక ప్లేచేసి వినిపించినా ప్రేక్షకులు గౌరవార్థం నిలబడాలని కేంద్రం తెలిపింది. అయితే న్యూస్‌రీల్ లేదా డాక్యుమెంటరీలలో భాగంగా చలనచిత్రం మధ్యలో ఈ గేయం వస్తే ప్రేక్షకులు నిలబడాల్సిన అవసరం లేదని స్పష్టత ఇచ్చింది. పాఠశాలల్లో రోజువారీ కార్యకలాపాలను జాతీయ గేయంతోనే ప్రారంభించాలని సూచించింది. జాతీయ జెండా ఆవిష్కరణ, పరేడ్లు కాకుండా ఇతర సాంస్కృతిక లేదా అధికారిక వేడుకలు, ప్రభుత్వ కార్యక్రమాలకు రాష్ట్రపతి విచ్చేసినప్పుడు అధికారిక రూపంలోని వందేమాతరాన్ని సామూహికంగా పాడాలని తేల్చిచెప్పింది.

## పరిశ్రమలకు భూ కేటాయింపులపై శాసనమండలిలో వాడీవేడి చర్చ

మొదటి పేజీ తరువాయి

విశాఖలో కోట్ల రూపాయల విలువైన భూములను ప్రైవేటు సంస్థలకు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు 99 పైసలకే ఎలా ఇస్తారని వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. ఈ ఆరోపణలపై మంత్రి లోకేశ్ సమగ్రంగా సమాధానమిచ్చారు.

#### విశ్వసనీయత ఉన్న 5 కంపెనీలకే 99 పైసలకు భూమి

రాష్ట్రంలో కేవలం ఐదు విశ్వసనీయమైన (క్రెడిబులిటీ) కంపెనీలకే 99 పైసలకు భూములు కేటాయించినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ఇజా), కాగ్నిజెంట్, ఏఎన్ఎస్ఆర్ గ్లోబల్, రహేజా, మదర్సన్ ఇంటర్నేషనల్ కంపెనీలకు మాత్రమే ఈ ధరకు భూములు ఇచ్చామన్నారు. ఈ ఐదు కంపెనీల ద్వారా రాష్ట్రంలో సుమారు 65,000 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు రానున్నాయని వివరించారు. ఉదాహరణకు, కాగ్నిజెంట్ మొదట 8,000 ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి, భూమిపూజ సమయంలో ఆ సంఖ్యను 25,000కు పెంచిందని గుర్తుచేశారు.

#### ఏపీకి పరిశ్రమలు రాకూడదన్నదే వైసీపీ లక్ష్యం

వైసీపీ తీరుపై మంత్రి లోకేశ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఏపీకి పరిశ్రమలు రాకూడదని, పెట్టుబడులను తరిమేయాలనే ఏకైక లక్ష్యంతో వైసీపీ పనిచేస్తోందని ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఆర్థిక ఉగ్రవాదం నడిచిందని, అమర్ రాజా వంటి సంస్థను రాష్ట్రం నుంచి తరిమేశారని విమర్శించారు. తాము 17 నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థను రాష్ట్రానికి తీసుకొచ్చామని, దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఉత్తరాంధ్రలో రాబోతోందని చెప్పారు. వాస్తవాలు తెలుసుకోకుండా వైసీపీ సభ్యులు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు.

#### హైదరాబాద్ మోడల్‌ను విశాఖలో పునరావృతం చేస్తాం



విశాఖలో బలమైన ఐటీ ఎకోసిస్టమ్ లేదని, దాన్ని నిర్మించడానికే ప్రభుత్వం తక్కువ ధరకు భూములు కేటాయిస్తోందని లోకేశ్ వివరించారు. 1994–2004 మధ్య చంద్రబాబు హైదరాబాద్‌లో ఐఎస్‌బీ, మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ వంటి సంస్థలకు తక్కువ ధరకే భూములు ఇవ్వడం వల్లే నేడు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారిందన్నారు. గుజరాత్‌లో టాటా నానో ఫ్యాక్టరీకి అప్పటి సీఎం నరేంద్ర మోదీ 99 పైసలకే భూమి ఇచ్చి మొత్తం ఆటోమొబైల్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో విశాఖను ఐటీ, జీసీసీ హబ్‌గా మార్చాలనేది తమ ప్రభుత్వ విధానమని స్పష్టం చేశారు.

#### ఆరోపణలు నిరూపించలేక వైసీపీ వాకౌట్

చర్చ సందర్భంగా, అడ్రస్ లేని ఉర్సా కంపెనీకి ప్రభుత్వం భూములు కట్టబెట్టాలని చూస్తోందని వైసీపీ సభ్యులు ఆరోపించారు. ఈ ఆరోపణను మంత్రి లోకేశ్ తీవ్రంగా ఖండించారు. తాము కేవలం ఐదు కంపెనీలకే 99 పైసలకు భూములు ఇచ్చామని, ఆరో కంపెనీ అయిన ఉర్సాకు భూములు కేటాయించినట్లు ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరారు. నిరూపించలేకపోతే క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. ఈ క్రమంలో వైసీపీ సభ్యులు, బొత్స సత్యనారాయణ నేతృత్వంలో నిరసనగా సభ నుంచి వాకౌట్ చేశారు.

#### విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలే మా లక్ష్యం

విపక్ష సభ్యులు వాకౌట్ చేసిన అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వ లక్ష్యాన్ని పునరుద్ఘాటించారు. 2029 నాటికి ఒక్క విశాఖలోనే ఐటీ రంగంలో 5 లక్షల ఉద్యోగాలు సృష్టించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఒక ఐటీ ఉద్యోగం ద్వారా పరోక్షంగా మరో ఐదారుగురికి ఉపాధి లభిస్తుందని, దీనివల్ల విశాఖ ఆర్థిక వ్యవస్థకు ఏటా 10 బిలియన్ డాలర్ల మేర మేలు జరుగుతుందని వివరించారు. ప్రభుత్వానికి రెండు రూపాయల ఆదాయం తగ్గినా పర్వాలేదు కానీ, యువతకు ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.

#### ప్రతిపక్ష ఆరోపణలు సత్యదూరం

వైసీపీ సభ్యులు సత్యదూరమైన మాటలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఛాలెంజ్ చేస్తే సమాధానం చెప్పలేక పారిపోవడం వారికి అలవాటేనని లోకేశ్ ఎద్దేవా చేశారు. భూముల కేటాయింపు ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని, అధికారుల కమిటీ, ఎస్ఐపీబీ, కేబినెట్ ఆమోదం తర్వాతే కేటాయింపులు చేస్తున్నామని తెలిపారు. క్లస్టర్ విధానంలో పరిశ్రమలను అభివృద్ధి చేస్తామని, ప్రతి పరిశ్రమ గ్రౌండింగ్ అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు

## బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయి

మొదటి పేజీ తరువాయి

జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బాగ్ లింగంపల్లిలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమకారుల ఆత్మగౌరవ సభలో కవిత మాట్లాడుతూ... ఉద్యమ సోయి లేని రేవంత్ రెడ్డి సీఎం కావడం తెలంగాణ చేసుకున్న దౌర్భాగ్యమని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను రాబోయే బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకపోతే ఊరుకోబోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చినా చేదు జ్ఞాపకాలే మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ కోదండరామ్, ఆకునూరి మురళి వంటివారు రేవంత్‌తో కలవడంతోనే తాము కాంగ్రెస్‌ను నమ్మామని... కానీ రెండున్నరేళ్లుగా ప్రొఫెసర్ కోదండరామ్ మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. బడ్జెట్ లో హామీలకు సంబంధించిన నిర్ణయాలు లేకపోతే కోదండరామ్‌ను ప్రశ్నిస్తామని హెచ్చరించారు. త్వరలోనే కొత్త రాజకీయ పార్టీ పెడతామని కవిత ప్రకటించారు. అది పక్కా రాజకీయ పార్టీ కాదని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడే పార్టీ అని స్పష్టం చేశారు. సహనశీలత లేకపోవడం, అహంకారం కారణంగానే బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని, మంచితనం, భోళాతనం తెలంగాణ తత్వమని చెప్పారు. అవి కోల్పోతే మనల్ని మనం కోల్పోయినట్టేనని అన్నారు. ఉద్యమకారులు, అమరవీరుల కుటుంబాల వైపే ధర్మం ఉందని, వారి కోసం పోరాటం చేస్తామని కవిత ప్రకటించారు. ప్రైవేట్ ఉద్యోగాల్లో తెలంగాణ బిడ్డలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. జయశంకర్ సార్ విగ్రహం కేబీఆర్ పార్క్‌లో లేదా ట్యాంక్ బండ్‌పై పెట్టాలని అప్పట్లో మున్సిపల్ శాఖ మంత్రిని ఎన్నోసార్లు అభ్యర్థించినా సాధ్యం కాలేదని అన్నారు.

## అమెరికాను తలదన్నే వృద్ధి.. వైరల్ కథనాల వెనుక ఆర్థిక సత్యం




ఇటీవలి కాలంలో సోషల్ మీడియా, యూట్యూబ్ ఫ్యాక్ట్ ఛానెల్స్, రీల్స్, షార్ట్స్‌లలో 'అమెరికాను భయపెడుతున్న ఐఎంఎఫ్ రిపోర్ట్', 'భారత్ ఎదుగుదలతో ట్రంప్ కలవరపడుతున్నాడు' అనే వాక్యాలు విస్తృతంగా ప్రచారం అవుతున్నాయి.. అయితే, ఇవి వినడానికి ఎంత ఆకర్షణీయంగా ఉన్నా, వాటి వెనుక ఉన్న నిజానిజాలను ప్రశాంతంగా, బాధ్యతతో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.. ఎందుకంటే ఇది కేవలం ఒక దేశం గర్వించదగిన విషయం గురించే కాదు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దిశను సూచించే అంశం కూడా.. అందుకే జాగ్రత్తగా పరిశీలించాలి..

#### ఐఎంఎఫ్ అంటే ఏమిటి?

దీనిని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ అంటాం. ఇది ప్రపంచ దేశాల ఆర్థిక పరిస్థితులను పరిశీలించి, ఆయా దేశాల ఆర్థిక వృద్ధి రేట్లు (జీడీపీ), అప్పులు, ద్రవ్యోల్బణం, ఉద్యోగ పరిస్థితులు వంటి సంబంధిత అంశాలపై నివేదికలను విడుదల చేస్తుంది. ఈ నివేదికలను ప్రభుత్వాలు, బ్యాంకులు, పెట్టుబడిదారులు అత్యంత ప్రాముఖ్యంగా, ప్రామాణికంగా పరిగణిస్తారు. ఎందుకంటే అవి భవిష్యత్తు ఆర్థిక నిర్ణయాలకు దిశా నిర్దేశం చేస్తాయి..

#### ఐఎంఎఫ్ నివేదికల ప్రకారం..

ఈ ఐఎంఎఫ్ నివేదిక ప్రకారం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనాన్ని ఎదుర్కొంటున్న సమయంలో కూడా చైనా తర్వాత భారత్ అత్యంత వేగంగా ఎదుగుతూ ప్రధాన ఆర్థిక శక్తిగా నిలుస్తోంది. అమెరికా, యూరప్ దేశాల్లో ముఖ్యంగా జర్మనీ, ఇంగ్లాండ్ దేశాల వృద్ధి రేట్లు తగ్గుతున్నా, భారత్ మాత్రం 6 నుంచి 7 శాతం మధ్య స్థిరమైన వృద్ధిని కొనసాగిస్తుందని ఈ నివేదిక అంచనా వేసింది. దీనికి ప్రధాన కారణం భారతదేశానికి విస్తృతమైన వినియోగ మార్కెట్, యువ జనాభా, సేవారంగం, ఐటీ, ఫార్మా మొదలైన తయారీ రంగాల్లో పెరుగుదల భారత్‌కు బలంగా మారుతున్నాయి.

#### అమెరికా ఎందుకు కలవరపడుతోంది?

భారత్ ఎదుగుదల నేపథ్యాన్ని చూస్తే, అమెరికా చాలా కాలంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో (పెట్రో డాలర్) అగ్రస్థానంలో ఉంది. ఈ డాలర్ అంతర్జాతీయ కరెన్సీగా కొనసాగుతోంది. అలాంటి పరిస్థితిలో చైనా, భారత్ వంటి దేశాలు వేగంగా ఎదగడం అమెరికా విధానకర్తల్లో ఆందోళన కలిగించడం సహజ పరిణామమే.. దీనిని భయం అనే కంటే పోటీ భావనగా చూడాలి.. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన వెంటనే 'అమెరికా ఫస్ట్' అనే నినాదం లాంటి విధానంతో ముందుకు వెళ్లారు.. వాణిజ్య ఒప్పందాలపై కఠిన వైఖరి అనుసరించి, మిత్ర దేశం, శత్రు దేశం అనే తేడా లేకుండా టారిఫ్ యుద్ధాలు మొదలు పెట్టారు.. ఈ నేపథ్యంలో ఐఎంఎఫ్ నివేదిక ఆందోళన కలిగించింది. అమెరికా తన ఆర్థిక ఆధి పత్యాన్ని కాపాడుకోవాలనే వ్యూహం లో ఐఎంఎఫ్ వంటి సంస్థలు భారత్‌ను ప్రశంసిస్తే, ట్రంప్ లాంటి నాయకులు అసహనం వ్యక్తం చేయడం రాజకీయంగా ఆశ్చర్యకరం కాదు.

#### సోషల్ మీడియా కథనాలు నిజమా?

అయితే సోషల్ మీడియాలో చెప్పినట్టుగా ట్రంప్ 'భయపడి పోయాడు' అనడం మాత్రం అతిశయోక్తి కావచ్చు.. ఎందుకంటే రాజకీయ వ్యాఖ్యలు, ప్రచారాలు వాస్తవాలను పూర్తిగా ప్రతిబింబించవు. ఐఎంఎఫ్ నివేదిక కూడా భారత్‌ను పొగడటంతో పాటు దేశం ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలపై హెచ్చరికలు చేస్తోంది. ముఖ్యంగా నిరుద్యోగం, ఆదాయ అసమానతలు, గ్రామీణ ఆర్థిక బలహీనతలు, విద్య, ఆరోగ్య రంగాల్లో లోపాలు ఇంకా భారత్ ముందున్న సవాళ్లే. యూట్యూబ్‌లో కనిపించే 'టాప్ టెన్ ఫ్యాక్ట్స్', 'అన్‌నోన్ ఫ్యాక్ట్స్', 'అమేజింగ్ ఫ్యాక్ట్స్' మొదలైన వీడియోల్లో కొంత నిజం, కొంత అర్థసత్యం, మరికొంత పూర్తిగా క్లిక్‌బైట్ ప్రచారం ఉంటుంది. ఐఎంఎఫ్ నివేదికను కూడా సంచలనంగా మార్చి చూపించడం అదే కోవకు చెందుతుంది. వాటిని వినోదం కోసం చూడొచ్చు, కానీ దేశ భవిష్యత్తుపై అభిప్రాయాలు ఏర్ప రచుకునే టప్పుడు లోతైన అవగాహన అవసరం.

#### ఎదుగుతోంది నిజమే... అతిశయం వద్దు!

భారత్ ఎదుగుతోంది అనే మాట నిజం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దాని ప్రాధాన్యత పెరుగుతోందనేది కూడా వాస్తవమే.. కానీ అదే సమయంలో తన బలహీనతలను నిర్లక్ష్యం చేయకుండా సరిదిద్దుకోవాల్సిన బాధ్యత కూడా దేశంపై ఉంది. ఐఎంఎఫ్ నివేదిక సారాంశం ఇదే.. భారత్‌ను తక్కువ అంచనా వేయకండి, కానీ వాస్తవాలను అతిశయంగా చూడకండి. చదవడం మాత్రమే కాదు, ఏమి చదవాలో తెలుసుకోవడమే నిజమైన జ్ఞానం.

# సంపాదకీయం

## అన్నదాతకు గ్లోబల్ గ్యారెంటీ

'ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఒక ఆశాకిరణం. భారత్ కుదుర్చుకుంటున్న ఇన్ని వాణిజ్య ఒప్పందాలు ఆ దేశంపై ప్రపంచానికి ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తున్నాయి. ప్రపంచ వృద్ధిలో 15శాతం వాటా భారత్ నుంచే వస్తోంది." అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు చెందిన క్రిస్టాలినా జార్జీవా చెప్పిన నిజం ఇది. భారత్ అమెరికా మధ్య కుదిరిన తాజా ట్రేడ్ డీల్‌తో ఇది మరోసారి నిజం అయింది. ప్రధాని మోదీ దార్శనికతతో భారత్ నేడు ప్రపంచ వేదికపై ఒక శక్తిమంతమైన ఆర్థిక శక్తిగా ఆవిర్భవిస్తోంది. అమెరికాతో కుదిరిన చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం అంకెలకు సంబంధించింది కాదు, ఇది 140 కోట్ల మంది భారతీయుల ఆత్మనిర్భరతకు దక్కిన అంతర్జాతీయ గుర్తింపు. సుమారు 190 బిలియన్ డాలర్లుగా ఉన్న ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రాబోయే ఐదేళ్లలో 500 బిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కుదిరిన ఈ ఒప్పందం, భారత ఆర్థిక వ్యవస్థలో నూతన అధ్యాయాన్ని లిఖించబోతోంది. భారతీయ ఎగుమతిదారులకు అపారమైన అవకాశాలు లభించనున్నాయి. భారతీయ వస్త్రాలు, ఇంజనీరింగ్ వస్తువులు, ఫార్మా ఉత్పత్తులపై అమెరికా విధిస్తున్న దిగుమతి సుంకాలు భారీగా తగ్గడం వల్ల మన ఎగుమతిదారులకు ఏటా సుమారు 10 బిలియన్ డాలర్ల అదనపు ఆదాయం చేకూరుతుంది. ఒకే సంవత్సర కాలంలో ప్రపంచంలోని ఐదు శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థలతో భారత్ వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం నరేంద్ర మోదీ ఆర్థిక దౌత్య విజయం. ఈ ఒప్పందాలు కుదుర్చుకున్న దేశాల ఆర్థిక శక్తిని గమనిస్తే, ఇవి ప్రపంచ మొత్తం జీడీపీలో 50 శాతానికి పైగా వాటా కలిగి ఉన్నాయి. ప్రపంచ సంపదలో సగం వాటా ఉన్న మార్కెట్లలోకి నేడు భారతీయ వస్తువులకు నేరుగా మార్గం దొరికింది. యూఏఈ, ఆస్ట్రేలియా, మారిషస్ వంటి దేశాలతో పాటు ఐరోపాలోని కీలక దేశాలతో కుదిరిన ఈ ఒప్పందాల ద్వారా కోట్లాది మంది యువతకు ఉపాధి, లక్షలాది చిన్న మధ్యతరహా పరిశ్రమలకు గ్లోబల్ మార్కెట్, రైతులకు గిట్టుబాటు ధర లభించబోతున్నాయి. ఇది కేవలం వ్యాపారం కాదు, 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మించే దిశగా వేసిన బలమైన పునాది. అమెరికాతో జరిగిన ఒప్పందంలో రైతు వ్యతిరేక అంశాలు ఉన్నాయని కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నది. ఆ పార్టీ చెబుతున్నట్లు, విదేశీ ఉత్పత్తులు మన మార్కెట్‌ను ముంచెత్తడం అనేది ముమ్మాటికీ అవాస్తవం. దీన్ని నివారించేందుకే ప్రభుత్వం నెగెటివ్ లిస్ట్ అనే రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసింది. మన దేశంలోని చిన్న, మధ్య తరహా రైతులకు వెన్నెముకగా ఉన్న పాడి పరిశ్రమ, గోధుమలు, వరి, చెరకు వంటి కీలక పంటలను ఈ జాబితాలో ఉంచడం ద్వారా అమెరికా నుంచి వచ్చే చౌకైన దిగుమతుల నుంచి మన రైతులకు పూర్తి రక్షణ కల్పించారు. అంటే, మన అంతర్గత మార్కెట్ స్థిరంగా ఉంటుంది, విదేశీ పోటీ వల్ల మన రైతుకు నష్టం కలిగే అవకాశమే లేదు. మరోవైపు, ఈ ఒప్పందం భారతీయ రైతులకు కొత్త ఆదాయ మార్గాలను తెరుస్తోంది. ఇప్పటివరకు అమెరికా వంటి దేశాలకు మన వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేయాలంటే కఠినమైన ఫైటోశానిటరీ నిబంధనలు, భారీ సుంకాలు అడ్డంకిగా ఉండేవి. ఈ ఒప్పందం వల్ల భారతీయ మామిడి, ద్రాక్ష, దానిమ్మ, బాస్మతియేతర బియ్యం వంటి ఉత్పత్తులకు అమెరికా మార్కెట్లోకి జీరో డ్యూటీ లేదా నామమాత్రపు సుంకంతో ప్రవేశం లభిస్తుంది. దీనివల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గి, రైతు పండించిన పంటకు అంతర్జాతీయ స్థాయిలో గిట్టుబాటు ధర లభిస్తుంది. ఇది కేవలం వ్యాపారం కాదు, మన అన్నదాతను గ్లోబల్ ఎగుమతిదారుగా మార్చే ఒక గొప్ప సామాజిక మార్పు. అలాగే ఈ ఒప్పందం వల్ల అగ్రిటెక్నాలజీ, కోల్డ్ స్టోరేజ్ రంగాల్లో అమెరికా నుంచి భారీ పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. పంట కోత అనంతరం జరిగే వృథాను అరికట్టడానికి ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తుంది. తద్వారా రైతు పండించిన ప్రతి గింజకూ విలువ లభిస్తుంది. మేధో సంపత్తి హక్కుల విషయంలో ప్రభుత్వం రాజీ పడిందని, దీనివల్ల మందుల ధరలు పెరుగుతాయని కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదం. భారత ఫార్మా రంగం ప్రపంచానికే మెడికల్ హబ్‌గా ఉంది. మన దేశంలోని సామాన్యులకు చౌకగా లభించే జెనరిక్ మందుల లభ్యతకు ఎలాంటి ముప్పు వాటిల్లదనీ, పేటెంట్ చట్టాల్లో మన జాతీయ ప్రయోజనాలే పరమావధిగా ప్రభుత్వం వ్యవహరిస్తోందనీ విపక్షాలు గ్రహించాలి. అలాగే డేటా ప్రైవసీ, సార్వభౌమత్వం గురించి కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలు హాస్యాస్పదం. డిజిటల్ విప్లవం ద్వారా భారతీయుల డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం ఇప్పటికే కఠిన చట్టాలను రూపొందించింది. అమెరికా టెక్ కంపెనీలు భారత చట్టాలకు లోబడి ఉండాల్సిందే తప్ప, మన పౌరుల సమాచారాన్ని తరలించుకుపోవడం సాధ్యం కాదు. ఈ ఒప్పంద చర్చల్లో పారదర్శకత లేదనే విమర్శలు కూడా అర్థరహితమైనవి. అంతర్జాతీయ వాణిజ్య చర్చలు వ్యూహాత్మక గోప్యతతో జరుగుతాయి. ఒప్పందం పూర్తయ్యాక ప్రతి అంశం ప్రజల ముందుకు వస్తుంది. 2014కు ముందు దేశాన్ని కుంభకోణాలమయం చేసినవారు, నేడు పారదర్శకత గురించి మాట్లాడటం విడ్డూరం. కోట్లాదిమంది యువతకు లభించే ఉపాధిని అడ్డుకోవడమే విపక్షాల అసలు ఎజెండాగా కనిపిస్తోంది. 21వ శతాబ్దం భారత్‌దే అని ప్రపంచం నమ్ముతున్న తరుణంలో, అమెరికాతో కుదిరిన ఈ ఒప్పందం మన దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు నడిపించే

## వనరులన్నీ పాక్‌కు... వెతలన్నీ బలూచిస్థాన్‌కు!



'బలూచిస్థాన్ తీవ్రవాదుల దగ్గర పాకిస్థాన్ సైన్యం కంటే అత్యాధునిక ఆయుధాలు ఉన్నాయి" అని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల తమ పార్లమెంటులో వెల్లడించడం తీవ్ర సంచలనం సృష్టించింది. బలూచ్‌లోని అరుదైన వనరులను వినియోగించుకుంటున్న పాకిస్థాన్ ప్రభుత్వం, అభివృద్ధిలో మాత్రం ఆ ప్రావిన్స్‌కు అన్యాయం చేస్తోంది. దీనికి తోడు చైనా, అమెరికాల జోక్యంతో ఆ ప్రాంతం ఉక్కిరిబిక్కిరవుతోంది. పాకిస్థాన్ ప్రత్యేక దేశంగా అవతరించిన క్రమంలో అప్పటి ఖలాత్ రాజ్యాన్ని బలవంతంగా విలీనం చేసుకుంది. దాన్ని వ్యతిరేకిస్తూ అనేక సాయుధ పోరాటాలు జరిగాయి. 2006లో బలోచ్ నాయకుడు నవాబ్ అక్బర్ ఖాన్ బుగ్తీ హత్యతో అవి మరింత తీవ్రమయ్యాయి. నాటి నుంచి కిందటి నెలవరకు జరిగిన సుమారు 3,795 హింసాత్మక ఘటనల్లో 8వేల మందికి పైగా ప్రజలు, భద్రతా సిబ్బంది మరణించారు. ఒక్క 2025లోనే అత్యధికంగా 482 దుర్ఘటనలు చోటుచేసుకుని, 347 మంది పౌరులతో పాటు 751 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ హింస అంతకంతకూ పెరుగుతూ అక్కడి సామాజిక స్థిరత్వానికీ, ప్రజాభద్రతకూ పెను ముప్పుగా మారింది.

### అభివృద్ధిలో అన్యాయం

పాకిస్థాన్‌లో నలభై శాతానికి పైగా భూభాగం కలిగి ఉన్న బలూచిస్థాన్‌లో అత్యంత విలువైన ఖనిజాలు, సహజ వనరులు ఉన్నాయి. కానీ అభివృద్ధి, రాజకీయ భాగస్వామ్యం, మానవ హక్కుల విషయంలో మాత్రం అది తీవ్రంగా వెనకబడిపోయింది. అక్కడి తలసరి ఆదాయం పాకిస్థాన్ జాతీయ సగటుకన్నా సుమారు 38శాతం తక్కువ. పేదరికంలోనూ ఆ దేశ సగటు (40శాతం జనాభా) కంటే ఎక్కువగా సుమారు 70శాతం మంది బలూచ్ వాసులు బహుముఖ దారిద్ర్యంలో మగ్గిపోతున్నారు. అక్షరాస్యత కేవలం 45శాతమే. మొత్తం శ్రామికశక్తిలో 40శాతం మందికే పనులు దొరుకుతుండగా, యువతలో నిరుద్యోగిత 62శాతంగా ఉంది. అందునా, బలూచ్ మహిళల్లో 11శాతం మందికే ఉపాధి దొరుకుతోంది. ఇలాంటి దుస్థితిలో బలూచ్ యువత ఇతర ప్రాంతాలకు వలస పోతోంది. పాకిస్థాన్ నుంచి ఉత్పత్తి అవుతున్న ఖనిజాల్లో సుమారు 21శాతం, పండ్లూ కూరగాయల్లో 25శాతం, ఇంధన వనరుల ఉత్పత్తిలో 40శాతం బలూచిస్థాన్ నుంచే వస్తున్నాయి. కానీ, జాతీయ ఆర్థిక కమిషన్ ప్రావిన్సులకు పంపిణీ చేసే మొత్తం నిధుల నుంచి బలూచిస్థాన్‌కు కేవలం 9.09శాతమే లభిస్తోంది. ఇలాంటి అసమానతలు బలూచిస్థాన్‌లో తిరుగుబాటు ఉద్యమాలకూ, వేర్పాటువాద భావాలకూ, పాకిస్థాన్ పట్ల తీవ్రమైన అవిశ్వాసానికీ దారితీశాయి. ఇటీవల చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవా(సీపెక్) ప్రాజెక్టుతో బలూచ్ సమస్య మరింత సంక్లిష్టంగా మారింది. ఇస్లామాబాద్ దీన్ని గ్వాదర్ పోర్ట్ తదితర ప్రాంతాల అభివృద్ధికి అవకాశంగా చూపుతున్నా... బలూచ్ వర్గాలు దీన్ని ఆర్థిక వలసవాదమంటున్నాయి. స్థానికుల సమ్మతి లేకుండానే సీపెక్ కోసం భూముల్ని స్వాధీనం చేసుకోవడం, భద్రత పేరుతో సైనికీకరణ పెరగడం వంటివి ఈ ప్రాజెక్టుపై వ్యతిరేకతను పెంచాయి. నిజానికి, బలూచిస్థాన్ సమస్య పాకిస్థాన్ దేశ నిర్మాణంలో జరిగిన వైఫల్యానికి ప్రతీక. 1948లో ఖలాత్ రాజ్యాన్ని బలవంతంగా విలీనం చేసుకున్నారన్న భావన బలూచ్ జాతీయవాదానికి దారితీసింది. ఈ ప్రతిఘటనను దేశం పట్ల అవిధేయతగానే కాకుండా, అసంపూర్ణ జాతీయ సమీకరణగానూ విశ్లేషించాలి. పాకిస్థాన్ రాజ్యాంగం 'సమాఖ్య రాజ్య వ్యవస్థ' నిర్మాణాన్ని ప్రతిపాదించినప్పటికీ, ఆచరణలో అధికారమంతా కేంద్రీకృతమైంది. బలూచిస్థాన్ విషయంలో ఈ కేంద్రీకరణ మరింత తీవ్రంగా ఉంది. వనరులపై నియంత్రణ, ఆర్థిక పంపిణీ, భద్రతా నిర్ణయాలన్నీ ఇస్లామాబాద్ చేతుల్లోనే ఉన్నాయి. దాంతో స్థానిక ప్రావిన్షియల్‌కు స్వయం ప్రతిపత్తి లేకుండా పోయింది.

### చైనా, అమెరికాల కన్ను

పాకిస్థాన్‌లో సైనిక పాలన ఉన్నా, ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఉన్నా... బలూచిస్థాన్ సమస్యను తిరుగుబాటు, భద్రతా సమస్యగానే చూస్తూ వచ్చాయి. అక్కడ సైన్యాన్ని మోహరించడం వల్ల తాత్కాలికంగా శాంతిని నెలకొల్పినట్టుగా కనిపించినా, దీర్ఘకాలంలో సంఘర్షణల ఉచ్చును సృష్టించింది. సైనిక చర్యలు తిరుగుబాటును అణచివేయడానికి బదులు, కొత్త తరంలో మరింతగా అసంతృప్తిని రాజేస్తున్నాయి. మానవ హక్కుల ఉల్లంఘనలు బలూచ్ ప్రజల్లో పాకిస్థాన్‌పై ఉన్న నమ్మకాన్ని పూర్తిగా ధ్వంసం చేశాయి. బలూచ్ సమస్యను ఇక పాకిస్థాన్‌లోని అంతర్గత తిరుగుబాటుగానో, అక్కడి జాతీయ సమైక్యత సమస్యగానో చూస్తే సరిపోదు. ఎందుకంటే, ఇటీవలి కాలంలో ఇది అమెరికా-చైనా భౌగోళిక రాజకీయ పోటీలో కీలక ప్రాంతంగా మారింది. గ్వాదర్ పోర్ట్, చైనా-పాకిస్థాన్ ఆర్థిక నడవాలపై డ్రాగన్ పెట్టుబడులు పెడుతోంది. మరోవైపు బంగారం, లిథియం, గ్రీన్‌ఎనర్జీ, హైటెక్ పరిశ్రమలకు అవసరమైన అరుదైన నిక్షేపాలను వెలికితీసి ఎగుమతి చేసేందుకు గ్వాదర్ పోర్ట్‌కు సమీపంలోనే ప్రస్ని పోర్టు అభివృద్ధిపై అమెరికా ఆసక్తి చూపిస్తోంది. ఇటు అరుదైన ఖనిజాల ఉత్పత్తిలో డ్రాగన్ ఆధిపత్యాన్ని తగ్గించడమే కాకుండా, అటు దక్షిణాసియాతో పాటు పశ్చిమాసియాలోనూ చైనా ప్రభావాన్ని తగ్గించడానికి ప్రస్ని పోర్ట్ ఉపకరిస్తుందని అమెరికా భావిస్తోంది. ఈ విదేశీ జోక్యాలు బలూచ్ ప్రజల సమ్మతి లేకుండా జరుగుతున్నాయి. దాంతో వారిలో అసంతృప్తి చెలరేగుతోంది. ఫలితంగా ఘర్షణలు, ప్రతిఘటనలు, సైనికీకరణ మరింతగా పెరిగిపోతున్నాయి. మొత్తానికి బలూచిస్థాన్ అభివృద్ధికీ, అవకాశాలకూ అనువైన ప్రాంతంగా కాకుండా... ఆధిపత్య పోరాటంలో నలిగిపోతున్న భూభాగంగా మారింది. దక్షిణాసియాలో బలూచిస్థాన్ భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలకు కేంద్రంగా మారే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో అఫ్గానిస్థాన్‌లోని తాలిబన్ సర్కారుతో పాటు బలోచ్ నాయకులతో భారత్ స్నేహబంధాన్ని ఏర్పాటు చేసుకోవడం కీలక పరిణామం. బలూచిస్థాన్ కేంద్రంగా జరుగుతున్న వ్యూహాత్మక రాజకీయ క్రీడలో ఇండియా కీలక పాత్ర పోషించే అవకాశముంది.

## కాంగ్రెస్ పాపాలు.. చిత్రగుప్తుడి చిట్టాలోంచి..



తెలంగాణ, ఆంధ్ర విలీనాన్ని వర్ణిస్తూ జవహర్‌లాల్ ఒక ప్రకటన చేశారు. ఒక అమాయకపు బాలిక (తెలంగాణ)ను, ఒక తుంటరి బాలుడు (ఆంధ్ర)కు ఇచ్చి పెండ్లి చేస్తున్నాం అని. అసలు ఈ వర్ణనలోనే ఒక పెద్ద తప్పు దాగి ఉన్నది. తెలంగాణను అబ్బాయి అనాల్సింది. అమ్మాయి అయితే,మరి వరుడు ఇల్లరికం వచ్చాడా? ఇల్లరికపుటల్లుడు అణిగి, మణిగి ఉండాలి గానీ, అథారిటీ చెయ్యడమేమిటి? తన చుట్టాలందరినీ తీసుకువచ్చి అత్తారిల్లును ఆగం చేయడమేమిటి? వారి ప్రవర్తన వల్ల ఆ పెండ్లి రెండో రోజే పెటాకులైంది. ఇది అమ్మాయి తరపు పెద్దలందరికీ అర్థమయ్యింది. తెలంగాణ ప్రాజెక్టులకు అవసరమైన నిధుల పంపిణీలో రీజినల్ కమిటీ జోక్యాన్ని తగ్గించటంతో తెలంగాణ ప్రాజెక్టులన్నీ మూలనపడ్డాయి. సగం పూర్తయిన ప్రాజెక్టులు తుంగభద్ర (ఎల్బీసీ), ఎక్స్‌టెన్షన్, భీమా, ఎగువ కృష్ణా, గోదావరి బహుళార్థక సాధక, ఇచ్చంపల్లి, దేవనూరు తదితర ప్రాజెక్టుల సంగతిని వివక్ష పాలన చేసిన కుటిల ఆంధ్రా నాయకులు పట్టించుకోలేదు. ఇది కాంగ్రెస్ చేసిన 16వ తప్పు. తెలంగాణ ప్రాజెక్టుల కోసం మంజూరైన నిధులన్నీ నాయకుల బ్యాంకు ఖాతాల్లోకి వెళ్లిపోయాయి. తెలంగాణ, ఆంధ్ర మధ్య జరిపించిన పెండ్లి సజావుగా సాగకపోతే విడాకులు తీసుకోవచ్చన్న వెసులుబాటు కూడా ఇచ్చాడు నెహ్రూ. కానీ, జరిగిందేమిటి? ఆ గయ్యాళి మొగుడు నుంచి విడాకులు తీసుకోవటానికి ఆ అమాయకురాలికి 57 ఏండ్ల 7 నెలల 1 రోజు పట్టింది. అతడు వదిలాడు, కానీ అతడి చుట్టాలందరూ ఇంకా ఆ అమాయకపు మహిళను ఏడిపిస్తున్నారు. తిన్నది చాలలేదు వారికి. ఇన్నేండ్లలో వెనుకేసుకున్న సంపదతో సంతృప్తి లేదు వారికి. ఇంకా ఆవిడ ఇంట్లోనే పడి ఉండి మెక్కుతూనే, తమ దాష్టీకం చెల్లాలంటున్నారు.

నెహ్రూ చేసిన అసమాన వివాహం మొదటి తప్పు, పొరపాటు!

ఇప్పటికీ బాలిక ఇంట్లో బతుకుతూ ఆమె ఇంటికి నిప్పు పెట్టాలనుకునే వారిది రెండో తప్పు. నిజానికి పాపం. ఇక చిట్టాలోని తప్పులు, పాపాలు లెక్కపెడుదాం!

నెహ్రూ దాచిన తన భయం మూడో తప్పు. ఐక్యరాజ్య సమితి ఇచ్చిన వెసులుబాటుతో హైదరాబాద్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరణలో లేని అంశమైనా భాషా ప్రాతిపదికపై కన్నడ మాట్లాడే ప్రాంతాలను, మరాఠా మాట్లాడే ప్రాంతాలను హైదరాబాద్ రాష్ట్రం నుంచి విడగొట్టి ఆయా రాష్ట్రాల్లో కలిపారు. దీనికం టే ఘోరం ఏంటంటే ఆంధ్ర ప్రాంతాన్ని తె చ్చి తెలంగాణతో కలిపారు. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో భాష అనే అంశమే లేదు. ఒకే సంస్కృతిలో ప్రపంచానికే ఆదర్శంగా, ప్రశాంతంగా బతుకుతున్న సమాజాన్ని విడగొట్టి, పాపం చేసి, సంస్కృతి కలువని ఆంధ్రను కలిపి తెలంగాణకు నెహ్రూ ద్రోహం చేశారు. అది ఐదు దశాబ్దాలు సాగింది. హైదరాబాద్ రాష్ట్రాన్ని, ఆంధ్రను కలిపినప్పుడు ఇచ్చిన రక్షణలు పెద్ద మనుషుల ఒప్పందం అని రాసుకున్న పత్రాన్ని పార్లమెంటులో పెట్టి అధికారిక ఒప్పందంగా మార్చకపోవడం నెహ్రూ చేసిన ఐదో మహాపాపం. దాంతో అందులో ఉన్న నిబంధనలన్నీ స్వార్థ, అవినీతి ఆంధ్రా రాజకీయ నాయకులు తుంగలో తొక్కారు. 1964 వరకు బతికున్న నెహ్రూ ఇవేవీ పట్టించుకోలేదు. సంతకాల తడి ఆరకముందే ముఖ్యమంత్రి ఆంధ్రావారైతే, తెలంగాణకు ఉపముఖ్యమంత్రి పదవిని స్థానికుడికి ఇవ్వాల్సి వస్తుందని ఆ పోస్టునే రద్దు చేశాడు నీలం సంజీవరెడ్డి. ముందురోజు వరకు తాను ఆంధ్రకు ఉపముఖ్యమంత్రిగా జీతం తీసుకుని, ఆ స్థానాన్ని అవసరం లేని ఆరో వేలుతో పోల్చాడు. దీని గురించి నెహ్రూ పట్టించుకోలేదు. ఇది కాంగ్రెస్ చేసిన ఆరో పాపం. విలీన సమయంలో ఇటు తెలంగాణ ముఖ్యమంత్రి, విద్యావంతుడు బూర్గుల రామకృష్ణారావును, అటు అప్పటి వరకు ఆంధ్ర ముఖ్యమంత్రిగా ఉన్న బెజవాడ గోపాలరెడ్డిని కాకుండా ఉమ్మడి రాష్ట్రానికి నీలం సంజీవరెడ్డిని ముఖ్యమంత్రిని చేయడం నెహ్రూ చేసిన ఏడో తప్పు. నీలం సంజీవరెడ్డి లాంటి నాయకుడి సంస్కారం గ్రహించలేని తెలివితక్కువ వాడు కాదు నెహ్రూ. ఇది ఆయన చేసిన మహాపాపం! తెలంగాణ మంత్రివర్గంలో సీనియర్ మంత్రి అయిన చెన్నారెడ్డికి.. సమైక్య రాష్ట్రంలో నీలం సంజీవరెడ్డి తన క్యాబినెట్‌లో చోటు కల్పించకుండా, సెటిలర్ అయిన ఆంధ్రా శాసనసభ్యుడు వల్లూరి బసవరాజుకు రెవెన్యూశాఖ మంత్రి పదవి ఇచ్చాడు. తాను చెప్పిన దానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన సంజీవరెడ్డిని కట్టడి చేయడానికి నెహ్రూ ప్రయత్నించలేదు. ఇది కాంగ్రెస్ పార్టీ చేసిన ఎనిమిదో తప్పు. పెద్ద మనుషుల ఒప్పందం ప్రకారం ఇచ్చిన రక్షణలు సక్రమంగా అమలయ్యేటట్టు పరిశీలించటానికి ఏర్పాటు చేసిన తెలంగాణ రీజినల్ కౌన్సిల్‌లో తెలంగాణ పదాన్ని తీసేసి రీజినల్ కమిటీ అని పేరుమార్చి దాని అధికార స్థాయిని తగ్గించారు కుటిల ఆంధ్రా నాయకులు. ఇది కూడా కాంగ్రెస్ కేంద్ర పెద్దలు పట్టించుకోలేదు. ఇది వారి తొమ్మిదో తప్పు. విలీనానికి ముందు ఉమ్మడి రాష్ట్రం పేరు ఆంధ్ర-తెలంగాణ అని ఢిల్లీలో నిర్ణయమైంది. ఒప్పందం మీద సంతకం చేసిన ఆం ధ్రా మోసకారి నాయకులు, హైదరాబాద్‌లో విమానం దిగేటప్పటికి దానిని ఆంధ్రప్రదేశ్ అని మార్చేశారు. ఇంత మోసాన్ని కూడా నె హ్రూ పట్టించుకోలేదు. అది ఆయన, కాం గ్రెస్ పార్టీ చేసిన 10వ తప్పు. పైగా మారిన పేరునే పార్లమెంటులో ఖరారు చేశారు. తెలంగాణ వ్యక్తి ముఖ్యమంత్రి కాని పక్షంలో, తెలంగాణ నేతకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వాలంటూ చేసుకున్న ఒప్పందాన్ని పార్లమెంటులో ప్రకటించిన రక్షణలో, రాష్ట్రపతి ఉత్తర్వుల్లో చేర్చలేదు. ఇలా నిర్లక్ష్యం చేయటం నెహ్రూ, కాంగ్రెస్ చేసిన 11వ పాపం. దీనిని తనకు అనుకూలంగా మార్చుకోగలిగాడు కుటిల మనస్కుడు నీలం సంజీవరెడ్డి. రీజినల్ కమిటీ ఒప్పందంలో పేర్కొన్నట్టు తెలంగాణ శాసనసభ్యులే కాకుండా మిగతా శాసనసభ్యులెవరైనా ఉండవచ్చని ఆర్డర్‌లో పేర్కొనటంతో తెలంగాణలోని విశాలాంధ్ర సమర్థకులను, తన అనుచరగణాన్ని సంజీవరెడ్డి ముఠాగా మార్చి రీజినల్ కమిటీ సభ్యులను చేశాడు. తెలంగాణకు మద్దతు పలుకకుండా ఆ కమిటీని నిర్వీర్యం చేశాడు. ఇది కూడా నెహ్రూ, కేంద్రం పట్టించుకోలేదు. ఇది వారి 12వ తప్పు. అంత బాహాటంగా, విశృంఖలంగా ఆంధ్రా నాయకులు ప్రవర్తిస్తుంటే, తెలంగాణకు తీరని అన్యాయం చేస్తుంటే, నెహ్రూ బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించటం క్షమించరాని పాపం! తెలంగాణ భూములు ఇతర ప్రాంతాలవారు కొనాలంటే రీజినల్ కమిటీ అనుమతి కావాలాన్న ఒప్పందాన్ని ఎన్నడూ పాటించలేదు. ఇక ఆంధ్రావారు విచ్చలవిడిగా ఇక్కడి భూములు చౌకగా కొట్టేయటం ప్రారంభించారు. ముఖ్యమంత్రి, కమిటీలోని ఆయన శిష్యులు దానికి చక్కగా సహకరించారు. ఇది కాంగ్రెస్ పార్టీ 13వ పాపం. ప్రాంతీయ ఉద్యోగాలను తెలంగాణ వారికే ఇవ్వాలన్న పెద్ద మనుషుల ఒప్పందంలోని నిబంధనను పార్లమెంటు రక్షణల్లో చేర్చకుం డా ఆంధ్రానాయకులు జాగ్రత్త పడ్డారు. ఇక ప్రభుత్వ ఉద్యోగాలన్నీ ఆంధ్రా నాయకుల ఆధీనంలోకి వెళ్లిపోయి, ఆంధ్రా నుంచి దిగుమతి చేసిన వారితో ఖాళీలన్నీ నిండాయి. ఇది కాంగ్రెస్ పార్టీ చేసిన 14వ మోసం. పెద్ద మనుషుల ఒప్పందంలో తెలంగాణలో నీటిపారుదల అంశం ముఖ్యమైనది. దానిని పార్లమెంటు ఇచ్చిన రక్షణల్లో లేకుండా కూ డా ఆంధ్రా నాయకులు జాగ్రత్త పడ్డారు. అందుకే సగం పూర్తయిన ప్రాజెక్టులను వా రు నిర్లక్ష్యం చేస్తున్నారని జే చొక్కారావు వం టి నిబద్ధత కలిగిన తెలంగాణ నాయకులు పదేపదే అడిగినా, వారిది అరణ్య రోదనే అ య్యింది. ఇది కాంగ్రెస్ చేసిన 15వ తప్పు. తెలంగాణ ప్రాజెక్టులకు అవసరమైన నిధుల పంపిణీలో రీజినల్ కమిటీ జోక్యాన్ని తగ్గించటంతో తెలంగాణ ప్రాజెక్టులన్నీ మూలనపడ్డాయి. సగం పూర్తయిన ప్రాజెక్టులు తుంగభద్ర (ఎల్బీసీ), ఎక్స్‌టెన్షన్, భీమా, ఎగువ కృష్ణా, గోదావరి బహుళార్థక సాధక, ఇచ్చంపల్లి, దేవనూరు ప్రాజెక్టుల సంగతిని వివక్ష పాలన సాగించిన ఆంధ్రా కుటిల నేతలు పట్టించుకోలేదు. ఇది కాంగ్రెస్ చేసిన 16వ తప్పు. తెలంగాణ ప్రాజెక్టుల కోసం మంజూరైన నిధులన్నీ నాయకుల

## అలాంటి చెవి... మీకుందా?

'మిమ్మల్ని మీరు ఒక బస్సు డ్రైవర్‌గా ఊహించుకోండి. ఒకరోజు మీ బస్సు హైదరాబాద్ నుంచి విజయవాడకు ఉదయం ఆరింటికి పాతిక మంది ప్రయాణికులతో బయలుదేరింది. సూర్యాపేటలో అయిదుగురు బస్సు దిగితే, పదిహేనుమంది ఎక్కారు. కోదాడలో ముగ్గురు దిగి, అయిదుగురు ఎక్కారు. నందిగామలో ఇద్దరు దిగితే, పదిమంది బస్సెక్కారు. చివరికి విజయవాడ చేరుకునేసరికి బస్సులో 40 మంది ప్రయాణికులు మిగిలారు. ఆ బస్సు డ్రైవర్ వయసెంత?' ఓ కార్పొరేట్ సంస్థలో వర్క్‌షాపు నిర్వహిస్తూ, వ్యక్తిత్వ వికాస శిక్షకురాలు పై ప్రశ్న వేశారు. అది విన్నవారంతా ఒక క్షణం తికమక పడ్డారు. కొందరు డ్రైవర్ వయసుకూ, ప్రయాణికుల సంఖ్యకీ ఉన్న లింక్ అర్థంకాక ఆలోచనలో పడితే, మరికొందరు పెన్నూ పేపర్ తీసుకుని బస్సు ఎక్కి, దిగిన ప్రయాణికుల సంఖ్య, సమయాలతో లెక్కలు వేయసాగారు. చివరికి ఎవరూ సరైన సమాధానం చెప్పలేకపోయారు. అప్పుడా ట్రెయినర్ చిరునవ్వుతో 'మిమ్మల్ని మీరు బస్సు డ్రైవర్ స్థానంలో ఊహించుకోమని మొదటే చెప్పానుగా... అంటే మీ వయసే ఆ డ్రైవర్ వయసు' అన్నారు. అది విని అందరూ తెల్లమొహం వేశారు. ప్రయాణికుల సంఖ్యలు రాగానే వాటి మీద ధ్యాస పెట్టి మొదట చెప్పిన మాట మర్చిపోయారు. మనలో చాలామంది పలు సందర్భాలలో ఇలాగే ప్రవర్తిస్తారు. ఎదుటివారు చెప్పింది సరిగ్గా వినకుండా, అర్థం చేసుకోకుండా సమాధానం చెప్పేస్తారు. ఏ విషయాన్నయినా ఆసాంతం ఏకాగ్రతతో విన్నప్పుడే తగిన పరిష్కారం లభిస్తుంది. ముఖ్యంగా వివిధ రంగాల్లో కౌన్సెలర్లుగా పనిచేసేవారికి మరిన్ని జాగ్రత్తలు అవసరం. తమ సమస్యలను, కష్టాలను విని సరైన సలహా ఇస్తారని ఆశించి వచ్చేవారికి ముందుగా కావాల్సింది నేనున్నానంటూ భుజం తట్టే చెయ్యి, ఓపిగ్గా వినే చెవి. నిజానికి చాలా సమస్యలకు ఇదీ పరిష్కారం అంటూ కచ్చితంగా ఎవరూ చెప్పలేరు. అటువంటప్పుడు కౌన్సెలింగ్ ఎందుకూ అంటే- ఆ క్రమంలో సమస్యగా భావిస్తున్న విషయాన్ని పూర్తిగా విడమరచి చెప్పడం వల్ల చెబుతున్న వ్యక్తికే అందులోని కొత్త కోణాలు తెలుస్తాయి. కొత్త ఆలోచనలు వస్తాయి. అలా వచ్చేలా చేయడమే కౌన్సెలర్ పని. శ్రద్ధగా, ఓపిగ్గా వింటూ లోతుగా ప్రశ్నలు వేస్తూ ఇంకా ఇంకా మాట్లాడిస్తారు. అయితే చాలామంది వృత్తినిపుణుల దగ్గరికి వెళ్లలేక ఏ స్నేహితుణ్నో ఆశ్రయిస్తుంటారు. అలాంటి ఫ్రెండ్ మీరైనప్పుడు... కొన్ని జాగ్రత్తలు తీసుకోండి. మీకు తీరుబడిగా ఉన్నప్పుడే కలవండి. ఫోను అవతల పెట్టి, పక్కనే కూర్చుని, చేతులు పట్టుకుని, కళ్లలోకి చూస్తూ పూర్తిగా వినండి. అలా ఎందుకు చేశావ్, ఇలా చేయాల్సింది కదా అంటూ నిలదీయవద్దు. వెంటనే పరిష్కారం చెప్పాల్సిన అవసరమూ లేదు. ఆలోచిద్దాం, ధైర్యంగా ఉండమని చెప్పి అప్పటికి సెలవు తీసుకోవచ్చు. ఆ మాత్రం భరోసా ఇస్తే చాలు, అవతలివాళ్లకు భారమంతా దిగిపోతుంది. తేలికైన మనసుతో ఆలోచించి తమంతట తామే సమస్య నుంచి బయటపడగలుగుతారు.



# రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్..! ఆ 25 రైళ్లలో IRCTC ఇ-ప్యాంట్రీ సేవలు ప్రారంభం




భారతీయ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ 25 లాంగ్ డిస్టెన్స్ రైళ్లలో ఇ-ప్యాంట్రీ సేవను ప్రారంభించింది. ప్రయాణికులు తమకు నచ్చిన భోజనాన్ని ముందస్తుగా బుక్ చేసుకోవడానికి, ఎంపిక చేసిన స్టేషన్లలో వాటిని డెలివరీ పొందడానికి ఈ వ్యవస్థ వీలు కల్పిస్తుంది. ఇది సుదీర్ఘ ప్రయాణంలో ఎక్కువ సౌలభ్యాన్ని, సరసమైన ధరలో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తుంది. 25 లాంగ్ డిస్టెన్స్ మెయిల్, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ ఇ-ప్యాంట్రీ సేవను ప్రారంభించింది. ఈ 25 రైళ్లలో ఎక్కువ భాగం తూర్పు మధ్య రైల్వే పరిధిలో నడుస్తున్నాయి. ఐఆర్‌సిటిసి న్యూఢిల్లీ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ (పిఆర్ఓ) వికె భట్టి ప్రకారం.. కొత్తగా ప్రవేశపెట్టిన వ్యవస్థ ప్రయాణీకులు తమకు నచ్చిన భోజనాన్ని ముందస్తుగా బుక్ చేసుకోవడానికి, మార్గమధ్యలో ఎంపిక చేసిన స్టేషన్లలో వాటిని డెలివరీ చేయడానికి వీలు కల్పిస్తుంది. ఇది సుదీర్ఘ ప్రయాణంలో ఎక్కువ సౌలభ్యాన్ని అందిస్తుంది. ముఖ్యంగా అత్యంత సరసమైన ధరకు ప్రామాణిక ఆన్‌బోర్డ్ క్యాటరింగ్ కంటే తమకు నచ్చిన భోజనాన్ని ప్రయాణికులు పొందే విధంగా ఈ చొరవ తీసుకున్నారు. ఈ-ప్యాంట్రీ మోడల్ కింద ప్రయాణీకులు ఆథరైజ్డ్ సెల్లర్ ద్వారా అందుబాటులో ఉన్న విస్తృత శ్రేణి ఆహార ఎంపికల నుండి ఎంచుకోవచ్చు. నియమించబడిన స్టేషన్లలో డెలివరీని ఎంచుకోవచ్చు. తాజా భోజనాన్ని సకాలంలో అందిస్తుంది. ఈ సౌకర్యం ప్రయాణీకుల ఆహార ప్రాధాన్యతలపై మెరుగైన నియంత్రణను ఇవ్వడం ద్వారా వారికి సంతృప్తిని పెంచుతుందని భట్టి చెప్పారు. జయనగర్-న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్ (12561/12562), దానాపూర్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (12791/12792), బరౌని-అహ్మదాబాద్ ఎక్స్‌ప్రెస్ (19483/19484), జయనగర్-లోక్మాన్ తిలక్ ముంబై ఎక్స్‌ప్రెస్ (11061/11062) లలో ప్రయాణించే వారికి ఈ సౌకర్యం ఎక్కువగా ఉపయోగపడనుందని భట్టి అన్నారు. ఈ విధానానికి వచ్చే స్పందనతో రాబోయే రోజుల్లో ఈ-ప్యాంట్రీ సేవను మరిన్ని రైళ్లకు విస్తరించే అవకాశం ఉందని, డిజిటల్ పద్ధతుల ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లింపులు చేయవచ్చని, ప్రయాణ సమయంలో నగదు లావాదేవీల అవసరాన్ని తొలగిస్తామని, ఈ-ప్యాంట్రీ సేవను బుక్ చేసుకునే ప్రయాణీకులందరికీ భోజన ధృవీకరణ కోడ్ (వీఎజ) ఇవ్వబడుతుందని ఆయన అన్నారు. ప్రయాణీకులు ఈ-ప్యాంట్రీ సేవ గురించి వివరాలను సైట్ www.irctc.co.in లో చూడవచ్చు అని భట్టి తెలిపారు.

# వందే భారత్ స్లీపర్ రైళ్లల్లో కొత్త రూల్స్.. రైల్వేశాఖ బిగ్ డెసిషన్.. కొత్తగా మరో కోటా



వందే భారత్ స్లీపర్ రైలు ప్రయాణికులకు గుడ్‌న్యూస్. రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇక నుంచి ఈ రైళ్లల్లో ప్రత్యేక కోటాను అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది. అలాగే అమృత్ భారత్ సెకండ్ వెర్షర్ రైళ్లల్లో కూడా ఈ సదుపాయం కల్పించనుంది. దేశంలోని రైల్వే ప్రయాణికులకు రైల్వేశాఖ భారీ గుడ్‌న్యూస్ తెలిపింది. వందే భారత్ స్లీపర్‌తో పాటు అమృత్ భారత్-×× రైళ్లల్లో నియమాలను మార్చింది. టికెట్ల కేటాయింపుల్లో పలు మార్పులకు రైల్వే బోర్డు శ్రీకారం చుట్టింది. ఈ రైళ్లల్లో ఇక నుంచి ఎమర్జెన్సీ కోటాను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. దీంతో అత్యవసర పరిస్థితుల్లో జర్నీ చేసేవారికి ఎమర్జెన్నీ కోటా కింద టికెట్లు లభించనున్నాయి. ప్రత్యేక సమయాల్లో రైల్వే ప్రయాణికులు సీటు, బెర్త్ పొందటం సులభవుతుంది. ఈ మేరకు రైల్వేశాఖ బుధవారం ఉత్పత్తులు జారీ చేసింది. ఈ వివరాలేంటో ఒకసారి చూద్దాం.

**అత్యవసర కోటా వివరాలు**

అత్యవసర ప్రయాణం చేసేవారి కోసం రైల్వేశాఖ ఎమర్జెన్సీ కోటా ప్రవేశపెట్టింది

ఏడు కంటే ఎక్కువ స్లీపర్ క్లాస్ కోచ్‌లు ఉన్న అమృత్ భారత్ - II రైళ్లల్లో 24 బెర్త్‌ల అత్యవసర కోటా ఉంటుంది

ఇక వందే భారత్ స్లీపర్ రైళ్లల్లో ఫస్ట్ క్లాస్ ఏసీ కోచ్‌ల్లో వీక్ డేస్‌లో 4 బెర్త్‌లు, వీకెండ్‌లో 6 బెర్త్‌లు అత్యవసర కోటాకు కేటాయించారు

ఇక వందే భారత్ స్లీపర్ ట్రైన్లల్లో సెకండ్ ఏసీలో వీక్ డేస్‌లో 20 బెర్త్‌లు, వీకెండ్స్‌లో 30 బెర్త్‌లు ఎమర్జెన్సీ కోటాలో ఉంటాయి

ఇక వందే భారత్ స్లీపర్ రైళ్లల్లో థర్డ్ క్లాస్ ఏసీ కోచుల్లో వీక్ డేస్‌లో 24 బెర్త్‌లు, వీకెండ్‌లో 42 బెర్త్‌లు అత్యవసర కోటాలో కేటాయిస్తారు

**అత్యవసర కోటా వల్ల ఉపయోగాలు**

ముందస్తు రిజర్వేషన్ లేదా నో బుకింగ్ తేదీలలో ఏది ముందు వస్తే దాని నుంచి అత్యవసర కోటా అమలు చేస్తారు

అత్యవసరంగా ఏదైనా ప్రాంతానికి వెళ్లాలనునేవారికి ఇది ఉపయోగపడుతుంది

పరిస్థితులకు అనుగుణంగా ఈ కోటాను సర్దుబాటు చేస్తామని రైల్వేశాఖ స్పష్టం చేసింది

జోన్లు, సీట్ల లభ్యతను పరిశీలించిన అనంతరం ఈ కోటా బెర్త్‌లను సర్దుబాటు చేయనున్నారు

ప్రస్తుతం పశ్చిమబెంగాల్‌లోని హౌరా నుంచి అస్సాంలోని గౌహతి వరకు వందే భారత్ స్లీపర్ ఎక్స్‌ప్రెస్‌ను రైల్వేశాఖ నడుపుతోందిజ. త్వరలో మరిన్ని స్లీపర్ రైళ్లు రానున్నాయి. ప్రస్తుతం 230 స్లీపర్ రైళ్లు తయారీ దశలో ఉన్నాయి. ఈ ఏడాదిలో దేశవ్యాప్తంగా మరిన్ని ప్రాంతాలకు రైళ్లను విస్తరించున్నారు

ఇక దేశవ్యాప్తంగా 12 అమృత్ భారత్ సెకండ్ వెర్షన్ రైళ్లు నడుస్తున్నాయి

ఇక నుంచి ఏయే కోటాలు ఉంటాయంటే..

ఇప్పటివరకు వికలాంగులు, గర్భిణీ స్త్రీలు, సీనియర్ సిటిజన్లు, డ్యూటీ పాస్ ఉన్నవారికి ప్రత్యేక కోటా కింద సీట్లు కేటాయిస్తున్నారు. ఇప్పుడు అత్యవసర కోటాను కూడా కొత్తగా వందే భారత్ స్లీపర్ రైళు ,, అమృత్ భారత్ రైళ్లల్లో ప్రవేశపెట్టారు.

# అమల్లోకి కొత్త ఆధార్ కార్డు రూల్స్..
# పూర్తిగా నిబంధనలు మార్చిన కేంద్రం.. కీలక మార్పులు ఇవే..




ఆధార్ కార్డు వినియోగదారులు అలర్ట్. ఈ నెల నుంచే ఆధార్ కార్డ్ కొత్త నియమాలు అమల్లోకి వచ్చాయి. ఆధార్ వివరాల అప్డేట్ మరింత ఈజీ అవ్వడంతో పాటు బయోమెట్రిక్ వివరాల్లో యూఐడీఏఐ పలు మార్పులు చేసింది. వీటి గురించి ప్రతీఒక్కరూ తెలుసుకోండి. ఆధార్ కార్డ్ అనేది రోజువారీ జీవితంలో ప్రభుత్వ సేవలతో పాటు ఇతర సేవలకు అతి ముఖ్యమైన ధృవీకరణ పత్రంగా మారిపోయింది. బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం దగ్గర నుంచి సిమ్ కార్డ్ పొందడం, ప్రభుత్వ పథకాలు లేదా సబ్సిడీలు పొందటం.. ఇలా ఆధార్ అనేది ప్రతిచోటా అవసరమవుతుంది. దీంతో ఆధార్ నియమాల్లో జరిగే మార్పులు కోట్లాది మంది ప్రజలను ప్రభావితం చేస్తాయి. సురక్షితంగా, డిజిటల్‌గా ఆధార్ వినియోగించుకునేందుకు ఫిబ్రవరి 2026లో UIDAI అనేక మార్పులు చేసింది. ఆధార్‌ను క్రమం తప్పకుండా ఉపయోగించేవారు తప్పనిసరిగా ఈ మార్పుల గురించి తెలుసుకోవాల్సిన అవసరముంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.

**బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరి**

ఆధార్ వినియోగదారులు తప్పనిసరిగా బయోమెట్రిక్ వివరాలను అప్డేట్ చేసుకోవాలి. గత 10 సంవత్సరాలలో వేలిముద్రలు, ఐరిస్ స్కాన్‌ను అప్‌డేట్ చేసుకోని వ్యక్తులు త్వరగా పూర్తి చేయాలని ఖ×ణూ× స్పష్టం చేసింది. కొన్నిసార్లు ఫ్రింగర్ ఫ్రింట్ ద్వారా ఆధార్ వెరిఫికేషన్ సమయంలో పాత బయోమెట్రిక్ డేటా సరిగ్గా మ్యాచ్ అవ్వడం లేదు. దీంతో బ్యాంకింగ్, సిమ్, ఇతర ప్రభుత్వ ప్రయోజనాల కోసం ఆధార్‌ను ఉపయోగించేటప్పుడు వెరిఫికేషన్ ఫెయిల్యూర్ అవుతుంది. ఇక 15 సంవత్సరాల వయస్సు తర్వాత పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ చేయించడం తప్పనిసరి. చిన్న వయస్సులో తీసుకున్న బయోమెట్రిక్ వివరాలు ఇప్పుడు పనిచేయవు. దీంతో ఇప్పుడు మళ్లీ కొత్తగా ఇవ్వాల్సి ఉంటుంది.

**ఫేస్ రికగ్నిషన్ అప్డేట్**

ఇక ఆధార్ ఈకేవైసీ ప్రక్రియ కూడా యూఐడీఏఐ అప్‌గ్రేడ్ చేసింది. గతంలో వేలిముద్రలు, ఐరిస్ ఆధారంగా వెరిఫికేషన్ చేసేవారు. కానీ వృద్ధులు, కార్మికుల్లో చేతివేళ్లు అరిగిపోయిన వారికి బయోమెట్రిక్ ధృవీకరణ సమయంలో సమస్యలు ఎదురవుతున్నాయి. దీనిని పరిష్కరించడానికి UIDAI ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని విస్తరిస్తోంది. దీంతో గుర్తింపును నిర్ధారించడానికి మీ ముఖాన్ని అదనపు ఆప్షన్‌గా ఉపయోగించవచ్చు. ఈకైవేసీ మరింత వేగంగా పూర్తి అవ్వడంతో పాటు కేవలం వేలిముద్రలపై మాత్రమే ఆధారపడటాన్ని తగ్గిస్తుంది.

**మొబైల్, అడ్రస్ అప్డేట్ ఈజీ**

ఇక కేంద్ర ప్రభుత్వం కొత్త ఆధార్ యాప్ ఇటీవల తీసుకొచ్చింది. ఈ యాప్ ద్వారా మొబైల్ నెంబర్, అడ్రస్ సులువుగా అప్డేట్ చేసుకోవచ్చు. మీరు ఎక్కడినుంచైనా ఆధార్ నెంబర్ అప్డేట్ చేసుకోవచ్చు. గతంలో ఆధార్ సెంటర్ లేదా యూఐడీఏఐ పోర్టల్‌లోకి వెళ్లి వివరాలను అప్డేట్ చేసుకోవాల్సి వచ్చేంది. కానీ ఇప్పటినుంచి కేవలం ఈ ఆధార్ యాప్ ఉపయోగించి మీ మొబైల్ నుంచి అడ్రస్, మొబైల్ నెంబర్ వంటివి సులువుగా నిమిషాల్లోనే మార్చుకోవచ్చు. ఇక మీ కుటుంబసభ్యుల ఆధార్ వివరాలు అన్నీ ఒకేచోట ఉంచుకోవచ్చు.

# గ్యాస్ ఎక్కువ రోజులు రావాలా.. అయితే ఈ సింపుల్ టిప్స్ పాటించండి! డబ్బు ఆదా చేసుకోండి!




గ్యాస్ ధరలు పెరుగుతున్న నేపథ్యంలో, వంటగదిలో కొన్ని తెలివైన చిట్కాలతో గ్యాస్ ఆదా చేసుకోవచ్చు. సరైన పాత్రల వాడకం, మూతలతో వండటం, ప్రెజర్ కుక్కర్ ఉపయోగించడం, లీకేజీలను తనిఖీ చేయడం వంటివి గ్యాస్ వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. గ్యాస్ ఎక్కువ రోజులు రావడానికి ఈ చిట్కాలు చాలా ముఖ్యం. గ్యాస్ సిలిండర్ల ధర పెరుగుతున్నందున వాటిని తెలివిగా ఉపయోగించడం చాలా ముఖ్యం. వంటగదిలో కొన్ని చిన్న మార్పులు చేయడం వల్ల గ్యాస్ ఆదా అవుతుంది. వంట కూడా ఫాస్ట్‌గా చేయొచ్చు. మీ డబ్బు సైతం ఆదా అవుతుంది. మరి గ్యాస్ ఎక్కువ రోజులు రావాలంటే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం.. మూతలను సరిగ్గా వాడండి.. ఎల్లప్పుడూ మూత పెట్టి ఉడికించాలి. ఇది ఆవిరి, వేడిని బంధిస్తుంది, ఆహారం వేగంగా ఉడకడానికి వీలు కల్పిస్తుంది. గ్యాస్ వినియోగాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. మీరు బియ్యం, కూరగాయలు లేదా పప్పులు వండుతున్న సమయంలో ఈ చిన్న టిప్ పెద్ద తేడాను కలిగిస్తుంది. సరైన పాత్ర పరిమాణాన్ని ఎంచుకోండి.. తక్కువ మొత్తంలో ఆహారం వండే సమయంలో పెద్ద పెద్ద పాత్రలు వాడొద్దు. చిన్న పాత్రలు త్వరగా వేడెక్కుతాయి. వంట త్వరగా అవుతుంది. అలాగే గ్యాస్ కూడా ఆదా అవుతుంది. కేజీ వంటకు సరిపడా పాత్రనే ఎంచుకోండి. కేజీ బియ్యానికి మూడు కేజీలు సరిపోయే పాత్ర వాడితే గ్యాస్ ఎక్కువగా ఖర్చు అవుతుంది. ప్రెజర్ కుక్కర్లను వాడండి.. ప్రెజర్ కుక్కర్లు గ్యాస్ ఆదా చేయడానికి గొప్ప సాధనం. పప్పులు, బియ్యం, కూరగాయలు లేదా సూప్‌లను వండడానికి వాటిని ఉపయోగించండి. మీరు సరైన నీటి నిష్పత్తిని ఉపయోగిస్తున్నారని, గరిష్ట సామర్థ్యం కోసం మూత సరిగ్గా కప్పండి. కేజీలు, బలహీనమైన మంటల కోసం క్రమం తప్పకుండా తనిఖీ చేయండి.. బలహీనమైన మంట లేదా గుర్తించబడని గ్యాస్ లీక్ వేగంగా గ్యాస్ క్షీణతకు దారితీస్తుంది. కాలానుగుణంగా సిలిండర్ జాయింట్, నాజిల్‌ను తనిఖీ చేయండి. మంట తక్కువగా లేదా అస్థిరంగా అనిపిస్తే, వెంటనే దాన్ని తనిఖీ చేయండి. ముందుగానే కావలసిన పదార్థాలను సిద్ధం చేసుకోండి.. గ్యాస్ ఆన్ చేసే ముందు తరిగిన కూరగాయలు, సుగంధ ద్రవ్యాలు సిద్ధంగా ఉంచుకోవడం వల్ల మీ బర్నర్ ఆన్ అయ్యే సమయం తగ్గుతుంది. ఇది వంటను వేగవంతం చేయడమే కాకుండా అనవసరమైన గ్యాస్ వృథాను నివారిస్తుంది. పాత్రకు మంట సరిగ్గా తగిలేలా చూసుకోండి.. వంట చేసే సమయంలో మంట పాత్రకు తగులుతుందా? ఎంత ఎత్తులో ఉందో చూసుకోండి. ఎక్కువ ఎత్తులో ఉంటే మంట సరిగ్గా తగలక, వంట ఆలస్యం అవ్వడంతో పాటు గ్యాస్ కూడా త్వరగా అయిపోతుంది.

## సామాన్యులకు ఊరట..
## పడిపోయిన కోడిగుడ్ల ధరలు.. ఇప్పుడు ఎంతంటే..?



కోడిగుడ్ల ధరలు మళ్లీ తగ్గాయి. గత రెండు నెలలుగా కోడిగుడ్ల ధరలు పెరుగుతున్నాయి. ఒక సమయంలో ఒక్కో కోడిగుడ్డు ధర ఏకంగా రూ.10కి కూడా చేరుకుంది. ప్రస్తుతం ధరలు తగ్గడంతో వినియోగదారులు ఊరట చెందుతున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కోడిగుడ్ల ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. సామాన్యులకు గుడ్‌న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో కోడిగుడ్ల ధరల భారీగా తగ్గాయి. ఒకేసారి వీటి ధరలు పడిపోయాయి. మొన్నటివరకు కోడిగుడ్ల ధరలు ఆకాశాన్నంటాయి. ఒక్కో గుడ్డు ధర రిటైల్ మార్కెట్లో రూ.10 పలికింది. కానీ ఇప్పుడిప్పుడే ధరలు దిగొస్తుండటంతో సామాన్యులు ఊరట చెందుతున్నారు. సామాన్యులకు తక్కువ ఖర్చులో అందుబాటులో ఉండే పదార్థంగా కోడిగుడ్డుని పరిగణిస్తారు. ప్రతీ ఇంట్లో తరచూ గుడ్లను తింటూ ఉంటారు. ధరలు పెరగడంతో మొన్నటివరకు కోడిగుడ్లు తినేందుకు ఎక్కువ మొత్తం ఖర్చు పెట్టాల్సి వచ్చింది. ఇప్పుడు పండుగల సీజన్ ముగియడం, డిమాండ్ లేకపోవడంతో కోడిగుడ్ల ధరలు గణనీయంగా తగ్గిపోయాయి.

**ఇప్పుడు ఒక్కో గుడ్డు ఎంతంటే.**

ప్రస్తుతం ఒక్కో కోడిగుడ్డు ధర రూ.6 పలుకుతోంది. గత నెలలో ఈ ధర ఏకంగా రూ.10కి చేరుకుంది. దీంతో సామాన్యులు కోడిగోడ్డుకు దూరమయ్యారు. ఇప్పుడు ధరల తగ్గడంతో సామాన్యులకు ఉపశమనం లభించింది. ఇక రిటైల్ షాపుల్లో రూ.6కి విక్రయిస్తుండగా.. హోల్‌సేల్ మార్కెట్లో ధర మరింత తగ్గింది. ప్రస్తుతం హోల్‌సేల్ షాపుల్లో ఒక్కో గుడ్డు ధర రూ.5కే లభిస్తోంది. దీంతో హోటల్స్, బేకరీలతో పాటు వీధి వ్యాపారం చేసేవారికి పెట్టుబడి ఖర్చు తగ్గుతుంది. ఇక గుడ్ల ధరలు తగ్గడంతో సేల్స్ పెరగడం వల్ల హోల్‌సేల్ యజమానులకు కూడా లాభం జరుగుతుందని చెప్పవచ్చు.

**తగ్గడానికి రీజన్ ఇదే..**

కోళ్ల ఉత్పత్తి పెరగడంతో గుడ్ల ఉత్పత్తి కూడా అమాంతం పెరిగింది. గుడ్లు ఎక్కువగా ఉత్పత్తి అవుతుండగా.. సరఫరా తక్కువగా ఉంది. దీని వల్ల డిమాండ్ తగ్గడంతో ధరలు పడిపోయినట్లు పౌల్ట్రీ వ్యాపారులు చెబుతున్నారు. ఇక కోళ్లకు పెట్టే దాణా ఖర్చులు కూడా తగ్గుముఖం పట్టాయి. దీంతో కోడిగుడ్ల ధరలు తగ్గినట్లు చెబుతున్నారు. త్వరలో వేసవికాలం ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ధరలు స్థిరంగా ఉండటంతో వినియోగదారులు ఊరట చెందుతున్నారు.

**తగ్గిన చికెన్ ధరలు**

అటు తెలుగు రాష్ట్రాల్లో చికెన్ ధరలు కూడా తగ్గిపోయాయి. గత నెలలో సంక్రాంతి పండుగ డిమాండ్ కారణంగా చికెన్ ధరలు కొండెక్కాయి. కేజీ చికెన్ ఏకంగా రూ.350కి చేరుకుంది. ప్రస్తుతం రూ.100 మేర ధరలు తగ్గాయి. ప్రస్తుతం షాపుల్లో కేజీ చికెన్ రూ.240 నుంచి రూ.250 మధ్య లభిస్తోంది. అటు గత నెలలో కేజీ మటన్ రూ.1500 వరకు చేరుకోగా.. ఇప్పుడు మళ్లీ సాధారణ ధరకు చేరుకున్నాయి. కేజీ మటన్ రూ.700 నుంచి రూ.800 మధ్య పలుకుతోంది. దాదాపు తెలుగు రాష్ట్రాల్లో అన్ని ప్రాంతాల్లో ధరలు పతనమయ్యాయని చెప్పవచ్చు.

## ఉద్యోగం మానేస్తే పీఎఫ్ అకౌంట్ ఇనాక్టివ్ అవుతుందా.. కేంద్రం బిగ్ అప్డేట్..




ఈపీఎఫ్‌వో అకౌంట్‌పై చాలామందికి సందేహాలు ఉంటాయి. పీఎఫ్ అకౌంట్‌కు కంట్రిబ్యూషన్ ఆగిపోతే ఇనాక్టివ్ అవుతుందా.. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే వడ్డీ ఆగిపోతుందా అనే అనుమానాలు చాలామందిలో ఉంటాయి. అసలు ఎప్పుడు ఇనాక్టివ్ అవుతుంది? వడ్డీ నిలిచిపోయే అవకాశం ఎప్పుడు ఉంటుంది అనే వాటికి సమాధానాలు ఇప్పుడు చూద్దాం. ఈపీఎఫ్ ఖాతాదారులకు అనేక అనుమానాలు ఉంటాయి. ఉద్యోగం మానేసిన వారితో పాటు పదవీ విరమణ చేసినవారిలో అనేక ప్రశ్నలు సర్వసాధారణంగా ఉంటాయి. పదవీ విరమణ చేసిన తర్వాత కూడా ఈపీఎఫ్ బ్యాలెన్స్ వడ్డీ వస్తుందా.. అకౌంట్ ఇనాక్టివ్ అయినప్పుడు తిరిగి దానిని యాక్టివ్ చేయవచ్చా? అనే ప్రశ్నలు చాలామందిలో ఉంటాయి. అసలు ఈపీఎఫ్ ఖాతా ఎప్పుడు పనిచేయకుండా ఆగిపోతుంది.. ఒకవేళ ఇనాక్టివ్ అయితే మళ్లీ ఎప్పుడు యాక్టివ్ అవుతుంది.. ఏయే సందర్భాల్లో పీఎఫ్ అకౌంట్ ఇనాక్టివ్ అవుతుంది? అనే విషయాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**ఎప్పుడు పనిచేయదు..**

ఫైనల్ సెటిల్మెంట్‌కు ఎలిజిబుల్ అయిన తర్వాత మీ పీఎఫ్ ఖాతాలో మూడు సంవత్సరాలు ఎలాంటి కాంట్రిబ్యూషన్ జమ కాకపోయినా లేదా మూడేళ్ల పాటు ఎలాంటి క్లెయిమ్ దాఖలు చేయపోయినా ఖాతా అనేది ఇనాక్టివ్ అయిపోతుంది. ఇక 58 సంవత్సరాల రిటైర్మెంట్ పీరియడ్ లేదా వేరే దేశానికి వెళ్లిపోవడం, లేదా ఖాతాదారుడు మరణించిన సమయంలో ఆగిపోతుంది. ఇక ఉద్యోగం వదిలేయడం లేదా కొన్ని సంవత్సరాల పాటు ఈపీఎఫ్‌కు ఎలాంటి కాంట్రిబ్యూషన్ జమ కాకపోవడం వల్ల కూడా అకౌంట్ ఆటోమేటిక్‌గా పనిచేయడం ఆగిపోతుంది.

**ఈపీఎఫ్ ఖాతా మాత్రమే..**

అయితే కేవలం ఈపీఎఫ్ సభ్యుల ఐడీ మాత్రమే పనిచేయడం ఆగిపోతుంది. యూనివర్సల్ అకౌంట్ నెంబర్(ఖూచీ) మాత్రం జీవితాంతం యాక్టివ్‌గానే ఉంటుంది. కానీ యూఏఎన్ క్రింద ప్రతీసారి ఎంప్లాయిమెంట్ లింక్డ్ ఈపీఎఫ్ అకౌంట్‌ను విడిగా పరిగణిస్తారు. మూడేళ్ల పాటు నగదును ఉపసంహరించుకోకపోయినా లేదా ఎటువంటి సహకారం అందించపోయినా ఆ ఖాతా పనిచేయనిదిగా ట్యాగ్ చేయబుతుంది. దీని వల్ల మీకు కేంద్ర ప్రభుత్వం అందించే వార్షిక వడ్డీ కూడా నిలిచిపోతుంది.

**రిటైర్మెంట్ తర్వాత వడ్డీ వస్తుందా..**

ఈపీఎఫ్‌వో నిబంధనల ప్రకారం ఉద్యోగం నుంచి బయటకొచ్చాక ఎటువంటి నగదు చెల్లించకపోతే సభ్యుడికి 58 సంవత్సరాల నిండే వరకు వడ్డీ అందిస్తారు. 58 ఏళ్ల తర్వాత ఫైనల్ సెటిల్మెంట్‌కు అర్హత పొందిన తేదీ నుంచి మూడు సంవత్సరాల వరకు వడ్డీ కొనసాగుతోంది. ఈ మూడేళ్లల్లో ఈపీఎఫ్ బ్యాలెన్స్ క్లెయిమ్ చేయకపోతే ఈ అకౌంట్ పనిచేయడం ఆగిపోవడం వల్ల వడ్డీ అందదు.

**ఎలా యాక్టివేట్ చేసుకోవాలి..**

ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్ కేవైసీ వివరాల అప్డేట్ చేసుకోవాలి

యూఏఎన్ యాక్టివ్‌గా ఉందని మొబైల్ నెంబర్‌తో నిర్ధారించుకోవాలి

యూఏఎన్ పోర్టల్ లేదా ప్రాంతీయ ఈపీఎఫ్‌వో కార్యాలయం ద్వారా క్లెయిమ్ సమర్పించవచ్చు

క్లెయిమ్ ప్రాసెస్ అయ్యాక అకౌంట్ మళ్లీ యాక్టివ్ అవుతుంది.

సకాలంలో కేవైసీ అప్డేట్ చేసుకోవడం లేదా క్లెయిమ్స్ దాఖలు చేయడం వల్ల అకౌంట్‌ను యాక్టివ్‌గా ఉంచుకోవచ్చు

## పెట్టుబడిదారులకు అలర్ట్.. వెండి ధరలు ఎలా ఉండబోతున్నాయి నిపుణుల విశ్లేషణ ఇదే!



వీజశలో వెండి ఫ్యూచర్స్ ధర రూ.2.58 లక్షలకు పెరిగింది. ఖూ ఆర్థిక డేటా బలహీనపడటం, ఫెడ్ రేటు కోత అంచనాలు ధరల పెరుగుదలకు కారణం. గతంలో ఢిల్లీలో ధరలు తగ్గినప్పటికీ, సురక్షితమైన స్వర్గధామంగా వెండికి డిమాండ్ పెరుగుతోంది. మరిన్ని వివరాలు ఇలా ఉన్నాయి.. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ లో వెండి ఫ్యూచర్స్ ధర 2.52 శాతం అంటే రూ.6,365 పెరిగి కిలోకు రూ.2,58,913కి చేరుకుంది. ఫిబ్రవరి 10న ఢిల్లీలో వెండి ధరలు రూ.7,500 లేదా దాదాపు 3 శాతం తగ్గి కిలోకు రూ.2.64 లక్షలకు చేరుకున్నాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం.. సోమవారం కిలోకు రూ.2,72,000గా ముగిసిన వెండి ధర నుండి రూ.7,500 తగ్గి కిలోకు రూ.2,64,500కి (అన్ని పన్నులు కలిపి) చేరుకుంది. వెండి ధరల గురించి కమోడిటీ నిపుణుడు అజయ్ సురేష్ కేడియా మాట్లాడుతూ.. బలహీనమైన ఖూ ఆర్థిక డేటా సురక్షితమైన స్వర్గధామ డిమాండ్‌ను పెంచడంతో మునుపటి సెషన్ నష్టాల నుండి తిరిగి పుంజుకుని, వెండి 1 శాతం కంటే ఎక్కువ పెరిగి 82 డాలర్ల దగ్గర ట్రేడవుతుందని అన్నారు. డిసెంబర్ రిటైల్ అమ్మకాలు ఊహించని విధంగా వృద్ధిని చూపించలేదు, ఇది వినియోగదారుల వ్యయంపై పెరుగుతున్న ఒత్తిడిని నొక్కి చెబుతోంది. మార్కెట్లు ప్రస్తుతం సంవత్సరాంతానికి ఫెడరల్ రిజర్వ్ రేటు కోతలలో దాదాపు 60 బేసిస్ పాయింట్లను పరిగణనలోకి తీసుకుంటున్నాయి. అదే సమయంలో విధాన అనిశ్చితి కారణంగా పెట్టుబడిదారులు డాలర్ విలువ కలిగిన ఆస్తుల నుండి దూరంగా ఉంటున్నారు. ఇటీవలి పదునైన ర్యాలీలు, అమ్మకాలు అస్థిరత ఆందోళనలను పెంచాయని నిపుణుడు చెప్పారు. వెండి భవిష్యత్తుపై కెడియా మాట్లాడుతూ.. వెండి ధరలు 80.80 డాలర్ల కంటే ఎక్కువగా ఉండటం పెరుగుదల జోరును సూచిస్తుందని అన్నారు. ఈ లోహం ఈ స్థాయి కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ, ఇది ప్రారంభంలో 83.50 డాలర్లని పరీక్షించే అవకాశం ఉంది, ఆ తర్వాత 85.20 డాలర్ల వద్ద నిరోధం ఉంటుంది.

## ఉచితంగా రూ.5 లక్షల ఆరోగ్య బీమా.. మీరు అప్లై చేసారా

**సీనియర్ సిటిజన్లు, పేద కుటుంబాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ముఖ్యమైన ఆరోగ్య పథకం ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన**




సీనియర్ సిటిజన్లు, పేద కుటుంబాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ముఖ్యమైన ఆరోగ్య పథకం ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన ఆరోగ్య యోజన (పీఎం-జేఏవై). ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యం ఆర్థికంగా బలహీన వర్గాల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం. చాలా పేద కుటుంబాలు, వయోవృద్ధులు, పెద్ద జబ్బులు వచ్చినప్పుడు ఆసుపత్రి ఖర్చులు భరించలేక అప్పుల్లో పడిపోతుంటాయి. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రతి సంవత్సరం ఒక కుటుంబానికి రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యం లభిస్తుంది. ఈ సౌకర్యం ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ఎంపిక చేసిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా అందుబాటులో ఉంటుంది. ఈ పథకం ముఖ్యంగా పేద కుటుంబాలు, అసంఘటిత రంగ కార్మికులు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బలహీన వర్గాలు, సీనియర్ సిటిజన్లకు ఎంతో ఉపయోగపడుతోంది. ఆసుపత్రిలో అడ్మిట్ అవాల్సిన చికిత్సలు, శస్త్రచికిత్సలు, పరీక్షలు, మందులు, ×జఖ సేవలు వంటి అనేక ట్రీట్మెంట్స్ ఈ పథకం కింద కవర్ అవుతాయి. రోగి ఆసుపత్రిలో చేరినప్పటి నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకు అయ్యే ఖర్చులు ఈ పథకం ద్వారా చెల్లించబడతాయి. దీనికి కుటుంబానికి ప్రత్యేకమైన గోల్డెన్ కార్డ్ లేదా ఆయుష్మాన్ కార్డ్ ఇస్తారు. ఈ కార్డ్ చూపిస్తే దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో క్యాష్‌లెస్ చికిత్స పొందవచ్చు. అంటే ముందుగా డబ్బు చెల్లించాల్సిన అవసరం ఉండదు. సీనియర్ సిటిజన్లకు ఈ పథకం మరింత ఉపయోగకరంగా మారింది. వృద్ధులకు సాధారణంగా గుండె, కిడ్నీ, మధుమేహం, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ చికిత్సలకు భారీ ఖర్చు అవుతుంది. అలాంటి సమయంలో ఆయుష్మాన్ భారత్ పథకం ఒక పెద్ద ఆర్థిక భరోసా ఇస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ పథకం గురించి అవగాహన పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తోంది.

## మిమ్మల్ని ఎవరైనా ఇష్టపడుతున్నారా..
## ఇలా తెలుసుకోవచ్చు సింపుల్‌గా..!

**ఎవరైనా మిమ్మల్ని ఎక్కువగా ఇష్టపడుతుంటే లేదా రహస్యంగా ప్రేమిస్తుంటే వారు మీతో చెప్పకపోయినప్పటికీ.. కొన్ని సైకలాజికల్ సంకేతాల ఆధారంగా గుర్తించవచ్చు అంటారు నిపుణులు.**



ఏడాది మొత్తంలో ఫిబ్రవరి నెలకో స్పెషాలిటీ ఉంది. అదే.. వాలెంటైన్స్ వీక్. ముఖ్యంగా యువత తమకు ఇష్టమైన వ్యక్తులకు లవ్ ప్రపోజ్ చేయడానికి, అప్పటికే ప్రేమలో ఉన్నవారు హ్యాపీగా సెలబ్రేట్ చేసుకోవడానికి ఈ సందర్భాన్ని ఒక అవకాశంగా భావిస్తారు. ఇక ఫిబ్రవరి 14 వాలెంటైన్స్ డేను ప్రత్యేకంగా పరిగణిస్తారు చాలామంది. మొత్తానికి ప్రేమ, ఆకర్షణల చుట్టూ తిరిగే ప్రేమికుల దినోత్సవం నేపథ్యంలో ఒక వ్యక్తి మరొక వ్యక్తిని ఇష్టపడుతున్నారని తెలిపే సంకేతాలేవి? నిపుణులు ఏం చెబుతున్నారో చూద్దాం. ఎవరైనా మిమ్మల్ని ఎక్కువగా ఇష్టపడుతుంటే లేదా రహస్యంగా ప్రేమిస్తుంటే వారు మీతో చెప్పకపోయినప్పటికీ.. కొన్ని సైకలాజికల్ సంకేతాల ఆధారంగా గుర్తించవచ్చు అంటారు నిపుణులు. అయితే కచ్చితంగా ఇవి మాత్రమే ప్రేమ సంకేతాలు అని చెప్పడానికి బలమైన శాస్త్రీయ ఆధారాలైతే లేవు. కానీ మానసిక నిపుణుల ప్రకారం కొన్ని హవ భావాలను, ప్రవర్తను బట్టి ఎదుటి వ్యక్తి మిమ్మల్ని ఇష్టపడుతున్నారో లేదో అర్థం చేసుకోవచ్చు.

కళ్లల్లో కనిపిస్తుంది!

ఒక వ్యక్తి మిమ్మల్ని బాగా ఇష్టపడుతుంటే లేదా మీ పట్ల అట్రాక్ట్ అయితే గనుక ఆ వ్యక్తిలో కొన్ని సంకేతాలు కనిపిస్తాయని నిపుణులు చెప్తున్నారు. ముఖ్యంగా మీతో మాట్లాడుతున్నప్పుడు ఆమె లేదా అతని కళు సహజంగానే వ్యాకోచిస్తాయి. వాస్తవానికి ఇది నాడీ వ్యవస్థ ద్వారా నియంత్రించబడే అసంకల్పిత ప్రతిస్పందన. అత్యంత ఆసక్తి, ఉద్రేకానికి సంకేతం. కాబట్టి.. ఎవరైనా మీతో మాట్లాడుతున్నప్పుడు అసంకల్పితంగా కళ్లను ఎక్కవసార్లు కదపడం, పెద్దవిగా చేసి మీ వైపు చూడటం, కనురెప్పలు తరచుగా కొట్టుకోవడం వంటి సంకేతాలు కనిపిస్తే వారు మీ పట్ల ఆసక్తితో ఉన్నట్లు అర్థం చేసుకోవచ్చు.

మిమ్మల్ని ఫాలో అవుతారు

అనుకరించడం లేదా మిర్రరింగ్ అనేది మిమ్మల్ని ఇష్టపడే వ్యక్తిలో కనిపించే మరో లక్షణం. ఒక విధంగా ఇష్టమైన వ్యక్తులపట్ల చూపించే సబ్ కాన్సియస్ వే. మీ పట్ల ఆసక్తి కలిగిన వ్యక్తి బాడీ లాంగ్వేజ్, ముఖ కవళికలు లేదా మాటతీరు లేదా పలు ఇతర విషయాల్లో మిమ్మల్ని అనుకరించడానికి ప్రయత్నిస్తారు. కాబట్టి ఒక వ్యక్తి తరచూ మీ వ్యవహారశైలిని కాపీ చేస్తున్నట్లు అనిపిస్తుందో లేదో గమనించండి. ఎందుకంటే వారు మీపట్ల ఆకర్షితులయ్యారనడానికి ఇదొక సంకేతం కావచ్చు.

జుట్టును సవరించుకోవడం..

మిమ్మల్ని ఇష్టపడే వ్యక్తి మీ దగ్గరగా ఉన్నప్పుడు, ఆ వ్యక్తి మీకు బెస్ట్ లుకింగ్‌లో కనిపించాలని ఆరాటపడతారు. మీరు గమనించినప్పుడల్లా అనుకోకుండా తమ క్లాతింగ్‌ను సరిచేసుకోవడం, జుట్టును సరిచేయడం వంటివి చేస్తారు. అంతేకాకుండా మీకు మరింత ఆకర్షణీయంగా కనిపించేలా వివిధ భంగిమల్లో నుల్చోవడం, కూర్చోవడం, మీరు దగ్గరగా ఉన్నప్పుడు సాధారణం కంటే ఎక్కువసార్లు తమను తాము చూసుకోవడం చేస్తుంటారు. ఇదంతా మిమ్మల్ని ఆకట్టుకోవడంలో ఒక భాగం.

ఫిజికల్ టచ్ కోసం ఆరాటం..

ఒకరిపట్ల ఒకరు ఆకర్షితులయ్యే వ్యక్తులు తరచుగా యాదృచ్ఛిక ఫిజికల్ కాంటాక్ట్స్‌ను ప్రదర్శించే ప్రయత్నం చేస్తారు. మీకు ఏదైనా వస్తువు ఇవ్వాలనుకున్నప్పుడు మీ చేతిని కావాలని తాకడం, మరీ దగ్గరగా వచ్చి మాట్లాడటం వంటివి చేస్తుంటారు. అసాధారణంకంటే ఎక్కువగా మిమ్మల్ని తాకడానికి ట్రై చేస్తుంటారు. అయితే కొన్నిసార్లు టచింగ్ అనేది ఇష్టపడకపోయినా సహజంగా ఉండవచ్చు. కాబట్టి ప్రతి టచింగ్ ప్రేమ, ఆకర్షణ అనుకోవాల్సిన అవసరం లేదు. ఇక్కడ సందర్భం, సాంస్కృతిక నిబంధనలను కూడా పరిగణనలోకి తీసుకోవడం చాలా ముఖ్యం.

ఎక్కువ శ్రద్ధ, ఎక్కువ ఆసక్తి

మిమ్మల్ని ఇష్టపడే వ్యక్తి ఇతరుల కంటే కూడా మీ పట్ల ఎక్కువ శ్రద్ధ చూపుతారు. మీరు చెప్పే విషయాలను ఆసక్తిగా వినడం, గుర్తుంచుకోవడం చేస్తుంటారు. ఏదైనా చెప్పినప్పుడు మరింత ఆసక్తిగా ప్రశ్నలు అడుగుతుంటారు. ఎందుకంటే వారు మిమ్మల్ని బాగా తెలుసుకోవాలనే ఆసక్తిని కలిగి ఉంటారు. అలాగే మిమ్మలి ఇష్టపడే వ్యక్తి మీతో ఎక్కువసేపు ఉండాలని ట్రై చేస్తుంటారు. మీతో సమయం గడపడానికి సాకులు వెతుకుతుంటారు. బ్రీఫ్ ఇంటరాక్షన్ కోసం కూడా గంటలకొద్దీ కేటాయిస్తారు. అలాగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు తమతో రావాలని కోరుతుంటారు.

మాటల్లో తడబాటు..

ఒక వ్యక్తి మిమ్మల్ని సాధారణంకంటే ఎక్కువగా ఇష్టపడుతున్నట్లయితే లేదా ప్రేమిస్తున్నట్లయితే ఆ విషయం మీతో ఎప్పుడూ చెప్పి ఉండరు. ఇలాంటివారు మీతో మాట్లాడుతున్నప్పుడు కుదురుగా ఉండలేరు. పైగా మీతో మాట్లాడే సందర్భంలో వారి మాటలు తడబడుతుంటాయి. ఏదో ఆందోళన కనిపించవచ్చు. గొంతు తడి ఆరినట్లు అనిపించవచ్చు. దీనిని బట్టి ఆ వ్యక్తి మిమ్మల్ని ప్రత్యేకంగా భావిస్తున్నారని అర్థం చేసుకోవచ్చు. అలాగని ఇలాంటి సందర్భాలన్నీ ప్రేమ సంకేతాలే కాకపోవచ్చు. కొందరిలో బిడియం, ఆందోళన కూడా ఇందుకు కారణం అవుతుంటాయి.

ఫీట్ డైరెక్షన్, ఐ కాంటాక్ట్

ఒక వ్యక్తి బాడీ లాంగ్వేజ్ కూడా వారి గురించి చాలా చెబుతుంది. కాబట్టి మీరు ఒక వ్యక్తితో మాట్లాడుతున్నప్పుడు వారి పాదాల డైరెక్షన్‌పై శ్రద్ధ వహించండి. వారి పాదాలు ఎక్కువగా మీ వైపు చూపడం, నడుస్తున్నప్పుడు, వివిధ సందర్భాలను బట్టి వారి పాదాలు మీ పాదాలకు టచ్ అయ్యేలా చేయడం వంటివి చేస్తుంటే మీ పట్ల ఆసక్తి కలిగి ఉన్నారనడానికి అర్థం. అలాగే ఒక వ్యక్తి సాధారణంకంటే ఎక్కువగా మీవైపే చూడటం, మిమ్మల్నే అబ్జర్వ్ చేయడం, మీ కళ్లవైపు గమనిస్తూ మాట్లాడటం కూడా ఆసక్తి కలిగి ఉన్నారనడానికి సంకేతం.

## టీ20 ప్రపంచ కప్..కష్టాల్లో భారత్, సంజూకు మాత్రం పండగే !

**అభిషేక్ శర్మ అనారోగ్యమే. అమెరికాతో మ్యాచ్ పూర్తయిన తర్వాత అభిషేక్ శర్మ చాలా డల్ గా కనిపిస్తున్నాడు. అతనికి వైరల్ ఫీవర్ సోకింది. దానికి తోడు కడుపునొప్పి కూడా వేధిస్తోందట.**





టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ నేపథ్యంలో భారత జట్టు పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. ఇండియాను గాయాల బెడద పట్టిపీడిస్తోంది. ఈ టోర్నమెంట్ ప్రారంభమైన నుంచి జ్వరాలు లేదా గాయాలు భారత జట్టును వేధిస్తున్నాయి. టీ20 వరల్డ్ కప్ సందర్భంగా మొదటి మ్యాచ్ కు బుమ్రా దూరమైన సంగతి తెలిసిందే. అతనికి మ్యాచ్ కంటే ముందు వైరల్ ఫీవర్ సోకిందట. ఇక ఇప్పుడు అభిషేక్ శర్మకు కూడా ఇదే పరిస్థితి నెలకొంది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా జట్టుతో మ్యాచ్ పూర్తయిన తర్వాత అభిషేక్ శర్మకు జ్వరం విపరీతంగా వచ్చినట్లు చెబుతున్నారు. దీంతో ఇండియా ఆడబోయే రెండో మ్యాచ్ కు అభిషేక్ శర్మ దూరం కాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

సంజు శాంసన్ కు బంపర్ ఆఫర్

టీ20 వరల్డ్ కప్ 2026 టోర్నమెంట్ లో భారత జట్టు తన తర్వాతి మ్యాచ్ నమీబియాతో ఆడనుంది. ఈ మ్యాచ్ ఢిల్లీలో ఫిబ్రవరి 12వ తేదీన జరుగుతుంది. ఇలాంటి నేపథ్యంలో సంజు శాంసన్ కు బంపర్ ఆఫర్ తగిలినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. దీనికి కారణం అభిషేక్ శర్మ అనారోగ్యమే. అమెరికాతో మ్యాచ్ పూర్తయిన తర్వాత అభిషేక్ శర్మ చాలా డల్ గా కనిపిస్తున్నాడు. అతనికి వైరల్ ఫీవర్ సోకింది. దానికి తోడు కడుపునొప్పి కూడా వేధిస్తోందట. ఈ తరుణంలో ఇండియా ఆడబోయే రెండవ వరల్డ్ కప్ మ్యాచ్ కు అభిషేక్ శర్మ దూరమవుతాడని అంటున్నారు. ఇదే జరిగితే, ఓపెనర్ అభిషేక్ శర్మ స్థానంలో సంజు శాంసన్ కు ఛాన్స్ వస్తుందని అంటున్నారు. ఇప్పటికే సంజు కు ఓపెనర్ గా చేసిన అనుభవం ఉంది. న్యూజిలాండ్ తో జరిగిన ఐదు టీ20 మ్యాచ్ లలో విఫలమైనప్పటికీ, సంజు శాంసన్ కు అవకాశం వస్తుందని అంటున్నారు. ఇదే జరిగితే వికెట్ కీపర్ గానే కాకుండా ఓపెనర్ గా సంజు బరిలోకి దిగుతాడు. అంటే అభిషేక్ శర్మ అనారోగ్యం, సంజు శాంసన్ కు కలిసివచ్చే ఛాన్సులు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

రెండో మ్యాచ్ కు సిద్ధమైన భారత జట్టు

వరల్డ్ కప్ ఎలాగైనా గెలవాలన్న కసితో ఇండియా ముందుకు వెళ్తోంది. గాయాలు వేధించినప్పటికీ కూడా మిగిలిన ప్లేయర్లతో టైటిల్ కొట్టాలన్న కసి కనిపిస్తోంది. ఈ తరుణంలో ఇండియా తన రెండవ మ్యాచ్ నమీబియాతో ఆడనున్న సంగతి తెలిసిందే. ఈ రెండు జట్ల మధ్య ఢిల్లీలోని అరుణ్ జెట్లీ వేదికగా ఫైట్ జరగనుంది. అయితే ఇప్పటికే అమెరికా జట్టుపై విజయం సాధించిన భారత జట్టు, నమీబియాను చిత్తు చేయాలని ప్లాన్ చేస్తోంది. ఈ నమీబియాతో విజయం సాధిస్తే పాకిస్తాన్ జట్టుతో మరో మ్యాచ్ ఆడనుంది భారత జట్టు. నమీబియా తో మ్యాచ్ కోసం మొన్ననే ఢిల్లీకి వచ్చింది భారత జట్టు. ఈ సందర్భంగా భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్పెషల్ ట్రీట్ కూడా ఇచ్చాడు. భారత ప్లేయర్లు అందరికీ విందు ఇచ్చి సర్ప్రైజ్ చేశాడు గంభీర్.

## ఆసుపత్రిలో అభిషేక్ శర్మ- నమీబియాతో జరిగే టీ20 మ్యాచ్‌లో ఆడటం డౌటే!

**కడుపులో ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో చేరిన క్రికెటర్ అభిషేక్ శర్మ - దిల్లీలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో రెండు రోజులుగా చికిత్స - గురువారం నమీబియాతో జరిగే టీ20 మ్యాచ్‌లో ఆడటంపై సందిగ్ధత**



టీ20 ప్రపంచ కప్‌లో భారత జట్టుకు ఊహించని షాక్ తగిలింది. జట్టులో డాషింగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చేరడం ఆందోళన కలిగిస్తోంది. కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా ఆయన దిల్లీలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. గురువారం దిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో నమీబియాతో జరిగే కీలక మ్యాచ్‌కు అభిషేక్ దూరమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గత రెండు రోజులుగా వైద్యుల పర్యవేక్షణలో ఉన్న ఆయనకు పలు పరీక్షలు నిర్వహిస్తున్నారని వర్గాలు వెల్లడించాయి. ఈ రోజే డిశ్చార్జ్ అవుతారా లేదా అన్నదానిపై ఇంకా స్పష్టత రాలేదు. అయితే నమీబియాతో మ్యాచ్‌లో ఆడటంపై సందిగ్ధత నెలకొంది.

ఆశాభావం వ్యక్తం చేస్తున్న బీసీసీఐ

ఇటీవల ఫిబ్రవరి 7న ఖూూతో జరిగిన మ్యాచ్‌లో కూడా అభిషేక్ పూర్తిస్థాయిలో పాల్గొనలేదు. రెండో ఇన్నింగ్స్‌లో మైదానంలోకి దిగకపోవడం గమనార్హం. సోమవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో భారత అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్‌చేట్ మాట్లాడుతూ జట్టుపై తుది నిర్ణయం మ్యాచ్‌కు ముందు తీసుకుంటామని తెలిపారు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి 15న కొలంబోలో పాకిస్థాన్‌తో జరిగే అత్యంత కీలక మ్యాచ్‌కు అభిషేక్ తిరిగి అందుబాటులోకి వస్తారని జట్టు యాజమాన్యం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ నివాసంలో జరిగిన విందుకు హాజరైన ఆయన ఆరోగ్యం మెరుగుపడుతుందనే సంకేతాలే ఉన్నాయని తెలుస్తోంది. అభిషేక్ ఆడలేని పరిస్థితి వస్తే, ఆయన స్థానంలో సంజు శాంసన్ జట్టులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి.

శాంసన్‌కు మరో అవకాశం దక్కుతుందా

భారత టీ20 జట్టులో చోటు కోసం పోటీ రోజురోజుకు పెరుగుతోంది. శుభ్‌మాన్ గిల్‌ను టీ20ల నుంచి తప్పించిన తర్వాత 31 ఏళ్ల సంజు శాంసన్‌కు న్యూజిలాండ్ సిరీస్‌లో ప్లేయింగ్ ఎలెవన్‌లో రెగ్యులర్ అవకాశం దక్కింది. అభిషేక్ శర్మతో కలిసి అతను ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. అయితే, ఈ సిరీస్‌లో శాంసన్ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఐదు మ్యాచ్‌ల్లో కేవలం 46 పరుగులే చేయగలిగాడు. అతని సగటు 9.20 కాగా, స్ట్రైక్‌రేట్ 135.29 మాత్రమే. పేలవ ప్రదర్శన కారణంగా తుదిజట్టులో తన స్థానాన్ని కోల్పోయాడు. తద్వారా అభిషేక్ శర్మఇషాన్ కిషన్‌లతో కొత్త ఓపెనింగ్ జతను భారత జట్టు ప్రయోగించింది. తిలక్ వర్మను నం.3 స్థానంలోకి తీసుకువచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లో శాంసన్ భవిష్యత్తుపై సందేహాలు నెలకొన్నాయి. అయితే తాజా పరిణామాలు అతనికి మరో అవకాశం కల్పించేలా కనిపిస్తున్నాయి. నమీబియాతో జరగనున్న మ్యాచ్‌కు అభిషేక్ శర్మ దూరమైతే, టాప్ ఆర్డర్‌లో ఖాళీ ఏర్పడే అవకాశం ఉంది. ఆ స్థానానికి శాంసన్ మళ్లీ ఎంపికయ్యే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. గణాంకాల పరంగా చూస్తే, శాంసన్ ఇప్పటివరకు 23 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు, ఒక అర్ధ సెంచరీతో కలిపి మొత్తం 605 పరుగులు చేశాడు. ముఖ్యంగా ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన సందర్భాల్లో అతను దూకుడైన ఆటతో మెప్పించాడు. మరి ఈ అవకాశాన్ని శాంసన్ సద్వినియోగం చేసుకుని జట్టులో తన స్థానం స్థిరపరచుకుంటాడా? లేక యువ ఆటగాళ్ల పోటీలో మళ్లీ వెనుకబడతాడా అనేది చూడాలి.

### అభిషేక్ శర్మ ఆట విషయానికి వస్తే

పొట్టి ఫార్మాట్‌లో అభిషేక్ శర్మ అద్భుత ఫామ్‌లో కొనసాగుతున్నాడు. ఇప్పటివరకు 39 టీ20 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడిన ఆయన రెండు సెంచరీలు, ఎనిమిది హాఫ్ సెంచరీలతో కలిపి 1297 పరుగులు సాధించాడు. టీ20 ఫార్మాట్‌లో నంబర్ వన్

## వనితలు జర భద్రం.. డయాబెటిస్ పై తాజా పరిశోధనలో షాకింగ్ ఫ్యాక్ట్స్

**మధుమేహం వల్ల కలిగే దుష్ప్రభావాలు స్త్రీ, పురుషుల్లో వేర్వేరుగా ఉంటాయని తాజా పరిశోధనలో వెల్లడైంది. మగవారితో పోల్చుకుంటే మహిళల్లో ఈ దుష్పరిణామాలు కాస్త ఎక్కువగా ఉంటాయని తేలింది.**



మధుమేహం వల్ల కలిగే దుష్ప్రభావాలు స్త్రీ, పురుషుల్లో వేర్వేరుగా ఉంటాయని తాజా పరిశోధనలో వెల్లడైంది. మగవారితో పోల్చుకుంటే మహిళల్లో ఈ దుష్పరిణామాలు కాస్త ఎక్కువగా ఉంటాయని తేలింది. మధుమేహ దుష్ప్రభావాలపై దక్షిణ భారతదేశంలో చెన్నయ్ అర్బన్ రూరల్ ఎపిడెమియోలాజికల్ (క్యూర్స్-159) పేరిట స్టడీ నిర్వహించారు. 200103 నుంచి 201214 మధ్య మొత్తం 1,053 మంది (453 పురుషులు, 600 మహిళలు) ఆరోగ్య స్థితిగతులను పన్నెండేళ్ల పాటు అధ్యయనం చేశారు. మధుమేహం కలిగిన వారిలో కంటి సమస్యలు, నరాల బలహీనత, కిడ్నీ వ్యాధులు, గుండె జబ్బులు, కాళ్లలో రక్తప్రసరణ లోపాల వంటి సమస్యలను గుర్తించారు. డయాబెటిక్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలు పురుషులతో కంటే స్త్రీలలో కాస్త ఎక్కువగా ఉన్నట్టు నిర్ధారించారు. ఆ వివరాలను ఇండియన్ జర్నల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ ప్రచురించింది.

### వేర్వేరుగా దుష్ప్రభావాలు

మహిళల్లో కిడ్నీ సంబంధిత సమస్యలు 36.1 శాతం నమోదు కాగా, ఇది పురుషుల్లో 31.4 శాతమే. ఇక కాళ్లలో రక్తప్రసరణ తగ్గిపోయే పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ కూడా మహిళల్లో 35.4 శాతం ఉండగా.. ఇది పురుషుల్లో 23.9 శాతానికే పరిమితమైంది. డయాబెటిక్ పెరిఫెరల్ న్యూరోపతి విషయంలో మాత్రం లింగభేదం కనిపించలేదు. పురుషులు (63శాతం), మహిళలు (63శాతం) సమాన స్థాయిలో ఈ సమస్యను ఎదుర్కొంటున్నట్లు వెల్లడైంది. ఇది భవిష్యత్‌లో కాలి గాయాలు, కాళ్ల తొలగింపు వరకు దారితీసే ప్రమాదం ఉండటంతో వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, మధుమేహం కారణంగా వచ్చే కంటి సమస్యలు (డయాబెటిక్ రెటినోపతి) మహిళల్లో 27.3 శాతం ఉండగా.. పురుషుల్లో 37 శాతం ఉన్నది. గుండె సంబంధిత సమస్యలు (కొరోనరీ ఆర్టరీ డిసీజ్) సైతం మహిళల కంటే పురుషుల్లో (36.2 శాతం) ఎక్కువగా ఉన్నది.

వైద్య నిపుణులు సూచనలివే..

సాధారణంగా మహిళలకు ఉండే హార్మోన్ల రక్షణ వల్ల గుండె జబ్బుల ముప్పు పురుషుల కంటే తక్కువగా ఉంటుంది. కిడ్నీ సంబంధిత వ్యాధుల విషయంలో మాత్రం ముప్పు స్వల్పంగా (36.1 శాతం) ఎక్కువగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులు కేవలం రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవడమే కాకుండా.. వారి లింగ భేదాన్ని బట్టి వచ్చే ప్రత్యేక ఆరోగ్య సమస్యల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ విశ్వనాథన్ మోహన్ బృందం సూచించింది. రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం ద్వారా ఈ దీర్ఘకాలిక సమస్యలను నివారించవచ్చని పేర్కొంది. మధుమేహ చికిత్స అందరికీ ఒకేలా కాకుండా.. జెండర్ వారీగా ప్రమాదాలను గుర్తించి స్క్రీనింగ్, ప్రత్యేక చికిత్సలు అందించాలని పరిశోధకులు సూచించారు. కిడ్నీ, కాళ్ల నరాల సమస్యలపై మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలని, కంటి, గుండె ఆరోగ్యంపై పురుషులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని వైద్యనిపుణులు చెబుతున్నారు.

## 14 న సేవాగఢ్ లో నా పుస్తకం “గోర్ (బంజారా) లిపి” పుస్తకం ఆవిష్కరణ

### డా. ఎన్. రాజేంద్ర నాయక్



పత్తికొండ/తుగ్గలి : అనంతపురం జిల్లా, గుత్తి సమీపంలో ఉండే బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ ఆలయంలో సేవాగడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన నా పుస్తకం “గోర్ (బంజారా) లిపి” పుస్తకం ను ఆవిష్కరణ చేస్తున్నట్లు వ్యవసాయ మరియు రైతుల కేంద్ర సంక్షేమ మంత్రిత్వ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. రాజేంద్ర నాయక్ (ఏ .ఆర్. ఎస్,) తెలిపారు. మండలంలోని గుండాల తండా లో తమ స్వగృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ మరియు రైతుల కేంద్ర సంక్షేమ మంత్రిత్వ శాఖ శాస్త్రవేత్త డాక్టర్ ఎన్. రాజేంద్ర నాయక్ (ఏ .ఆర్. ఎస్,) మాట్లాడుతూ తానే స్వయంగా నా పుస్తకం “గోర్ (బంజారా) లిపి” పుస్తకం ను రచించి, ముద్రించడం జరిగిందన్నారు. ఈ పుస్తకాన్ని ప్రముఖ రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల చేత సేవా గడ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ పుస్తకంలో గిరిజనుల భాష, జీవన విధానం తదితర వాటిపై రచించడం జరిగిందన్నారు.

## నూతన కమిషనర్ కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన శ్రేణులు



అనంతపురము : అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా భాధ్యతలు స్వీకరించిన ఎం. జస్వంత్ రావు ను జనసేన నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం జనసేన పార్టీ నగర అధ్యక్షులు పొదిలి బాబురావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు కమిషనర్ ని శాలువాతో ఘనంగా సత్కరించి, బొకే అందజేసి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పొదిలి బాబురావు మాట్లాడుతూ నగర అభివృద్ధి, పారిశుద్ధ్యం మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో మున్సిపల్ యంత్రాంగానికి జనసేన పార్టీ ఎల్లప్పుడూ సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి శ్రీ హుస్సేన్, నగర కార్యదర్శి శ్రీ శేషాద్రి మరియు నాయకులు పూల విజయ్ పాల్గొన్నారు.

## ఆత్మహత్య చేసుకున్న సచివాలయ ఉద్యోగులకు ఘన నివాళులు




గుత్తి : గుత్తి మున్సిపాలిటీ పరిధిలో పని ఒత్తిడి వల్ల ప్రాణాలు కోల్పోయిన స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఘనంగా నివాళులర్పించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పని ఒత్తిడి వల్ల ఆత్మహత్య చేసుకున్న సచివాలయ ఉద్యోగులకు గుత్తి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు నివాళులర్పించారు ముందుగా గాంధీ చౌక్ నుండి రాజీవ్ గాంధీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగి వినయ్ మాట్లాడుతూ పని ఒత్తిడి తట్టుకోలేక చాలామంది సచివాలయ ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని దీనిపైన గవర్నమెంట్ తగిన న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు.

## రాయలచెరువు పీహెచ్‌సీలో ల్యాబ్ తనిఖీ



యాడికి : అనంతపురం జిల్లా మలేరియా అధికారి డి. ఓబులు ఆదేశాల మేరకు రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్ తనిఖీ జరిగింది. డాక్టర్ దేవరాజన్, డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ల్యాబ్ రికార్డులను పరిశీలించి, ఏఎన్ఎంలు తీసిన రక్తపుతలను తప్పనిసరిగా పరీక్షించాలని సూచించారు. జ్వరంతో వచ్చే ప్రతి ఒక్కరికీ డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా పరీక్షలు చేయాలని తెలిపారు. గర్భవతులకు పరిశుభ్రత, ఫ్రైడే డ్రై డే, పోషకాహారం, కాన్పు సమయంలో 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గంగాదేవి, సాయి లత, మైనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రౌండ్‌నట్ పొలాన్ని సందర్శించిన శాస్త్రవేత్తలు



పామిడి : మండలంలోని పోగరూరు గ్రామానికి చెందిన రైతు రామకృష్ణ రెడ్డికి చెందిన వేరుశెనగ (గ్రౌండ్‌నట్) పొలాన్ని శాస్త్రవేత్తలు సందర్శించి పంట స్థితిని పరిశీలించారు. ఈ సందర్శనలో శాస్త్రవేత్తలు డా. అమృత్ పాల్, డా. రంధీర్ సింగ్,మరియు వీరశెట్టి పాల్గొని పొలంలో పంట పెరుగుదల, మొక్కల ఆరోగ్యం, పుష్పదశ మరియు దిగుబడి అవకాశాలను పరిశీలించారు. రైతు రామకృష్ణరెడ్డి అనుసరిస్తున్న సాగు పద్ధతులు, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ, మరియు వ్యాధి నివారణ చర్యల గురించి శాస్త్రవేత్తలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంటలో వచ్చే సమస్యలపై సూచనలు ఇచ్చి,ఇంకా అధిక దిగుబడి సాధించే మార్గాలను వివరించారు. ఈ విధంగా శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా పొలంలో పరిశీలన చేసి రైతులకు మార్గదర్శకంగా చేయడం వల్ల రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. శాస్త్రవేత్తలు మరియు రైతుల మధ్య ఈ సమన్వయం ఏర్పడి భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలను అందిస్తుందని అధికారులు తెలిపారు.

## మలసంద్రం పంచాయితీలో త్రాగునీటి పథకం నిలిచిపోయింది ఎంపీడీఓ నిర్లక్ష్యంపై సర్పంచ్ ఆందోళన




గోరంట్ల, : మలసంద్రం పంచాయితీలో త్రాగునీటి పథకం నిలిచిపోయిందని, గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయకుండా స్థానిక ఎంపీడీఓ నిర్లక్ష్యం వహిస్తున్నారని సర్పంచ్ సువర్ణ అశ్వర్థ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో గురువారం గ్రామస్తులతో కలిసి ఎంపీడీఓ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పంచాయతీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ పలు మార్గదర్శకాలు జారీ చేస్తున్నప్పటికీ, క్రింది స్థాయి అధికారులు వాటిని సమర్థంగా అమలు చేయడం లేదని వాపోయారు. త్రాగునీటి సమస్య కారణంగా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికే పూర్తి చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పంచాయితీ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలిపారు. ఇలాగే పరిస్థితి కొనసాగితే నేరుగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను కలిసి తమ గోడును వినిపిస్తామని సర్పంచ్ హెచ్చరించారు. ఈ దశలో ఎంపీడీఓకమలా బాయి స్పందించి, పాలనా పరమైన కారణాల వల్ల నిధుల విడుదలలో జాప్యం జరిగిందని, త్వరలోనే పెండింగ్ నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఎంపీడీఓ హామీతోసర్పంచ్ తో బాటు గ్రామస్తులు తమ ఆందోళనను విరమించారు.

## దద్దరిల్లిన వామపక్షాల సమ్మె, లేబర్ కోడ్స్ రద్దుకై ర్యాలీలు, నిరసనలతో మారు మ్రోగింది.



పామిడి( : మండల కేంద్రమైన పామిడి పట్టణంలో వామపక్ష పార్టీల సమ్మె, ర్యాలీలు,నిరసనలు బహిరంగ సభలతో దద్దరిల్లిపోయింది. సి.పి.ఐ,సిపిఎం పార్టీలు వేరువేరుగా తమ కార్యాలయాలనుండి పెద్ద ఎత్తున బిసిసి రోడ్డు, పట్టణ ప్రధాన పురవీధుల గుండా ర్యాలీలు, ర్యాలీల తోపాటు నిరసనలతో దేశవ్యాప్త సమ్మె పామిడి పట్టణం మారు మ్రోగినది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో హమాలి,ఆటో డ్రైవర్ల సంఘాలు వాల్మీకి సర్కిల్ నందు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు జిల్లా కార్యవర్గ సభ్యులు కే. రహీం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ఒత్తిడితో దేశవ్యాప్తంగా లేబర్ కోడ్లను అమల్లేకి తెచ్చి 29 కార్మిక చట్టాలను రద్దు చేసిందని, దీనివల్ల కార్మిక కర్షక రంగానికి తీరని ద్రోహం చేసిందని, ఉన్న హక్కులను తొలగించడమే లేబర్ కోడ్ సారాంశమని, చట్టాల్లో ఉన్న సారాన్ని పిండి వదిలేసిన పిప్పే లేబర్ కోడ్లని, మరింతగా దోచుకోవడానికే బిజెపి ఇలాంటి చట్టాలను తెచ్చిందని, ప్రధాని నరేంద్ర మోడీ పాలనపై విరుచుకుపడ్డారు.దేశంలో కేరళ రాష్ట్రమొక్కటే దీనిని వ్యతిరేకించిందని,ఏపి రాష్ట్ర ప్రభుత్వ పాలకులు ప్రధానికి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని విమర్శనాస్త్రాలు గుప్పించాడు. కార్మికులను బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విశాఖ ఉక్కు తోసహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, కనీస వేతనం 30,000 చెల్లించాలని, ఆటో, బిల్డింగ్, తోపుడు బండ్ల, గిగ్గ వర్కర్లు తదితర అసంఘటిత రంగ కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్రసక్తం చేయాలని, ఉపాధి హామీ పథకంలో మార్పులను రద్దుచేసి పట్టణ ప్రాంతాల్లోనూ ఉపాధి అమలు చేసి 200 రోజులు పని కల్పించాలని, సిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపరచాలని ఈపీఎఫ్ కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని పలు డిమాండ్ చేశారు. ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాడుతామని హెచ్చరించారు. అలాగే సిపిఎం పార్టీ అంబేద్కర్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుంతకల్ శ్రీనివాసులు మాట్లాడుతూ స్వలాభం కోసం కార్పొరేటర్ల తొత్తుగా దేశాన్ని దేశాన్ని నాశనం చేసే పథకాలు చట్టాలను అమలు పరచితే దేశంలోని పేద బడుగు బలహీన వర్గాల కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టు పార్టీలు కేంద్ర ప్రభుత్వం మెడలు ఉంచుతాయని, ఇష్టారాజ్యంగా పాలిస్తే చూస్తూ ఉండమని కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్త పరిచారు. అంగనవాడి,ఆశ,మధ్యాహ్నం భోజన పథకం, వివోఏ, ఆర్పీ తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రైతు పంటలకు గిట్టుబాటుధర కౌలు రైతులకు గుర్తింపుకార్డులు రుణాలుఇవ్వాలని, విద్యుత్ సవరణ,విత్తనాల సవరణ బిల్లును రద్దు చేయాలని, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్,టైంస్కేల్ తదితర ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. దోచుకోవడం, దాచుకోవడం,కార్పొరేటర్ల బానిసత్వం, మతతత్వం మానుకొని దేశం అభ్యున్నతకై పాటుపడాలని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.రహీం, ఎం నాగరాజు, ఇమామ్, కోదండరామిరెడ్డి, ఎర్రగుడి రాముడు, చౌడప్ప, సూర్యనారాయణ రెడ్డి, నాగయ్య, ఈశ్వర్ రెడ్డి,సారంభి, విశాలాక్షి,ఆటో రామంజి, నాగరాజు,శ్రీనివాసులు, రాజా,వలీ, సిద్ధ,మూర్తి ప్రజా సంఘాలు,తదితరులు పాల్గొనగా, అలాగే సిపిఎం పార్టీ తరఫున గుంతకల్లు శ్రీనివాసులు,అనిమిరెడ్డి, మల్లేష్,ముత్యాలు, చంద్రమోహన్ రెడ్డి, శివ, అంగనవాడి కార్యకర్తలు, ఆయాలు, ఆశ వర్కర్లు, రైతు సంఘం కార్మిక సంఘం సిఐటియు పంచాయతీ వర్కర్లు తదితరులు వందలాది మంది పాల్గొన్నారు.

## కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న నల్ల చట్టాలపై కదం తొక్కిన కార్మికులు




పుట్టపర్తి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కార్మికులు, ఉద్యోగస్తుల పట్ల అవలంబిస్తున్న నిరంకుశ వైకరిని ఎండ కడుతూ పుట్టపర్తి ఆర్టీసీ డిపో వద్ద నుంచి కార్మికులు కలిసికట్టుగా వచ్చి గణేష్ కూడలిలో కదం తొక్కారు. గురువారం లేబర్ కోడ్లు రద్దు చేయాలి, రైతుల పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని, వికషిత్ భారత్ రాంజీ పథకాన్ని రద్దు చేసి పాత పద్ధతిలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ దేశ వ్యాప్త సమ్మెలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు నిరసన తెలియజేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఎల్. నరసింహులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి. బ్రిటిష్ కాలంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం 4 లేబర్ కోడ్స్ గా మార్పు చేయడాన్ని అఖిలపక్ష కార్మిక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసల్లాగా మారతారని, ప్రస్తుతం అనుభవిస్తున్న హక్కులన్నీ కోల్పోతారన్నారు. సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు, జీతభత్యాలు అడిగే హక్కు, కనీస వేతనాలు పొందే హక్కు, ఉద్యోగ భద్రత వంటివి కోల్పోతారన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కూలీల కడుపు కొట్టడానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని వికసిత్ భారత్ రాంజీ పథకంగా మార్చిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కార్మికుల హక్కులను హరించి లేబర్ కోడ్లు తీసుకొచ్చాయని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలు ఆపకపోతే కార్మిక వర్గం మరింత ఉధృతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, యూనియన్ నాయకులు, సుజాత, రంగమ్మ, మణిమాల, షర్మిల, అనిత, మంగమ్మ, క్రిష్టమ్మ, ప్రభావతి, భారతి, సునీత, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు చిన్నకృష్టమ్మా, మంజుల, రాధ, అనూష, శ్రావణి, స్రవంతి, లక్ష్మీనరసమ్మ, జ్యోతి,సునీత. భాగ్యమ్మ. మున్సిపల్ నాయకులు నాగార్జున, రామయ్య, గోవింద్, పెద్దన్న, నరసింహులు, సోడా వెంకటేష్, రాజు, నారాయణ, నరసింహులు, ఇంజినీరింగ్ యూనియన్ నాయకులు రమేష్ రమణ, నాగేంద్ర, పుడా, యూనియన్ నాయకులు పోతలయ్య, నాగరాజు, నాగభూషణ, ఎన్జీవో యూనియన్ నాయకులు రామమోహన్, దేవేంద్ర,కాంగ్రెస్, నాయకులు లక్ష్మీనారాయణ, పోతురాజు, పుట్ల గంగాధర్, పీ యస్ ఈ యస్ యూనియన్ నాయకులు ఆంజనేయులు, ఆదినారాయణ, రవి, సీఐ టీ యూ జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ, సీఐటీయు జిల్లా కార్యదర్శులు పైపల్లి గంగాధర్, అంకె ముత్యాలు, రైతు సంఘం నాయకులు బ్యాల్ల అంజి, కళాకారుల సంఘం నాయకులు నాగరాజు, విద్యార్థి సంఘం యూనియన్ నాయకులు పవన్, వ్య కా స, యూనియన్ నాయకులు, రమాదేవి, హేమలత ఐద్వాసంఘం జిల్లా కార్యదర్శి శ్రావణి, శబానా, తదితరులు పాలుగోన్నారు. సిఐటియు, అంగన్వాడి, ఆశ, గృహ నిర్మాణ, చేనేత, రైతు, వ్యవసాయ, ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ లను ఉపసంహరించుకోవాలని భారీ ర్యాలీ

### గుంతకల్లు సార్వత్రిక సమ్మె విజయవంతం






గుంతకల్లు : గుంతకల్లు పట్టణంలో జాతీయ కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెను విజయవంతం చెయ్యమని ఇచ్చిన పిలుపుమేరకు ఐఎఫ్టియు, ఏఐటీయూసీ , వైయస్సార్ సిపి ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న భగత్ సింగ్ సర్కిల్ నుండి మెయిన్ రోడ్డు మీదగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ భారీ ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్ వరకు కొనసాగి అక్కడ మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిరసనను తెలుపుతూ మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి సురేష్, ఐఎఫ్టియు కార్యదర్శి రామ్ దాస్ వహించినారు. ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్, రఘునాథ్ రెడ్డి, సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, మహేష్, ఈశ్వరయ్య, వైఎస్ఆర్సిపి ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి డ్యామ్ వలి, బాబురావు, యువజన సంఘం నాయకుడు బాషీద్, తదితరులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తన 12 సంవత్సరాల పరిపాలనలో కార్మిక హక్కులు సౌకర్యాల మీద ఉక్కు పాదాన్ని మోపి కార్మికులు 150 సంవత్సరాలు క్రితం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుపరిచి, కార్పొరేట్ కంపెనీలకు పెట్టుబడిదారులకు బహుళజాతి కంపెనీలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకొని రావడంతో కార్మికుల హక్కులు నిర్వీర్యం కావడం జరుగుతున్నది . వీటిని వ్యతిరేకిస్తూ గత ఆరు సంవత్సరాలుగా కార్మికులు వివిధ పోరాట రూపాలు సమ్మెలు చేయడం జరుగుతున్నది. మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లలో కార్మికులు యూనియన్ పెట్టుకుంటే హక్కు యాజమాన్యాల దయ దక్షిణ్యాల మీద ఆధారపడి ఉండడం, పాత చట్టాలలో పది మంది పనిచేసే కార్మికులు ఉంటే ఈఎస్ఐ , 20 మంది కార్మికులు ఉంటే పిఎఫ్ వచ్చే పరిస్థితి ఉన్నది. అయితే నేడు 50 మంది కార్మికుల ఉంటేనే పిఎఫ్ ఈఎస్ఐ వర్తించును , కార్మికుడు ఐదు సంవత్సరాలు సర్వీసు ఉంటే గ్రాడ్యుటి వచ్చే పరిస్థితి కానీ నేడు సంవత్సరం సర్వీసు ఉన్న గ్రాడ్యుటి కానీ హక్కుగా లేదు, ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుపరిచి, 12 గంటల పని విధానాన్ని తీసుకురావడం జరుగుతున్నది . కార్మికులకు ఉపాధి, హక్కులకు, సౌకర్యాలకు ఇబ్బందులు వస్తే యాజమాన్యాల మీద లేబర్ కోర్టులు సివిల్ కోర్టులను ఆశ్రయించేవారు , కానీ నేడు ప్రాంతీయ,జాతీయ ట్రిబ్యునల్ లను మాత్రమే కార్మికులు ఆశ్రయించాలి. కార్మికులు తమ సమస్యల కోసం సెక్షన్ 22 ప్రకారం 14 రోజుల ముందు సమ్మె నోటీసు ఇచ్చే హక్కు ఉన్నది.సెక్షన్ 23 ప్రకారం కార్మికులు సమ్మె నోటీసు లేకుండా కూడా సమ్మెను చేయవచ్చును ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు యాజమాన్యాల మీద ఆధారపడే సమ్మెలు చేయాలి, పాఠశాలలు, కళాశాలలు, సామాజిక సేవ, ధార్మిక సంస్థలలో పనిచేసే కార్మికులకు కార్మిక చట్టాలు వర్తిస్తాయి, కానీ నేడు లేబర్ కోడ్ల వలన కార్మిక చట్టాలు వర్తించవు హక్కులతోపాటు కనీస వేతనాలు ఉపాధి భద్రత లేకుండా పోతున్నది, 18 వేల రూపాయలు పొందుతున్న కార్మికులు సూపర్వైజర్లగా గుర్తింపు పొందుతారు. కానీ లేబర్ కోడ్ల వలన వారిని కార్మికులుగా గుర్తించరు మోడీ ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లు వలన కార్మికులకు ఎటువంటి ఉపయోగం లేకపోగా యాజమాన్యాల దగ్గర కార్మికులు బానిసలుగా ఉండే పరిస్థితి ఉన్నది. అందువల్లనే అన్ని కార్మిక సంఘాలు ముక్తకంఠముతో లేబర్ కోడ్లను వ్యతిరేకించడం జరుగుతున్నది. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను ఉపసంహరించుకొని గతంలో ఉన్న 44 కార్మిక చట్టాలను పునరుద్ధరించే విధంగా చర్యలు తీసుకోకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని హెచ్చరించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు జిలాన్ నారాయణ భాష పిడిఎస్యు నియోజకవర్గ కార్యదర్శి వినోద్ , భరత్, నవీన్, లోకేష్, వైఎస్ఆర్ టియూ పట్టణ అధ్యక్షుడు రెహమాన్, మహిళా నాయకురాలు సునీత , రాష్ట్ర సమితి సభ్యులు మురళీకృష్ణ, అధ్యక్షుడు రామాంజనేయులు దేవేంద్ర గౌస్ దాసరి శ్రీనివాసులు ఇందిరమ్మ అంజి సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

బి. సురేష్
జిల్లా ప్రధాన కార్యదర్శి
భారత కార్మిక సంఘాల సమాఖ్య

## జనసేనా నాయకులు పూల రమణ జన్మదిన వేడుకలు ఘనంగా



పామిడి : మెగాస్టార్ చిరంజీవి వీరాభిమానిగా జనసేన పార్టీ సీనియర్ నాయకుడిగా ఎన్నో సేవలు అందించినటువంటి గుంతకల్లు పట్టణానికి చెందిన పూల రమణ జన్మదినం సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర ప్రత్యేక పూజలు చేసి ప్రభుత్వ ఆసుపత్రి నందు పాలు బ్రెడ్ పంపిణీ చేసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు అనంతరం జనసేన పార్టీ నాయకుడు కత్రిమల సుబ్బు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి చిరంజీవి పార్టీ కుటుంబాన్ని వెంటనే ఉంటూ ఏమాత్రం పదవులు ఆశించకుండా పార్టీ కోసం పని చేస్తానని ఎవరు ఎన్ని విమర్శలు చేసినా కేవలం నాకు జనసేన పార్టీలో పని చేస్తూ ముందుకు పోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి పూలరమణా ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఎందుకంటే చాలామంది జనసేన పార్టీలో పదవులు రాక కార్యక్రమాలు వదిలేసి పక్క పార్టీలకు వెళ్లిపోయారు కానీ పూలరంలో మాత్రం ఎల్లప్పుడూ పార్టీ కోసం పని చేస్తూ ఉండటం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేశారు ఈ శ్రీ భోగేశ్వర కమిటీ మెంబర్ జనసేన పార్టీ నాయకుడు వడ్డే రాము,ప్రధాన కార్యదర్శి షేక్షావలి,జమీర్,ఖాజా,లక్ష్మణ్,ఆటో సిద్ధ,,రవి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు

## అసెంబ్లీలో విద్యారంగ సమస్యలు తీర్చాలని గళం విప్పిన ఎమ్మెల్యే



పుట్టపర్తి : అసెంబ్లీ సమావేశాల్లోపుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. గురువారం స్థానిక ప్రజల అవసరాలు, ముఖ్యంగా విద్యా రంగ అభివృద్ధిపై ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ప్రభుత్వం దృష్టిని ఆకర్షిస్తూ కీలక ప్రశ్నలు లేవనెత్తారు. ప్రాంతీయంగా విద్యా అవకాశాలను విస్తరించడం, ఆధునిక సాంకేతిక విద్యను అందుబాటులోకి తీసుకురావడం, అసంపూ ర్తిగా ఉన్న విద్యాసంస్థల నిర్మాణాలను పూర్తి చేయడం వంటి అంశాలను సభలో ప్రస్తావించారు. పుట్టపర్తి ప్రాంతంలో ఐటీ ఆధారిత విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా విద్యార్థులకు సాంకేతిక రంగంలో మెరుగైన అవకాశాలు కల్పించాలంటే ప్రాంతీయ స్థాయిలో ఉన్నత విద్యాసంస్థలు అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పుట్టపర్తిలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఐటీ రంగంలో నైపుణ్యాల పెంపు ద్వారా యువతకు ఉద్యోగ అవకా శాలు పెరుగుతాయని వివరించారు. రాయలసీమ ప్రాంతానికి ఐటీ విద్యా వసతులు విస్తరించడం ద్వారా ప్రాంతీయ అసమాన తలు తగ్గుతాయని ఆమె అభిప్రాయపడ్డారు.

### సమస్యలు సీఎం దృష్టికి

ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలపై మంత్రి నారా లోకేశ్ స్పందిస్తూ, పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సభలో ప్రస్తావించిన అన్ని డిమాండ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. విద్యా రంగాన్ని బలోపేతం చేయడం ద్వారా

ఆకాంక్ష
TGTEL/25/A1964
శుక్రవారం- 13-ఫిబ్రవరి - 2026

# నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకై దేశవ్యాప్త సమ్మె విజయవంతం...

గోదావరిఖని//ఫిబ్రవరి 12 **ఆకాంక్ష :** కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని భావిస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మె గోదావరిఖనిలో విజయవంతమైంది. జేఏసీ నాయకులు ఉదయం నుంచే బావుల వద్ద పర్యటిస్తూ కార్మికులను సమ్మెలో భాగస్వామ్యం చేయగా, భారీ సంఖ్యలో కార్మికులు విధులకు హాజరు కాకుండా సమ్మెకు మద్దతుగా నిలిచారు.సమ్మె ప్రభావంతో సింగరేణి ప్రాంతంలో ఉత్పత్తి కార్యకలాపాలు మందగించాయి. యాజమాన్యం కొంతమంది కాంట్రాక్టు కార్మికులతో పనులు నిర్వహించేందుకు ప్రయత్నించగా, జేఏసీ సంఘాల నాయకులు అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. బావుల



వద్ద నినాదాలతో కార్మికులు తమ ఆందోళనను తెలియజేశారు.ఈ



సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలతో నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. కార్మికులు దీర్ఘకాల పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కుదించి నాలుగు కోడ్‌లుగా మార్చడం ద్వారా కార్మిక హక్కులను హరించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఈ కోడ్‌లు అమలులోకి వస్తే పనిభారం పెరిగి, వేజ్ బోర్డుల వ్యవస్థ బలహీనపడుతుందని, కార్మిక సంఘాలకు మాట్లాడే అవకాశం లేకుండా పోతుందని తెలిపారు. ఉద్యోగ భద్రత కూడా ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఏప్రిల్ 1 నుండి నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయాలనే యత్నాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, ప్రభుత్వం స్పందించని పక్షంలో నిరవధిక సమ్మెకు దిగాల్సి వస్తుందని జేఏసీ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ, టిబీజీకేఎస్, ఐఎఫ్‌టీయూ, టీఎన్‌టీయూసీ సంఘాల నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, మడ్డి ఎల్లాగౌడ్, ఆరేల్లి పోషం, రంగు శ్రీనివాస్, కచ్చుకాయల సదానందం, తుమ్మల రాజారెడ్డి, మెండే శ్రీనివాస్, మిర్యాల రాజిరెడ్డి, వడ్డేపల్లి శంకర్, రామ్మూర్తి, ఐ. కృష్ణ, ఈ. నరేష్, పెద్దపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. భారీ సంఖ్యలో కార్మికులు, కార్యకర్తలు హాజరై సమ్మెను విజయవంతం చేశారు.

## ఉగాది పురస్కారాలకు 2026 దరఖాస్తుల ఆహ్వానం



గోదావరిఖని టౌన్//ఫిబ్రవరి 12 **ఆకాంక్ష :** ఉగాది పర్వదినం పురస్కరించుకొని,వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ (వి.ఎస్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో అందించే ఉగాది పురస్కారాల కోసం ఉభయ తెలుగు రాష్ట్రాలలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు,సామాజిక సేవకులు,కవులు, కళాకారులు, పురోహితులు,విద్య,వైద్య రంగం,సాహిత్యం, సంగీతం,నృత్యం, చిత్రలేఖనం,శిల్పం, జానపదం,మిమిక్రి, ఇంద్రజాలం,హరికథ, బుర్రకథ,కోలాటం మొదలైన అంశాలతో పాటు తదితర సేవా రంగాలకు కూడా వారికి ఈ పురస్కారాలు ఇవ్వడం జరుగుతుందిఅని.వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు.ఆసక్తి గలవారు పురస్కారాలకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాలకు...8977748838 నంబర్ ను సంప్రదించాలని.డాక్టర్.సురభి శ్రీధర్ తెలిపారు.

## ఆర్జీ-1 ఏరియా వర్క్‌షాప్‌లో
## బలవంతపు పనులపై టీబీజీకేఎస్ ధర్నా...




గోదావరిఖని//ఫిబ్రవరి 12 **ఆకాంక్ష :** కార్మికులతో బలవంతంగా ఆర్జీ-1 ఏరియా వర్క్‌షాప్‌లో పనులు చేయిస్తున్న అధికారుల తీరుకు నిరసనగా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. సింగరేణి సంస్థ పరిధిలోని ఓసిపి5 గనిలో కాంట్రాక్టు కార్మికులతో పనులు చేయిస్తున్నారనే సమాచారం అందడంతో టీబీజీకేఎస్ నాయకులు, శ్రేణులు పని స్థలాల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. అయితే అక్కడికి చేరుకునే క్రమంలో సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది, పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం



చోటుచేసుకుంది. కార్మికుల హక్కులను పరిరక్షించాల్సిన అధికారులే బలవంతపు విధానాలకు పాల్పడుతున్నారని టీబీజీకేఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.ధర్నా అనంతరం మట్టి నింపుతున్న షవల్ యంత్రాలు, లారీలను నిలిపివేసి, కాంట్రాక్టు కార్మికులను అక్కడి నుంచి పంపివేశారు. బలవంతపు పనులు తక్షణమే నిలిపివేయాలని, కార్మికులపై ఒత్తిడి తేవద్దని వారు డిమాండ్ చేశారు. ఈ ఘటనతో ఆర్జీ-1 ఏరియా పరిధిలో కొంత సేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. అధికారులు, కార్మిక సంఘాల మధ్య చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

## పెద్దపల్లి జిల్లాలో మున్సిపల్ అభ్యర్థుల్లో ఉత్కంఠ....

నేడు వెలువడనున్న ఫలితాలు...






గోదావరిఖని/ఫిబ్రవరి 12 **ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికల సమరం బుధవారం ముగియగా ఇప్పుడు అందరి దృష్టి ఫలితాలపై కేంద్రీకృతమైంది. నేడు వెలువడనున్న ఫలితాల నేపథ్యంలో పోటీ చేసిన అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గెలుపోటములపై స్పష్టత రావడానికి ఇక కొన్ని గంటల సమయమే మిగిలి ఉండటంతో అభ్యర్థులు, పార్టీల శ్రేణులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో ఒక డివిజన్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మిగతా 59 డివిజన్లలో 315 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. పెద్దపల్లి మున్సిపాలిటీలోని 36 వార్డుల్లో 157 మంది, సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 15 వార్డుల్లో 61 మంది, మంథని మున్సిపాలిటీలో 13 వార్డుల్లో 48 మంది అభ్యర్థులు పోటీ చేశారు. మొత్తం మీద కాంగ్రెస్, బి.ఆర్.ఎస్, బీజేపీ మరియు స్వతంత్ర అభ్యర్థుల మధ్య త్రికోణ పోటీ చోటుచేసుకుంది.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం స్థానిక ఎమ్మెల్యేలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అధికార పార్టీ శ్రేణులు డబ్బు, మద్యం, అధికార బలం వినియోగించి తమ అభ్యర్థుల విజయం సాధించేందుకు కృషి చేశారని ప్రత్యర్థులు ఆరోపిస్తున్నారు. అయితే ప్రజలు అభివృద్ధి, హామీల ఆధారంగా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఇక బి.ఆర్.ఎస్ నాయకులు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేకపోయిందని, ప్రజల్లో అసంతృప్తి నెలకొన్నదని ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో బి.ఆర్.ఎస్ అభ్యర్థులే విజయాన్ని సాధిస్తారని మాజీ ఎమ్మెల్యేలు, నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ అభ్యర్థులు కూడా తమదైన శైలిలో ప్రచారం సాగించి మంచి ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఫలితాల సమయం దగ్గర పడుతున్న కొద్దీ అభ్యర్థుల ఇళ్ల వద్ద, పార్టీ కార్యాలయాల వద్ద కార్యకర్తల రాకపోకలు పెరిగాయి. ఓట్ల లెక్కింపుపై పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండగా, గెలుపోటములపై అంచనాలు వేస్తూ రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి.నేడు వెలువడనున్న ఫలితాలతో జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారనున్నాయా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. కొద్ది గంటల్లోనే అభ్యర్థుల భవితవ్యంపై స్పష్టత రానుంది.

## రామగుండం మేయర్ పీఠం బీఆర్ఎస్ దే....

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ధీమా..



గోదావరిఖని/ఫిబ్రవరి 12 **ఆకాంక్ష :** పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠంపై మూడోసారి గులాబీ జెండా ఎగర వేయడం ఖాయమని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ ధీమా వ్యక్తం చేశారు. రామగుండం కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించబోతుందని, కాంగ్రెస్ పార్టీ గుండాగిరి, రౌడీ పాలనకు ప్రజలు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు.గురువారం ఎన్టీపీసీ ప్రాంతంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామగుండం మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా ఓటు వేశారని పేర్కొన్నారు. మెజార్టీ స్థానాలు బీఆర్ఎస్ ఖాతాలో చేరతాయని, మేయర్ పీఠంపై మరోసారి గులాబీ జెండా ఎగురుతుందని తెలిపారు.రామగుండం నియోజక వర్గంలో గత రెండేళ్లుగా కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు, అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడేందుకు ప్రజలు ఈ ఎన్నికల్లో చైతన్యంతో ముందుకొచ్చారని చెప్పారు. బెదిరింపులు, ఒత్తిళ్లు తెచ్చి నామినేషన్లు ఉపసంహరింపజేసే ప్రయత్నాలు జరిగినప్పటికీ బీఆర్ఎస్ అభ్యర్థులు వెనుకడుగు వేయలేదని, ధైర్యంగా ఎన్నికల్లో పోటీ చేసి ప్రజల మద్దతు పొందారని పేర్కొన్నారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని, ఆ సంక్షేమ సారథి పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని అన్నారు. రాబోయే కాలంలో కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు.రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో నాయకులు మూల విజయరెడ్డి, మిర్యాల రాజిరెడ్డి, గోపు అయిలయ్య యాదవ్, నడిపల్లి అభిషేక్ రావుతో పాటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు పాల్గొన్నారు.

## పాలెం వ్యవసాయ కళాశాల విద్యార్థుల సేవా కార్యక్రమం...



నాగర్ కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 12 **ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పరిధిలోని పాలెం గ్రామంలో పాలెం వ్యవసాయ కళాశాల సోషల్ యాక్టివిటీ క్లబ్ ఆధ్వర్యంలో బి.ఎస్.సి (వ్యవసాయం) మూడవ సంవత్సరం విద్యార్థులు సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీశైల పాదయాత్రలో పాల్గొంటున్న స్వాములు, భక్తులకు మూడు రోజుల పాటు పండ్లు, తాగునీరు, అల్పాహారం పంపిణీ చేశారు. ఎండలో భక్తులకు ఉపశమనం కలిగించేలా విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవాభావాన్ని చాటుకున్నారు. కార్యక్రమాన్ని స్వాములు, భక్తులు, స్థానికులు అభినందించారు. చదువుతో పాటు సామాజిక బాధ్యతను గుర్తుంచుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అధ్యాపకులు పేర్కొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లాలో శివస్వాములకు అన్నప్రసాదం ముగింపు....



నాగర్ కర్నూల్ టౌన్/ఫిబ్రవరి 12 **ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓం నగర్ కాలనీలో శ్రీలలితా సహస్రనామ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివస్వాములకు అన్నప్రసాదం, అల్పాహారం పంపిణీ కార్యక్రమం గురువారం ముగిసింది. ట్రస్ట్ 14వ వార్షికోత్సవం సందర్భంగా ఓం నగర్ కాలనీ బోర్డు వద్ద శ్రీశైలం వెళ్లే శివదీక్ష స్వాములకు, కాలినడకన ప్రయాణిస్తున్న భక్తులకు మడితో కూడిన అల్పాహారం, అన్నప్రసాదం, పండ్లు పంపిణీ చేశారు.గత ఆరు రోజులుగా ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో మహిళా భక్తుల సహకారంతో



ప్రసాదం పంపిణీ చేస్తున్నట్లు ట్రస్ట్ అధ్యక్షురాలు మిడిదొడ్డి వరలక్ష్మి తెలిపారు. నేటి మధ్యాహ్నంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందన్నారు. సహకరించిన దాతలు, సభ్యులకు పరమశివుని కృప లభిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఆకారపు యాదమ్మ, తిరుపతమ్మ, శారద, దాసర్ల పుష్పలత, సుజాత, రేణుక, జ్యోతి, లావణ్య, లక్ష్మి, విశాలాక్షి, రాధా, పావని, అర్చన, కరుణ, సాయిలీల, మిడిదొడ్డి పాండురంగయ్య కుటుంబ సభ్యులు, ఏ.రామ్మోహన్, నంద కిషోర్, టెంట్ హౌస్ ప్రశాంత్ రెడ్డి, రమణతో పాటు కాలనీవాసులు, శివభక్తులు పాల్గొన్నారు.

## 13న ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు..




గోదావరిఖని//ఫిబ్రవరి 12 **ఆకాంక్ష :** ఫిబ్రవరి 13న నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ సెంటర్‌ను సిద్ధం చేసినట్లు ఆమె పేర్కొన్నారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పాల్గొనే సిబ్బంది, రిటర్నింగ్ అధికారులు (ఆర్.ఓలు), సహాయ రిటర్నింగ్ అధికారులు (ఏ.ఆర్.ఓలు)లకు గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ అరుణ శ్రీ మాట్లాడుతూ, లెక్కింపులో పాల్గొనే సిబ్బంది ఉదయం 6 గంటలకే కౌంటింగ్ కేంద్రానికి చేరుకుని హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు.ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, అనంతరం అన్ని డివిజన్లకు సంబంధించిన బ్యాలెట్ బాక్సుల్లో పోలైన ఓట్ల లెక్కింపు ఏకకాలంలో చేపడతామని తెలిపారు. ప్రతి వెయ్యి ఓట్లకు ఒక రౌండ్ చొప్పున లెక్కింపు జరగనుందని, దాదాపు మూడు రౌండ్లలో ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు.కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లుగా మొత్తం 180 మందిని ప్రత్యేకంగా నియమించామని తెలిపారు. లెక్కింపు ప్రక్రియ పారదర్శకంగా, సజావుగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు.ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షకులు కె. శ్రీనివాస్, జె. శ్రీనివాస్, నగర పాలక సంస్థ ఏసీపీ శ్రీహరి, టీపీఎస్ నవీన్, డీఈ శాంతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ నిర్ధారణ శిబిరం నిర్వహణ ఉచిత సేవలను...

వినియోగించుకోవాలని డా. రఫీక్ పిలుపు..



నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 12 **ఆకాంక్ష :** క్షయ వ్యాధి నిర్ధారణకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన ప్రోగ్రాం అధికారి డాక్టర్ రఫీక్ సూచించారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని తాడూరు మండలం చెర్ల తిరుమలాపూర్ గ్రామంలో గురువారం క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా డా. రఫీక్ మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్ధారణకు అవసరమైన పరీక్షలు, ఎక్స్‌రేలు, మందులు ప్రభుత్వం ద్వారా పూర్తిగా ఉచితంగా అందజేయబడుతున్నాయని తెలిపారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. సకాలంలో పరీక్షలు చేయించుకుని, నిర్ధారణ అయిన వారికి పూర్తిస్థాయిలో చికిత్స అందించడంతో క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని పేర్కొన్నారు.తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ గాజుల కృష్ణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంపు ద్వారా క్షయ వ్యాధిని రూపుమాపవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ అన్ని వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండి, ఆరోగ్య చైతన్యంతో ముందుకు సాగితే సమాజం ఆరోగ్యవంతంగా మారుతుందని తెలిపారు.శిబిరంలో పాల్గొన్న వారికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించి, అనుమానం ఉన్నవారి నుంచి కఫ నమూనాలను సేకరించారు. వైద్య సిబ్బంది గ్రామస్తులకు క్షయ



వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, చికిత్స విధానం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో డా. రఫీక్‌తో పాటు సర్పంచ్ గాజుల కృష్ణ, పంచాయతీ కార్యదర్శి నారాయణమ్మ, ట్రీట్మెంట్ ఆఫీసర్ మిన్హాస్, టిబి సూపర్వైజర్ శ్రీనివాసులు, ఎం.ఎల్.హెచ్.పి హర్షవర్ధన్, భవిష్య భారత్ జిల్లా మేనేజర్ సజ్జద్ అలీ, ఏఎన్ఎం హైమావతి, భవిష్య భారత్ టెక్నికల్ టీమ్ సభ్యులు అమన్, చందు, వీరేష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంథనిలో లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యోగ కార్మికులు ర్యాలీ....



మంథనిరూరల్//ఫిబ్రవరి 12 **ఆకాంక్ష :** దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యోగ కార్మికులు మంథని మున్సిపల్ కార్యాలయం నుండి ర్యాలీ ప్రదర్శనతో తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజాస్వామికంగా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని గ్రామీణ ప్రాంతాలలో పేదలకు ఆసరగ ఉన్న గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తొలగించడం చాలా అన్యాయమని అన్నారు. జి రాంజీ పథకాన్ని రద్దుచేసి గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. 2025 విద్యుత్ సవరణ బిల్లును రైతు చట్టాలను ఉపసంహరించుకోవాలని, అంగన్వాడీలకు కనీస వేతనం అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని మున్సిపల్ గ్రామపంచాయతీ కార్మికుల పర్మినెంట్ చేసి కానీస వేతనం అమలు చేయాలని హాస్పిటల్ కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వేతనాలు పెంచి నెల నెల నేరుగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గొర్రెంకల సురేష్ సీఐటీయూ నాయకులు మల్లేష్ చందు గట్టయ్య భాగ్య పోచమ్మ సుగుణ సుజాత భాగ్య రజిత శ్రావణ్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహణ...



నాగర్ కర్నూల్ టౌన్// ఫిబ్రవరి 12 **ఆకాంక్ష :** నాగర్ కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక రోజు పాటు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి తరగతులను బోధించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయం పరిపాలన యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని వివరించారు. విద్యార్థులు నాయకత్వ లక్షణాలు ప్రదర్శిస్తూ పాఠశాల పరిపాలన విధానాలను అవగాహన చేసుకున్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌గా కరుణాకర్, డీఈవోగా మహేందర్, ఎంఈఓగా భరత్ తేజ, ప్రధానోపాధ్యాయులుగా దిలీప్ అభినయించారు. ముఖ్య అతిథిగా బిజినేపల్లి విద్యాశాఖ అధికారి రఘునందన్ శర్మ పాల్గొని ఉత్తమంగా నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

## రంగస్థల నటుడు జేఎస్ కన్నుమూత...



గోదావరిఖని టౌన్/ఫిబ్రవరి 12 **ఆకాంక్ష :** ప్రముఖ రంగస్థల, టీవీ నటులు, మాజీ సింగరేణి ఉద్యోగి, జెఎస్ గా చిరపరిచితులైన జల్లారం సత్యనారాయణ(81) గురువారం ఉదయం స్థానిక మార్కండేయ కాలనీలోని ఆయన స్వగృహంలో కన్నుమూసారు. గత కొంతకాలంగా ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కాగా సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ, స్థానిక కళాకారులు, పలు కళాసంఘాల బాధ్యులు దామెర శంకర్, మేజిక్ రాజా, కనకం రమణయ్య, చంద్రపాల్, మేకప్ అంజన్న, సిరిపురం శ్రీనివాస్, మేజిక్ హరి, దామెర రాజేష్ తదితరులు ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నటుడిగా కళా రంగంలో ఆయన చూపిన ప్రతిభ, ఆయనతో తమకున్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి కళా రంగానికి తీరని లోటన్నారు.ం

## నగల కోసం బరి తెగించారు..!!

తిరుపతి జిల్లా బాలయపల్లి మండలం గొట్టికాడు ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పని చేస్తున్న ఉపాధ్యాయురాలు హరితపై ఆగంతకుడు (ఆటో డ్రైవర్) కత్తితో దాడి చేసి నగలు చోరీ చేశారు... తిరుపతి జిల్లా బాలయపల్లి మండలం గొట్టికాడు ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పని చేస్తున్న ఉపాధ్యాయురాలు హరితపై ఆగంతకుడు (ఆటో డ్రైవర్) కత్తితో దాడి చేసి నగలు చోరీ చేశారు. ప్రయివేట్ వాహనంలో పాఠశాలకు వెళుతుండగా ఆమెపై ఈ దాడి జరిగింది. ఆమె శరీరంపైనా గొంతులో 7 కత్తిపోట్లున్నట్లు తెలుసుంది. గూడూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో ప్రాథమిక చికిత్స అనంతరం ఆమె పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో నెల్లూరుకు తరలించారు. ప్రస్తుతం ఆమె ప్రాణాపాయ స్థితిలో వున్నారు. ఉపాధ్యాయిరాలిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని,

## బడ్జెట్‌లో అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు వేతనాలు పెంచాలి.



వెల్దుర్తి //ఫిబ్రవరి 12 ఆకాంక్ష : గురువారం అమరావతిలోని మూడో బ్లాక్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి రెండు యూనియన్‌ల ప్రతినిధుల బృందం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లకు ఈ బడ్జెట్‌లో గౌరవ వేతనాలు తప్పనిసరిగా పెంచాలని వారు కోరారు.ప్రతినిధుల బృందంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె. లలిత, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎన్.సి.హెచ్. సుప్రజ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాలుగా గౌరవ వేతనాలు పెంచలేదని, సమ్మె సమయంలో తమ ఉద్యమానికి సంఘీభావంగా వచ్చి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే నెరవేర్చాలని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విజ్ఞప్తి చేశారు.అలాగే మిగిలిన మినీ టీచర్లను మెయిన్ టీచర్లుగా గుర్తించాలని, గ్రాచ్యుటీ చట్టం ప్రకారం అమలు చేయాలని, సంక్షేమ పథకాలను అర్బన్‌రూరల్ తేడా లేకుండా అందరికీ వర్తింపజేయాలని కోరారు. ప్రస్తుతం రిటైర్ అయ్యే వారికి, విధుల్లో మరణించిన వారికి 1972 గ్రాచ్యుటీ చట్టం ప్రకారం చెల్లింపులు చేయాలని, మే నెలంతా వేసవి సెలవులకు జీవో ఇవ్వాలని, 164 మంది సూపర్వైజర్లకు సంబంధించిన కోర్టు కేసును త్వరగా పరిష్కరించి, అనంతరం సూపర్వైజర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ విషయాలన్నింటినీ శ్రద్ధగా విన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ముఖ్యమంత్రితో చర్చిస్తానని హామీ ఇచ్చారని, అలాగే మినీ సెంటర్లన్నీ త్వరలో మెయిన్ సెంటర్లుగా మార్చేందుకు ప్రయత్నం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జె. లలిత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ అసోసియేషన్ ( ఏఐటియుసి) ఎన్.సి.హెచ్. సుప్రజ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పాల్గొన్నారు.

## 5 రాష్ట్రాల ఎన్నికల వేళ కేంద్ర బడ్జెట్: జీఎస్టీ తరహాలోనే ఆదాయపు పన్ను శ్లాబ్‌లలో సంస్కరణలు

**ఆదాయపు పన్ను శ్లాబ్‌లను తగ్గించేందుకు కేంద్రం యోచన?- జీఎస్టీ తరహాలోనే సంస్కరణలు చేస్తుందనే అంచనాలు- కొత్త పన్ను విధానాన్ని సరళతరం చేసే అవకాశాలు**

కేంద్ర బడ్జెట్ - 2026పై వాడివేడి చర్చ జరుగుతోంది. గతేడాది వస్తు,సేవల పన్ను(జీఎస్టీ) శ్లాబ్‌లలో సంస్కరణలతో దేశ ప్రజల మనసులు గెల్చుకున్న మోదీ సర్కారు, ఈసారి ఆదాయపు పన్ను(ఐటీ) వ్యవస్థలోనూ విప్లవాత్మక సంస్కరణలు చేయబోతోందనే అంచనాలు వెలువడుతున్నాయి. ఇందులో భాగంగా నూతన ఆదాయపు పన్ను విధానంలోని 7 ట్యాక్స్ శ్లాబ్‌ల సంఖ్యను వీలైనంత మేరకు తగ్గించాలనే యోచనతో ప్రభుత్వం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పేద, దిగువ మధ్యతరగతి, ఎగువ మధ్యతరగతి, ధనిక వర్గాలను కవర్ చేసేలా ఆదాయపు పన్ను శ్లాబ్‌లను శాస్త్రీయంగా వర్గీకరించే దిశగా కసరత్తు జరుగుతోందని చెబుతున్నారు. త్వరలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల వేళ అచ్చం జీఎస్టీ శ్లాబ్‌ల తరహాలోనే సింపుల్‌గా, సూటిగా, క్లారిటీతో ఐటీ శ్లాబ్‌లు ఉంటాయని తెలుస్తోంది.

### త్వరలోనే అసెంబ్లీ ఎన్నికలు

జీఎస్టీ అనేది పరోక్ష పన్ను. ఇన్‌కమ్ ట్యాక్స్ అనేది ప్రత్యక్ష పన్ను. ఆదాయపు పన్ను ప్రతి ఒక్కరికి సంబంధించిన అంశం. దీనితో యావత్ ప్రజానీకం నేరుగా కనెక్ట్ అవుతారు. గతేడాది జీఎస్టీలో కేంద్ర సర్కారు చేసిన సంస్కరణలతో సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. తమిళనాడు, కేరళ, బంగాల్, అసోం, పుదుచ్చేరి లాంటి కీలక రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన వేళ ఈసారి ఇన్‌కమ్ ట్యాక్స్ విధానంలో సంస్కరణలకు కేంద్రం రంగాన్ని సిద్ధం చేస్తోంది. అందుకే ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఇన్‌కమ్ ట్యాక్స్ సంస్కరణలపై ప్రకటన చేయాలని మోదీ సర్కారు యోచిస్తోందని పరిశీలకులు అంటున్నారు. తద్వారా విపక్షాల కంచుకోటలుగా ఉన్న తమిళనాడు, కేరళ, బంగాల్‌లలో ప్రజలను ఆకట్టుకోవాలనే ప్లాన్‌తో బీజేపీ ఉందని విశ్లేషిస్తున్నారు.

### జీఎస్టీ శ్లాబ్‌లను ఎలా మార్చారు?

మన దేశంలో 2017 జులై 1న జీఎస్టీ వ్యవస్థ ప్రారంభమైనప్పుడు 0%, 5%, 12%, 18%, 28% అనే ఐదు శ్లాబ్‌లు ఉండేవి. విలువ ఆధారిత పన్ను (వ్యాట్), సర్వీస్ ట్యాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, వినోద పన్ను, ఆక్ట్రాయ్ పన్ను వంటివన్నీ కలిపేసి జీఎస్టీ ట్యాక్స్‌ను తీసుకొచ్చారు. వస్తువులు, ఉత్పత్తులు, సేవలను ఈ ఐదు జీఎస్టీ శ్లాబ్‌లలోకి ఆనాడు వర్గీకరించారు. ఇవి గందరగోళంగా, సమస్యాత్మకంగా, సంక్లిష్టంగా, చిక్కుముడుల్లా ఉన్నాయనే అభిప్రాయం వ్యాపార వర్గాల్లో వ్యక్తమైంది. చాలా నిత్యావసరాలపై భారీ జీఎస్టీని విధిస్తున్నారని సామాన్య ప్రజలు గగ్గోలు పెట్టారు. దీంతో గతేడాది కేంద్ర బడ్జెట్ సందర్భంగా జీఎస్టీలో భారీ సంస్కరణలు చేశారు. 5 శాతం, 18 శాతం అనే రెండు ప్రధాన జీఎస్టీ శ్లాబ్‌లను అమల్లోకి తెచ్చారు. 12 శాతం, 28 శాతం శ్లాబ్‌లను రద్దు చేసి, వాటిలోని చాలా వస్తు, సేవలను 5 శాతం, 18 శాతం శ్లాబ్‌లలో చేర్చారు. భారీ ధరలు ఉండే లగ్జరీ, సిన్ గూడ్స్‌ను 40 శాతం జీఎస్టీ శ్లాబ్‌లోకి చేర్చారు.

### పాత పన్ను విధానం యా కొత్త పన్ను విధానం

ఇన్‌కమ్ ట్యాక్స్ విషయానికొస్తే, మన దేశంలో ప్రస్తుతం పాత పన్ను విధానం, కొత్త పన్ను విధానం రెండూ అమల్లో ఉన్నాయి. పాత పన్ను విధానంలో కేవలం 4 ఇన్‌కమ్ ట్యాక్స్ శ్లాబ్‌లే ఉండేవి. కానీ కొత్త పన్ను విధానంలో ఏకంగా 7 ఇన్‌కమ్ ట్యాక్స్ శ్లాబ్‌లు ఉన్నాయి. అంటే కొత్త పన్ను విధానం ఇంకా టఫ్‌గానే ఉంది. దీన్ని వీలైనంత మేరకు సరళతరం చేసే దిశగా సంస్కరణలు చేయాలనే యోచనతో కేంద్ర సర్కారు ఉందట. ఇందులో భాగంగా కొత్త పన్ను విధానంలోని ఇన్‌కమ్ ట్యాక్స్ శ్లాబ్‌ల సంఖ్యను తగ్గించనున్నారని సమాచారం. ఈ కింది పట్టికలు చూస్తే మీకు పాత పన్ను విధానం, కొత్త పన్ను విధానంలోని శ్లాబ్‌లపై కొంత క్లారిటీ వస్తుంది.

### పాత పన్ను విధానం శ్లాబ్‌లు వార్షిక ఆదాయం పన్ను

రూ.2.5 లక్షల వరకు లేదు రూ.2.5 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు 5% రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు 20%రూ.10 లక్షలకుపైగా 30%

### కొత్త పన్ను విధానం శ్లాబ్‌లు అంచనాలు వార్షిక ఆదాయం పన్ను

రూ.4 లక్షలలోపు లేదు రూ.4 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు 5% రూ.8 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు 10% రూ.12 లక్షల నుంచి రూ.16 లక్షల వరకు 15% రూ.16 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు 20% రూ.20 లక్షల నుంచి రూ.24 లక్షల వరకు 25% రూ.24 లక్షలకుపైగా 30%

### జరగబోయే ఆదాయపు పన్ను సంస్కరణలేంటి

జీఎస్టీని 5 శాతం, 18 శాతం అనే రెండు ప్రధాన శ్లాబ్‌లకు పరిమితం చేశారు. ఇదే విధంగా దేశంలోని ఆదాయ వర్గాలను మూడు లేదా నాలుగు ఇన్‌కమ్ ట్యాక్స్ శ్లాబ్‌లకు పరిమితం చేసే అవకాశం ఉంది. 5 శాతం నుంచి 25 శాతం వరకు ఉన్న ఐదు ఆదాయపు పన్ను శ్లాబ్‌లను మధ్యస్థ పన్ను రేట్లతో మూడు శ్లాబ్‌లుగా వర్గీకరించే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ శ్లాబ్‌లను తగ్గించడం వల్ల ప్రజలకు పన్ను చెల్లింపు అంశాలపై గందరగోళం తగ్గుతుంది. తమ చేతికి ఎంత వేతనం వస్తుంది? పన్ను కోసం ఎంత పోతుంది? అనే దానిపై క్లారిటీ వస్తుంది. కొత్త పన్ను విధానం ప్రకారం, సంవత్సరానికి రూ. 24 లక్షలకుపైగా ఆదాయాన్ని ఆర్జించే వారిపై 30 శాతం ఆదాయపు పన్ను విధిస్తున్నారు. దేశంలోని అధిక ఆదాయ వర్గాలకు సంబంధించిన పన్ను శ్లాబ్‌ను 30 శాతానికి మించి పెంచాలనే ప్రతిపాదన ప్రభుత్వం పరిశీలనలో ఉందని అంటున్నారు. తద్వారా అధిక ఆదాయ వర్గాలు ఒక నిర్దిష్ట కేటగిరీలోకి చేరుతారని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. భారీ ధరలు ఉండే లగ్జరీ, సిన్ గూడ్స్ కోసం 40 శాతం జీఎస్టీతో ప్రత్యేక శ్లాబ్‌ను ఏర్పాటు చేశారు. అచ్చం ఇదే విధంగా అధిక ఆదాయ వర్గాల పన్ను శ్లాబ్ ఉంటుందని చెబుతున్నారు. కొత్త పన్ను విధానం ప్రకారం, ఏటా రూ.12 లక్షల దాకా వార్షిక ఆదాయం కలిగిన ఉద్యోగులపై ఇన్‌కమ్ ట్యాక్స్ ఉండదు. ఒకవేళ ఎవరైనా ఉద్యోగికి ఈ వార్షిక ఆదాయం రూ.13 లక్షలకు పెరిగితే, అతడు రూ.60వేల పన్ను మినహాయింపును నష్టపోతాడు. అంటే నిర్దిష్ట పరిమితికి మించి కొంతమేర వార్షిక ఆదాయం పెరిగినా ఉద్యోగిపై పన్ను భారం పడుతోంది. ఈ సమస్యకు పరిష్కారాన్ని ఇచ్చేలా ఆదాయపు పన్ను శ్లాబ్‌లలో మార్పులు చేసే అవకాశాలు ఉన్నాయి. ఎఫెక్టివ్ ట్యాక్స్ రేట్ (ఈటీఆర్) అనే అంశంపైనా కేంద్ర ఆర్థికశాఖ ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. ఉదాహరణకు ఒక వ్యక్తి సంపాదించే వార్షిక ఆదాయంపై నేరుగా ట్యాక్స్ విధించరు. అతడికి పన్ను మినహాయింపులు, తగ్గింపులు, రాయితీలు ఇస్తారు. ఇవన్నీ పోగా మిగిలిన ఆదాయంపైనే నిర్దిష్ట రేటు ప్రకారం పన్నును విధిస్తారు. దీన్నే ఎఫెక్టివ్ ట్యాక్స్ రేట్ అంటారు. చెల్లించిన ఆదాయపు పన్నుల విలువను, పన్ను విధించేందుకు ప్రాతిపదికగా తీసుకున్న ఆదాయపు విలువతో భాగహారం చేసి, 100తో గుణిస్తే ఎఫెక్టివ్ ట్యాక్స్ రేట్ వస్తుంది. దీని ప్రాతిపదికన ఆదాయపు పన్ను శ్లాబ్‌లను మరింత సులభతరం చేయడంపై కేంద్రం ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. మొత్తం మీద ఈ సారి కేంద్ర బడ్జెట్‌లో మోదీ సర్కారు మరో జనరంజక సంస్కరణపై ప్రకటన చేస్తుందనే ముమ్మర ప్రచారం జరుగుతోంది. కచ్చితంగా ఆ ప్రకటన ఆదాయపు పన్నుకు సంబంధించిందే అయి ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. జీఎస్టీలో భారీ సంస్కరణలు చేసిన సర్కారు, తప్పకుండా ఆదాయపు పన్ను విభాగంలోనూ సంస్కరణలు చేస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## నాలుగు లేబర్ కోడులు, విద్యుత్ సవరణ బిల్లు, జాతీయ విత్తన బిల్లు వెంటనే రద్దు చేయాలి...




నాగర్ కర్నూల్ టౌన్//ఫిబ్రవరి 12 ఆకాంక్ష : దేశంలో ఉన్న కొద్దిమంది పెట్టుబడి దారులకు లాభాలు చేకూర్చే విధంగా చట్టాలు మార్చి కేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తోందని సిఐటియు, ఎఐటీయూసీ కార్మిక సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని, అలాగే విద్యుత్ సవరణ బిల్లు, జాతీయ విత్తన బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి. దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భారీ సభ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం ఏర్పాటు చేసి ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా జరిగిన సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, ఎఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్ మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కార్మిక చట్టాల పట్ల నిరంకుశ వైఖరిని అవలంబిస్తూ, పెట్టుబడి దారులకు అనుకూలంగా చట్టాలను మార్చుతోందని ఆరోపించారు. కార్మికుల దీర్ఘకాల పోరాట ఫలితంగా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులుగా మార్చడం ద్వారా కార్మిక హక్కులను బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందన్నారు.కనీస వేతన చట్టాలను మార్చి రోజుకు రూ.178 మాత్రమే నిర్ణయించడం అన్యాయమని, ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. రాత్రి వేళల్లో మహిళా కార్మికులతో కూడా పని చేయించే విధానాలు పెట్టుబడిదారులకు మేలు చేసేలా ఉన్నాయని పేర్కొన్నారు. పెట్టుబడి దారులే దేశానికి సంపద సృష్టికర్తలని కేంద్ర ప్రభుత్వం చెప్పడం ద్వారా కార్మిక వర్గాన్ని పక్కన పెట్టే ధోరణి బయటపడిందన్నారు.విద్యుత్ సవరణ బిల్లు, జాతీయ విత్తన బిల్లు వంటి చట్టాల ద్వారా రైతాంగం, వ్యవసాయ కూలీలు, పేద కుటుంబాలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గిస్తూ రాష్ట్రాలపై భారం మోపే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఈ చట్టాలను వెంటనే రద్దు చేయకపోతే భవిష్యత్తులో కార్మిక వర్గం మరింత తీవ్ర పోరాటాలకు దిగుతుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆశా కార్యకర్తల వేతనాలను చెల్లించాలని, కనీస వేతనం, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వర్ధన్ పర్వతాలు, జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు రామకృష్ణ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, సువర్ణ, వరలక్ష్మి, ఐకెపి వీవో ఏల సంఘం జిల్లా అధ్యక్షురాలు కవిత, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు జస్వంత్, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు అలివేలమ్మ, వెంకటమ్మ, యాదమ్మ, కృష్ణవేణి, శ్రీలక్ష్మి, ప్రభావతి, ఎన్‌పీఆర్‌డీ యూనియన్ నాయకులు బాలేశ్వర్, కుర్మయ్య, వెంకటయ్య, ఎస్‌డబ్ల్యూఎఫ్ యూనియన్ నాయకులు చింతలయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత...

### ర్యాలీలు, సభలకు అనుమతి లేదు...



గోదావరిఖని//ఫిబ్రవరి 12 ఆకాంక్ష : మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా పెద్దపల్లి జిల్లా పరిధిలోని కౌంటింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసినట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పారదర్శకంగా ఫలితాల ప్రకటన జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్‌లో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలు మరియు మంచిర్యాల జోన్‌లోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, క్యాతన్‌పల్లి, బెల్లంపల్లి,చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీలలో జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఈ భద్రతా చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా గోదావరిఖని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలను కమిషనర్ స్వయంగా సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ హాళ్ల లోపలి భాగం, బయట ప్రాంగణం మరియు ప్రధాన రహదారుల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కౌంటింగ్ కేంద్రం చుట్టూ 100 మీటర్ల పరిధిలో బారికేడ్లు ఏర్పాటు చేసి, అనధికార వాహనాలు మరియు వ్యక్తుల రాక పోకలను పూర్తిగా నియంత్రిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం సెక్షన్ 144 అమలులో ఉన్నందున ప్రజలు గుంపులుగా చేరరాదని సూచించారు. ప్రజలు, రాజకీయ నాయకులు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. రిటర్నింగ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు ఉన్న వారికే కౌంటింగ్ కేంద్రంలోకి ప్రవేశం ఉంటుందని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, లైటర్లు వంటి నిషేధిత వస్తువులను కౌంటింగ్ హాళ్లలోకి తీసుకెళ్లేందుకు అనుమతి లేదన్నారు. ర్యాలీలు, సభలు, సమావేశాలకు అనుమతి లేదని, బాణాసంచా కాల్చడం మరియు డీజేలు నిర్వహించడం పూర్తిగా నిషేధించినట్లు తెలిపారు.అధికారులు, పోలీసు సిబ్బంది, అభ్యర్థుల ఏజెంట్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో మొత్తం 1075 మంది పోలీస్ భద్రతా సిబ్బందిని మోహరించినట్లు వెల్లడించారు. వీరిలో 2 మంది డీసీపీలు, 1 అడిషనల్ డీసీపీ, 7 మంది ఏసీపీలు, 33 మంది సీఐలు, 96 మంది ఎస్‌ఐలు, 149 మంది ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, 518 మంది కానిస్టేబుళ్లు, 113 మంది హోంగార్డులు, 158 మంది స్పెషల్ పార్టీ మరియు ఆర్మ్డ్ సిబ్బంది ఉన్నారు.కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతుందని, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.

## కాకర్లపల్లిలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు...

### సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి...

### కెడిసిసి బ్యాంక్ మేనేజర్ కె.ఉదయశ్రీ....



మంథని//ఫిబ్రవరి 12 ఆకాంక్ష : పెద్దపల్లి జిల్లా మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో గురువారం కెడిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంథని కెడిసిసి బ్యాంక్ మేనేజర్ కె.ఉదయశ్రీ హాజరై ఖాతాదారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ లోన్ యాప్స్, లాటరీలు, పార్ట్‌టైం ఉద్యోగాలు,విదేశీ ప్రయాణాలు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పే ప్రకటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాన్ కార్డ్ అప్డేట్, ఆధార్ లింకేజీ పేరుతో వచ్చే మెసేజీలు, ఓటీపీలు తెరిచి మోసపోవద్దని హెచ్చరించారు. గూగుల్‌లో లోన్ యాప్స్ కోసం సెర్చ్ చేయడం ప్రమాదకరమని, నేరగాళ్లు ముందుగా అకౌంట్‌లో కొంత డబ్బు జమ చేసి తర్వాత మొత్తం సొమ్మును కాజేస్తున్నారని తెలిపారు.సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే రెండు అంశాలపై ఆధారపడి మోసాలు చేస్తున్నారని, డెబిట్, క్రెడిట్ కార్డులు వినియోగించే సమయంలో అత్యంత జాగ్రత్త అవసరమని పేర్కొన్నారు. సహకార బ్యాంక్‌లో ఖాతా కలిగిన ప్రతి ఖాతాదారు కేవైసీ వివరాలు తప్పనిసరిగా సమర్పించాలని కోరారు. ప్రతి రైతుకు పంట రుణం అందించేందుకు బ్యాంక్ ఎల్లప్పుడూ ముందుంటుందని, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. సౌభాగ్య డిపాజిట్ పథకంలో 333 రోజులకు సాధారణ పౌరులకు 8 శాతం, సీనియర్ సిటిజన్లకు 8.5 శాతం వడ్డీ అందిస్తున్నామని, మహిళలకు ప్రత్యేకంగా 8.5 శాతం వడ్డీ సౌకర్యం కల్పిస్తున్నామని వివరించారు.సహకార బ్యాంక్ ద్వారా పాడిపశువులు, గొర్రెల పెంపకం, పండ్ల తోటలు, ఆయిల్ పామ్ తోటలు, పాలీహౌసులు, పవర్ టిల్లర్లు, గోదాంలు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, గోల్డ్ లోన్స్, స్వయం సహాయక సంఘాలు, గృహ నిర్మాణం, వ్యాపార రుణాలు, వ్యక్తిగత రుణాలు, విదేశీ విద్యా రుణాలు, మార్టిగేజ్ రుణాలు, ఎస్‌హెచ్‌జీ, జెఎల్‌జీ రుణాలు, ఇళ్ల మరమ్మతులు, ఇంటీరియర్ డెకరేషన్, పీఎంఇజిపి, కార్పొరేషన్ రుణాలు అందిస్తున్నామని తెలిపారు.యూపీఐ, ఐఎంపీఎస్, గూగుల్ పే, ఫోన్ పే వంటి ఆన్‌లైన్ సేవలు ఖాతాదారులకు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి రూ.436,ప్రధానమంత్రి సురక్ష భీమా యోజనకు రూ.20 చెల్లించి బీమా సదుపాయాలు పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కన్నెబోయిన కొమురయ్య, ఉపసర్పంచ్ ఆకుల ప్రత్యూష సాయి కుమార్, నాయకులు మెండె రాజయ్య, మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, కెడిసిసి బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సందెబోయిన శ్రీనివాస్, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్ కుమార్, వసంత, బ్యాంక్ సిబ్బంది పూజిత, మహేందర్, మహేశ్వరి, సాయి, సహకార సంఘం సిబ్బంది దుబ్బాక సదాశివ్, నారమల్ల విద్యాసాగర్, బొద్దుల సమ్మయ్య, పైడాకుల రాకేశ్, గుడెల్లి మధుమోహన్, రాగం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్‌గఢ్ ర్యాలీలో హిడ్మా సాంగ్ వైరల్... డీజే వర్షన్‌తో యూత్ చిందులు

**మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా పేరుతో డీజే పాట సమాజాకి మాద్యమాల్లో వైరల్ అవుతోంది.**

మావోయిస్టు పార్టీ అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ ఫస్ట్ బెటాలియన్ కమాండర్ మడావి హిడ్మా గతేడాది జరిగిన ఎన్ కౌంటర్ లో మరణించిన సంగతి తెలిసిందే. బారత విప్లవోద్యమ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ఆయన చనిపోయి నెలలు గడుస్తున్న ఆయన పేరు ఇంకా ఛత్తీస్ గఢ్ లోని గిరిజన ప్రాంతాల్లో మార్మోగుతూనే ఉంది. రెండు రోజుల క్రితం ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా జగదల్ పూర్‌లో జరిగిన భూంకాల్ 116 వార్షికోత్సవం ర్యాలీలో ఆయన పేరుతో సాగే ఓ పాట డీజే వెర్షన్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ర్యాలీలో హిడ్మా పేరుతో ఉన్న ఓ డీజే వెర్షన్ పాటను స్పీకర్లలో ప్లే చేశారు. ఈ పాటపై ర్యాలీలో పాల్గొన్నవారు నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ర్యాలీలో అంబేద్కర్ జెండాలు సైతం కనిపించడం ఆసక్తిగా మారింది.

### పోలీసులు రియాక్ట్:

ఇందుకు సంబంధించిన వీడియోలపై సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారడంతో దీనిపై బస్తర్ పోలీస్ సూపరింటెండెంట్ శలభ్ సిన్హా స్పందించారు. ఈ హిడ్మా పేరుతో ఉన్న పాట తమ దృష్టికి వచ్చిందని ఈ ర్యాలీలో హిడ్మా పాటను ప్లే చేయడంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఇలాంటి అభ్యంతరకమైన పాటలు ప్లే చేసే వారని గుర్తిస్తున్నామని దర్యాప్తు పూర్తయిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. కాగా ఓ వైపు మార్చిన 31వ తేదీలో మావోయిస్టులు ఎవరూ లేకుండా చేస్తామని కేంద్ర ప్రభుత్వం శపథం చేసిన నేపథ్యంలో గిరిజన ప్రాబల్యమున్న ఈ ప్రాంతంలో మాత్రం హిడ్మా పేరు పాటల రూపంలో మార్మోగుతుండటం ఇప్పుడు చర్చనీయాశంగా మారింది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com